ఆంధ్రా సేవ్ బ్యాంక్
విజయవాడ
బ్రాంచీలు
పటమారు రోడ్ — విజయవాడ-2
మెయిన్ రోడ్ * చీరాల.
ఇనుప పెట్టెలు, దక్కుటీరు నాలు, ఆఫీసు ఫర్నిచరు, మొదలగునవి అనేక సంవత్సరములఅనుభవంతో తయారు చేసి ఇవ్వబడును.
మీ సంప్రదించండి!
IAAI పోస్ట్-2002

ఆంధ్రపత్రిక

301589

Regd No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 సంచిక 20

శుక్రవారం 1-11-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 8 పుటలు 7 నయా పైసలు

మహాజింగారు తైలము
నిండ్రుగోనను రాలనీయక
తిరిగి పెరుగునట్లు చేయగలదు

కేంద్రం ధనసహాయం చేస్తే బుడమేరు రిజర్వాయర్ : ముఖ్యమంత్రి ప్రకటన

మళ్లింపు పథకం మొన్నటి వరదల్లో సహాయపడిందని వివరణ

త్వరలో ఢిల్లీకి అభ్యర్థన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 31 :

ప్రణాళికకు అతీతముగా భారతప్రభుత్వము ధనము సమకూర్చే ఎడల బుడమేరు రిజర్వాయరు నిర్మాణమునకు రాష్ట్రప్రభుత్వము తక్షణము పూనుకోగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వరదనిరోధక పథకము క్రింద బుడమేరు రిజర్వాయరు నిర్మాణమునకు అవసరమైన ధనము సమకూర్చవలసిందిగా రాష్ట్రప్రభుత్వము కేంద్రాన్ని కోరనున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ రిజర్వాయరు నిర్మాణమునకు రెండునూడుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని, అందువలన కేంద్రము రాష్ట్రప్రభుత్వాన్ని ఆదుకోక తప్పదని అన్నారు.

కేంద్రమంత్రి డాక్టర్ కె. యల్. రావు నిన్న సాయంత్రం వెలిబుచ్చిన అభిప్రాయాలను దృష్టికి తీసుకొనిరాగా ముఖ్యమంత్రి ఇలా అన్నారు :

"డాక్టరురావుగారు సూచించిన నాలుగు పథకాలలో మూడింటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమలు జరుపుచూనే వున్నది. రు 50 లక్షల ఖర్చుతో బుడమేరు మళ్లింపు పథకము పూర్తి అయింది. ఇటీవల వరదల్లో కూడా 7 వేల క్యూసెక్కుల నీటిని బుడమేరునుంచి కృష్ణకు మళ్లించుటకు ఇది ఉపయోగపడింది. 11 వేల క్యూసెక్కులనీరును మళ్లించుటకు వీలు వుండవలెనంటే ఈ సంవత్సరమే నా ఇంటి స్థలము సంభవించివుండేది కాదు. మళ్లింపు కాలువ అక్కడక్కడ పూడికపోసి వుంటుంది. దానిని తీసివేయడానికి ప్రభుత్వము సిద్ధంగా వుంటుంది. బుడమేరుమీద మరో రు 50 లక్షల ఖర్చుతో కరకట్టలను కట్టనుద్దేశించి పని ప్రారంభమైనది. కోటిన్నర చూపాయల ఖర్చుతో ఉప్పేరు వంకరలను దొంగించి లోతుచేసేపని మూడవది. ఈ పనికూడా అంచలవారీగా అమలు ప్రారంభమైనది. దాదాపు రు 3 కోట్లు ఖర్చు అయ్యే రిజర్వాయరు వథకమొకటే మాత్రము ఇంకా దర్యాప్తు జరుగవలసి వున్నది. ఆదాయం పరిమితమైనందున ఈ పథక నిర్మాణమునకు రాష్ట్రప్రభుత్వము వెంటనే పూనుకోలేకుండా వుంది, కనుక ప్రణాళికకు అతీతముగా వరద నిరోధక పథకముక్రింద ధనము సమకూర్చవలసిందిగా కేంద్రాన్ని కోరదలచాం."

కృష్ణాబెల్టులో వరద దెబ్బతిన్న ప్రాంతాలు ముఖ్యంగా విజయవాడ, గన్నవరం తాలూకాలలో పర్యటించి నిన్నటి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి 'అద్దమ్మవారకాయ వరద భీభత్సము దయనీయంగా లేదు' అన్నారు.

ఖాదుకు సంబంధించి వుండి కొల్లిపోట్లు పైర్లు పూర్తిగా దెబ్బతిన్నా మరికొన్ని పట్టాలు దగుబడి 50% వరకు వుండవచ్చు అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

బుడమేరు వరద లంకల కలుగుతున్న నష్టము ప్రభుత్వానికి తెలుసునని 1955 నుంచి ప్రభుత్వము ఆ విషయమై శ్రద్ధతీసుకుంటూనే వుందని ముఖ్యమంత్రి అన్నారు.

"తర్వాతి మూడవ పైన ఉదహరించిన మూడు వరదలు అమలుజరుగుతున్నాయి. ఆపోరోత్పత్తికి సంబంధించినంతవరకు గడ్డు పరిస్థితి తొలగింది. కోస్తాజిల్లాల్లో పెద్ద కొంత పని మైనా తెలంగాణా, రాయలసీమలో భాగావున్నాయి. వరదలకు ప్రాణనష్టం సంభవించక పోవడము ఒక మేరుగు. అదృష్టవశాత్తు ఏలూరు పట్టణానికి వరద అక్టోబరు 24 ఉధయం వచ్చింది. కలెక్టరు, జిల్లా అధికారులు దాదాపు 50 వేలమందిని పల్లపు ప్రాంతాలనుంచి సురక్షిత స్థలానికి చేర్చగలిగారు. వరద రాత్రివేళ వచ్చివుంటే ప్రాణనష్టం సంభవించి వుండేది" అన్నారు.

వరదబాధితులకు సకాలములో సహాయం సమకూర్చినందుకు శ్రీ సంజీవరెడ్డి జిల్లా కలెక్టరును, రిజర్వ్యూ, పోలీసు ఉద్యోగులను అభినందించారు.

బోర్డు వైఖరి

సుచేతా విచారం

లక్నో, అక్టోబర్ 30 : ఉత్తరప్రదేశ్ మంత్రివర్గములో చేసిన మార్పులు, అరుగురు పార్లమెంటరీ కార్యదర్శుల నియామకము, పార్లమెంటరీబోర్డుకు తెలియకుండా జరిగాయని కేంద్ర పార్లమెంటరీబోర్డు భావిస్తున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలు తనకెంతో విచారం కలిగించాయని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో పేర్కొన్నారు.

[illegible] ఆమె [illegible] "[illegible] తీసుకుంటే [illegible] ఆమె [illegible] పార్టీ [illegible] మంత్రివర్గంలో తనకోటాలికి తిరిగి మార్పిస్తాని, లేదా శ్రీ కె. టి. షా ప్రకటించిన మంత్రివర్గంలో తనకోటాలికి బోర్డు అమోదించి వున్నదనిగూడా ఆ వార్తల్లో వుంది.

ముఖ్యమంత్రి తమమంత్రివర్గాన్ని ప్రకటించేటప్పుడు తనతో సంప్రదించకుండానే తన పేరును వదలివేసినట్లు శ్రీ శ్రీవస్తవ తెలియజేశారు.

అల్జీరియా - మొరాకో యుద్ధవిరమణ ఒప్పందం

సరిహద్దు తగాదా పరిష్కార బాధ్యత ఆఫ్రికా సమైక్యతాసంస్థకు అప్పగింత

బమాకో (మాలి) అక్టోబర్ 30 : అల్జీరియా-మొరాకో సరిహద్దు పోరాటం శుక్రవారం అర్ధరాత్రి వేళ విరమింపబడనున్నది.

ఆ రెండుదేశాల అధిపతులు ఇథియోపియా చక్రవర్తి, మాలీ అధ్యక్షుల సహాయంతో 18 గంటలసేపు సంప్రతింపులు జరిపిన అనంతరం ఇందుకు సమ్మతించారు.

ఆఫ్రికాదేశాలు అంతరంగిక తగాదాలను మధురసంగా పరిష్కరించుకొనటానికి తొలిసారి జరిగిన ప్రయత్నం ఈ విధంగా ఫలించింది.

అల్జీరియా-మొరాకోలమధ్య కొంత ప్రదేశంనుంచి ఉభయుల సేనలను ఖాళీ చేయించి, దానిని ఇథియోపియా, మాలీ దేశాలకు చెందినవారి పర్యవేక్షణక్రింద వుంచాలని కూడా ఈ నల్గురి సమావేశంలో సమ్మతించబడింది.

అయితే అసలు ఈ పోరాటానికి మూలమైన సమస్యలు ఇంకా పరిష్కారంకాలేదు. ఆ పరిష్కారం బాధ్యతను ఆఫ్రికా సమైక్యతా సంస్థకు వదిలిపెట్టారు. ఆ సంస్థలోని దేశాల విదేశాంగ మంత్రులు సమావేశమై ఇందుకు ఒక తీర్పరుల సంఘాన్ని నియమిస్తారు.

సరిహద్దు సంఘర్షణకు బాధ్యులెవరో నిర్ణయించటం, సరిహద్దు సమస్యను పరిశీలించటం, తగాదా పరిష్కారానికి ఉభయదేశాలకూ అచ్చితమైన ప్రతిపాదనలు చేయటం—ఆ సంఘం పని.

నవంబరు 1—వ తేదీనుంచి అల్జీరియా, మొరాకో పరస్పర దూషణ తిరస్కారాలను విరమించాలని కూడా నిర్ణయించబడింది.

ఈ యా అంశాలను వెల్లడిస్తూ చేసిన ప్రకటనపై నాల్గు దేశాల నాయకులూ సంతకాలు చేశారు.

కటక్‌లో కలరా

భువనేశ్వర్, అక్టోబర్ 30: అక్టోబర్ 26 వరకు 5రోజుల పాటు సుతతధారా పాతంగా వర్షాలు కురిసిన ఫలితంగా కటక్ జిల్లాలోని కేంద్రపరా, జైపూర్ సబ్-డివిజన్లకు హఠాత్తుగా కలరా సోకిందని నేడిచటకు అధికార వార్తలు చేరాయి.

అక్టోబరు 26 తర్వాత ఎంతమందికి కలరా సోకిందో, ఎంతమంది మరణించారో సరియైన లెక్కలు లభ్యం కానప్పటికీ ఈ రెండు సంఖ్యలు చాలా నిక్కువగా ఉన్నాయని రాష్ట్ర ఆరోగ్యమంత్రి నేటి మధ్యాహ్నం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఆరోగ్యశాఖకు అందిన వార్తలను బట్టి కేంద్రపరా సబ్ డివిజన్‌లోని 29 గ్రామాలలో 114 మందికి కలరా సోకిందని, వారిలో 48 మంది మరణించారని తెలిసింది. జైపూర్ సబ్-డివిజన్‌లో 10 గ్రామాలలో 40 మందికి వ్యాధిసోకింది. 15 మంది మరణించారు.

వ్యాధిని అరికట్టడానికి చేయవలసిన దంతా చేస్తామని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా నేడు పి. టి. ఐ. ఎ జేఖరికి వెల్లడిచేశారు. వారు ప్రారంభంలో ఆరోగ్య మంత్రి తదితర ఉన్నతాధికారులతో సంప్రదించారు.

రేడియో లైసెన్సు రుసుంలో రాహితీ

న్యూఢిల్లీ, అక్టోబరు 30 : గ్రామీణ ప్రాంతాలలో రేడియోసెట్లకు ఏడాదికి రు 10 ల రాయితీ రేటు చొప్పున లైసెన్సు రుసుము తీసుకుంటున్నారు. ఆ వ్యవధి డిశంబరు 31 1963 తో ఆఖరవుతుంది. ఆతేదీ తర్వాత రాహితీ రేటును నిర్వర్తించరాదని భారతప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు నేడిచట ఒక ప్రకటన వెలువడింది.

కైరాన్ పైదర్యాప్తు

బహిరంగంగా జరపడం అవసరమని ప్రతిపక్షాలకోర్కె

చండీఘర్, అక్టోబరు 30: పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై వచ్చిన ఆరోపణలను ప్రజావిశ్వాసాన్ని రేకెత్తించజాలిన వ్యక్తిచేత దర్యాప్తు జరిపించాలని కిమ్యూనిస్టేతర ప్రతిపక్షాల ఐక్యసంఘటన యునైటెడ్ ఫ్రంట్ కోరింది.

ముఖ్యమంత్రి, అధికారంలో ఉండేవక్షంలో విచారణ నిష్పక్షపాతంగా జరిగే అవకాశంలేదు కాబట్టి ఆయనను పదవినుంచి తొలగించాలని యీ కిమ్యూనిస్టేతర ప్రతిపక్షాల రహస్య సమావేశం కోరింది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రోగ్రెసివ్ ఇండిపెండెంట్‌వర్గం నాయకుడు శ్రీ దేవీలాల్, రాష్ట్రపతికి ఒక తంతివార్త పంపుతూ ఫ్రంటు నాయకులు ఆయనను తక్షణం కలుసుకొని మాట్లాడటానికి అనుమతించవలసినదిగా అర్థించారు.

ఈ ఆరోపణల అంతు చూడాలని నిర్ణయిస్తూ ఐక్యప్రతిఘటన ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రతిపక్ష వ్యవహారాన్ని నడిపించటానికి 11 మంది సభ్యులతో ఒక కార్యాచరణసంఘాన్నిగూడా యీ సమావేశం నియమించింది. ఇందులో అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ తదితర ఫ్రంటునాయకులు వున్నారు.

ముఖ్యమంత్రిపై చేయబడిన ఆరోపణలను బహిరంగంగా విచారించాలని గూడా 'ఫ్రంట్' సమావేశం కోరింది.

బుడమేరు వరదల ప్రమాదం నివారణకు సమగ్రపథకం

అమలు అనివార్యమని కేంద్రమంత్రి శ్రీ రావ్ సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 31 :

డెల్టాలో వరదలు తగ్గాలంటే వరద మళ్లింపుచర్య, బుడమేరు రిజర్వాయర్ నిర్మాణము వరదకట్టలు బలం చేయడము, ఉప్పేరు ముఖద్వారాన్ని వెడల్పుచేయడము చాలా అవసరమని లేకపోతే బుడమేరు అకస్మాత్ వరద భీభత్సమును ఏ ఒక్క పథకమువల్లపూర్తిగా నిర్మూలించడము సాధ్యపడదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నిన్న నూజివీడు, తిరువూరు మైలవరం ప్రాంతాల వరద భీభత్యాన్నిచూసి ఢిల్లీ వెళ్లేముందు దేగంపేట విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు

"గుంటూరు, గోదావరిజిల్లాల్లో జరిగిన భీభత్సాన్ని చూడటానికి నాకు వ్యవధిలేకపోయినందుకు విచారిస్తున్నాను. ఈ ఏడాదిదేశములో జరిగిన విశేషమేమంటే చిన్న చిన్న నదులన్నీ పొంగి నానాభీభత్సముచేసినాయి. రాజస్థాన్, ఢిల్లీప్రాంతాలలో చిన్న నదులు వరదలతో ఎంతోనష్టము కలిగించినవి. ఆంధ్రప్రదేశ్‌లో బుడమేరు, తమ్మిలేరు వరదలువచ్చి పొంగి ప్రజలకు బాధ కలిగించినవి. బుడమేరు వరదలు చెందవి ఏండ్లుగా చాలాబాధగా వుంటున్నవి. అనేకపంటలను ఈవరదలు ముంచినవి. ఏలూరు కాలవకు గిండ్లు వేసినవి. మురుగుకాలవల్లో నీళ్ళు పోకుండా నీరును దట్టించి నానాభీభత్సము చేసినవి. ఒక కోటిరూపాయలవరకు పంటపైవున్న పాలాల్లోనష్టము పాటిల్లినది.

"వరదలను నిరోధించలేము అనే భ్రమ తొలగిపోయింది. రాజస్థాన్‌లో ఈవని చేయగలిగారు. అల్లరి, చిల్లరి వదులెన్నిచోటినో అదుపులోకి తీసుకొనిరాగలిగము. బుడమేరు, తమ్మిలేరు వరదలువచ్చి కొల్లేటిలో నీటిమట్టాన్ని పెంచి అనేకమే ఎకరాల్లో పంటను నీటిలో ముంచినది. అందునిమిత్తం ఈ వరదనిరోధానికి శాశ్వతమైన చర్యలు తీసుకోవలసి వున్నది. దేశంలోనే ఒక సమగ్రమైన పథకము బాగా ఆలోచించి తయారుచేయాలి. దానికి తగిన ఆర్థికవనరులు చూచుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థికస్థితి క్లిష్టంగా వున్నదని నాకు తెలుసు. అనేక అభ్యుదయ కార్యాలకు ఎంతో వెచ్చించవలసి వుంటోంది. అయితే చక్కగనడిచిన పాలాను— మునిగిపోకుండా చేయడము చూడా, వుత్పత్తిని రక్షించడము గూడా వుత్పత్తిసంపాదించడము క్రిందకే వస్తుందని గుర్తించాలి. అందుకు తగిన శ్రద్ధనుచూపించాలి. బుడమేరు, తమ్మిలేరులను అదుపులోకి తెచ్చి కొల్లేరును దేశసంపద అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. తద్వారా ఇప్పుడు జరుగుతున్న పంటల నాశనాన్ని నివారించవచ్చు."

ఇందుకు కేంద్రప్రభుత్వము అమేయమైన సహాయం చేస్తుందా అని అడుగగా సమర్థమైన పద్ధతిలో సరిస్థితులు నివేదిస్తే కేంద్రప్రభుత్వము సంటలు తగ్గడానికి ఏప్పుడోదు గనుక తప్పకుండా ఆలోచించక తీరదని మంత్రి అన్నారు.

రాష్ట్రావతరణ వార్షికోత్సవం

సర్వస్వం స్వాతంత్ర్య రక్షణకు సాధనంగావాలి

—ముఖ్యమంత్రి సందేశం

హైదరాబాద్, అక్టోబర్ 31 : "దేశరక్షణ కోటానుకోట్ల ప్రజానీకానికి సంబంధించిన జాతీయఉద్యమం. ఈ ఉద్యమ సాఫల్యానికి భావనమైక్యత, ఏకమనస్కత, ఏకప్రయోజనము అత్యంతావశ్యకము. ఇవములకు అతీతముగా వుండటమే ఇందుకు ఏకైక కమార్గం. ప్రాంతీయభాషాభిమానము తగవుకు దారితీయకూడదు. అన్నీ, సకలవిధాలా ముఖ్యంగా యీ అత్యవసర పరిస్థితిలో స్వాతంత్ర్యరక్షణ అనే పరమ లక్ష్యసాధనకు సాధనములు కావాలి" అని రాష్ట్రావతరణోత్సవ సందేశములో ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ సప్తమ వార్షికోత్సవ సందర్భంలో రాష్ట్రముఖ్యమంత్రి డా॥ ఎన్. సంజీవరెడ్డి యిచ్చిన సందేశం పూర్తిపాఠం ఇలావుంది:

"ఆంధ్రప్రదేశ్ అవతరణ సప్తమ వార్షికోత్సవమైన ఈ శుభసమయంలో నా మనస్సులో అనేకమైన అలోచనలుమెదులుతున్నవి. గడచిన నెల 20 వ తేదీన మనం తీసుకొన్న పవిత్ర ప్రతిజ్ఞ వాటన్నిటిలోకి అగ్రస్థానమాక్రమిస్తున్నది. "మన మాతృదేశ స్వాతంత్ర్య సమైక్యతల పరిరక్షణకు పోరాటం ఎంత కష్టమైనదయినా, యెంత దీర్ఘకాలంసాగినా, యేటెంత గొప్పత్యాగాలు చేయవలసివచ్చినా వెనుదీయక జాతి బలపటిష్ఠతకై కృతనిశ్చయులమై కృషిసల్పుటకు" గైకొన్న శపథమది.

"తగిన ప్రయత్నంతో మనదేశాన్ని రక్షించుకుందుకై మనం సర్వదాసన్నద్ధులమై, అప్రమత్తతతో మెలగాలి. ఇది నిజానికి, భారతదేశపు కోటానుకోట్ల ప్రజానీకానికి సంబంధించిన జాతీయోద్యమము మహత్తరమైన యిటువంటి జాతీయోద్యమ సాఫల్యానికి భావసమైక్యతచే నూతనచైతన్యము చెందిన యేక మనస్కత, యేక ప్రయోజనము అత్యంతావశ్యకము. మనిషి, మనిషినీ విడదీసే బహుళమైన "ఇజముల"కు అతీతంగా వుండటమే, బహుళ, సమైక్యతాశక్తుల పురోగమనానికు యేకైకమార్గం. ప్రాంతీయ, భాషాభిమానములు లేక సాంఘిక యేకత్వము లేక ఆఖరికి పార్టీ ప్రయోజనము కూడ అస్వాభావికమైన స్వాభిమానమునకు, అర్థంలేని తగవులకు దారితీయకూడదు. అవన్నీ, సకల విధాలా, ముఖ్యంగా యీ అత్యవసర పరిస్థితిలో, స్వాతంత్ర్య రక్షణ అనే పరమ లక్ష్యసాధనకు సాధనములు కావాలి.

"అత్యవసర పరిస్థితిలో ఆర్థిక వ్యవస్థ అన్ని విభాగాలలోను, ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సమర్థోత్పత్తి అత్యధికంగా జరగాలి. కాబట్టి, పూర్వం ఒక్క గింజ పండేచోట రెండుగింజలను పండించేవారూ, పరిశ్రమలలో రాత్రిపగళ్లు పాటుపడేవారు మన కృతజ్ఞతకు పాత్రులు. బలోపేతమై దృఢనిశ్చయం కలిగివున్న ప్రజానీకము తమకు అండదండలుగా వున్నదనే ఆలోచన అప్రమత్తులై పర్యత శ్రేణిని కాపాడవానికు బలోత్సాహాలను యివ్వగలదు.

విజయవాడ అభివృద్ధికి బృహత్పథకం ముఖ్యం

పట్టణాన్ని సుందరతరంగా చేయాలని కౌన్సిలర్లకు మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి హితవు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 31: విజయవాడ పురపాలకసంఘ సభ్యులు ఐకమత్యంతో పట్టణాన్ని సుందరతరంగా అభివృద్ధిపరచే విషయము ఆలోచించాలి. అని రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గత సాయంత్రము తమకు జరిపిన పౌరసన్మానానికి సమాధానమిస్తూ హితవు చెప్పారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం.ఎ. ఖుద్దూస్ స్వాగతపత్రాన్ని చదివారు.

స్వాగతపత్రానికి సమాధానమిస్తూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇలా అన్నారు: "విజయవాడ రాష్ట్రంలోని పెద్ద మునిసిపాలిటీలలో రెండవది. రద్దుచేయబడిన పురపాలక సంఘాలు పట్టణానికి ప్రయోజనకరమైన ఏ పనీ చేయజాలవు. స్నేహపూర్వకంగా వుండే పురపాలక సంఘాలే మంచివని చెయగలవు.

దశలవారీగా అమలుజరిపేందుకు వథకాలను పురపాలకసంఘ సభ్యులు రూపొందించాలి. పట్టణానికి అతిముఖ్యమైన భూగర్భ మురుగునీటి పారుదల వథకాన్ని కౌన్సిలర్లు అమలుజరుపాలి. బృహత్పథకాన్ని అమలుజరపాలి. పార్కులు వగైరా నిర్మించి పట్టణాన్ని సుందరతరం చేయాలి.

ప్రభుత్వస్థలాల ఆక్రమణదారులకు పట్టాలు

విజయవాడ మున్సిపల్ పరిధిలోపలి ప్రభుత్వస్థలాలను ఆక్రమించుకున్న వారికి పట్టాలను మంజూరుచేసే విషయమై ప్రభుత్వం త్వరలో నిర్ణయం చేస్తుంది. వీరికి పట్టాలు ఇచ్చేసమస్య చాలాకాలంక్రితమే వుత్పన్నమయింది. పట్టాలు మంజూరు విషయమై, స్థలాలు ఆక్రమించుకున్నవారినుండి, రాజకీయపార్టీలనుండి ప్రభుత్వానికి విజ్ఞాపనలు వచ్చాయి.

ఖాళీలు ప్రదేశాలు ఆక్రమించుకున్న స్థలాలకు పట్టాలు మంజూరు చేయటాన్ని శీఘ్రంగా జరిపేందుకుగాను త్వరలో కలెక్టరు తదితర అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తాను. అయితే మైలే కొందరు ఆక్రమణదారులను, ఇప్పుడు వారు ఆక్రమించుకున్న స్థలాలనుండి తొలగించడము, వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలను మంజూరు చేయడము జరుగుతుంది."

మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. అబ్దుల్ అలీ వందనసమర్పణ చేశారు.

అదనపు శిస్తు ఆపాలి

హైదరాబాద్, అక్టోబర్ 31 : అదనపు శిస్తును రద్దుచేస్తూ ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలుకూడా బీహారు, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులవలె వుత్తర్వులు జారీ చేయగలరని అశిస్తున్నట్లు నిన్న సాయంత్రం ఒక బహిరంగసభలో కమ్యూనిస్టుపక్షనాయకుడు శ్రీ సి. సి. జోషీ చెప్పారు.

కరవుభత్యము కోసము లక్షలాది కార్మికులు కోరుతున్న కోర్కెను కేంద్రప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకుగాను దేశవ్యాప్త హర్తాల్ జరపాలని నిర్ణయించినట్లు శ్రీ సి. సి. జోషీ చెప్పారు.

నగర కమ్యూనిస్టు పార్టీ సమితి [illegible] సభలో శ్రీ జోషీ ఇంకా ఇలా అన్నారు: "భూమి శిస్తుపై సర్ చార్జి ఉపసంహరణకుగాను కమ్యూనిస్టు పార్టీ హెచ్చరికలు, సత్యాగ్రహాలు చేస్తుంది. హరిజనులకు పంజరు గ్రామములు లభించేయడానికి పార్టీ ప్రత్యేక చర్యకూడా ప్రారంభిస్తుంది.

గ్వాలియర్ రెయాన్
'టెరిలీన్'
సూటింగులు
ఫేషన్‌లో సరికొత్త సృష్టి

ది గ్వాలియర్ రెయాన్ సిల్క్ మేన్యుఫేక్చరింగ్ (వీవింగ్) కం. లిమిటెడ్.
బిర్లానగర్, గ్వాలియర్.

అమ్మే స్థలములు
చల్లారామ్స్ 86, వాలాజా రోడ్, మద్రాస్
మరియు యితర ముఖ్యస్టోర్సులందు అభించును.
ఏజెంట్లు:
కిషన్‌చంద్ చల్లారామ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
3/4, గిడ్డంగి వీధి, మద్రాసు.

1964

ది పిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

నిజాయితీ అనేది: స్టీల్ [illegible] 4 వ అంతస్తు, దివాన్ బహదూర్ వీధి, మద్రాసు-1.

మద్రాసు-నాగపట్నం/స్ట్రాయిట్స్

I.S.S. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

తేదీ 20-11-63వ మద్రాసు నుండియు, తేదీ 21-11-63వ నాగపట్నం నుండియు బయలుదేరి వెళ్లును. ఇదర వివరములకై ఏజంట్లను సంప్రదించండి.

ఏజంట్లు:

కే.పి.వి. షేక్ మహమ్మద్ నాథర్ & కో

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

ఫోన్:22761 తంతి:'SHIPINDIA'

సుందరశాస్త్రి, నాగపట్నం.

ఫోన్నెం: 72. తంతి: "SHIPINDIA"

వర్గప్రకటనలు

అమ్మకము

మూసర్ద సోఫా-కం-బెడ్, కార్పెట్ కవర్, లాకి టూల్ పాలిష్ సరసమైన వధరలకు లభించును. ఎం. జీవాజి & కంపెనీ, 19, వుడ్స్‌రోడ్, హంటర్‌రోడ్, మద్రాసు-2.

అమ్మకమునకు

మంచి స్థితిలో చక్కగా పనిచేయుచున్న 1957 మాడల్ హిందూస్థాన్ (ట్రావెలర్ (స్టేషన్ వాగన్) అమ్మబడును. 79720 మైళ్ళు ప్రయాణం చేసియున్నది. ఇటీవలనే ఇంజనులు పూర్తిగా వోవర్‌హాల్ చేయబడినది. 30-7-1964 వరకు ఇన్సూర్ చేయబడినది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు 31-3-1964 వరకు చెల్లించియున్నది. కొనదలచినవారు వ్రాతమూలకముగా ఆపర్లు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా, బెల్వెడిస్టా, హైదరాబాద్-4నకు 20-11-1963 నాటికి చేరునట్లు పంపగోరదమైనది. ఫోన్ : 32054.

అండరు నోటీసు

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీకి చెందిన పబ్లిక్ హెల్త్ [illegible] ఉపయోగము కొఱకు రెండు నాలుగు [illegible] టెయిలర్లుతో నున్న ఒక జీపు [illegible] నున్నయికి 8-11-63 తేది [illegible] కు యీ క్రింది నంబరుకు [illegible] మీద టెండర్లు దాఖలుచేసి [illegible] ఆదేరోజు సా॥ 4-30 గంటలకు తెరువ [illegible] బడును. బిపిన్‌చంద్ర,

కమిషనరు, ప్రొద్దుటూరు.

హైదరాబాదు టెలిఫోన్ జిల్లా

ట్రాన్స్ఫర్ క్లాస్కుల వర్గమునకు చెందిన ఉద్యోగాలకు రిక్రూట్‌మెంటు చేసికొనుటకై దరఖాస్తులు అందుకొనబడును. (జీతం రు. 110-4-150-5-175-ఇబి-6-205-ఇ బి-7-240 లతో మామూలు అలవెన్సులు.) స్త్రీలుకూడ దరఖాస్తు చేయవచ్చును. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక సమఅర్హత ప్లాను కావలెను లేక హయ్యర్ సెకండరీ పరీక్ష, లేకదానికి సమఅర్హత పరీక్ష కావలెను. వయస్సు: తేది 1-7-63 నకు 18 సం॥ తక్కువగాకయు, 23 సం॥ మించకుండ యుండవలెను. అనగా అభ్యర్థులు తేది 2-7-40 మరియు 1-7-45 (రెండు దినములు కలసి) నకు మధ్య పుట్టి యుండవలెను. షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులకు హెచ్చు వయోపరిమితి సడలింపులు 5 సం॥వరకు చూపబడును. అభ్యర్థులు ఇన్ స్ట్రక్షన్లలోని కొన్ని కేటగిరీలఅభ్యర్థులకు కూడ హెచ్చు వయోపరిమితి సడలింపులు కలవు.

షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులకు జేటాయింపైన సీట్లు మినహా మిగతవానికి 2 వ ప్యారాలో తెలిపిన పరీక్షలో తీసిన మార్కులనను సరించియు, మరియు హెచ్చు విద్యార్హతలు, క్రీడలకు బోనస్ మార్కులను బట్టి అర్హులైన అభ్యర్థులను అర్హతక్రమము ననుసరించి ఎన్నుకోబడును.

ఖాళీల సుమారు సంఖ్య 25. ఇందు 4 ఖాళీలు షెడ్యూల్డు కులమువారికి, 6 ఖాళీలు షెడ్యూల్డు తెగలవారికి రిజర్వు చేయబడును. పై ఖాళీలసంఖ్య మార్పులకు లోనై యుండును.

ఉద్యోగమందు చేరుటకు పూర్వము ఎన్నికైన అభ్యర్థులకు 3 నెలలకాలము శిక్షణఇవ్వబడును. ఆ సమయమున నెలకు రు. 50/- టి. ఎ. ఇవ్వబడును. వారి గ్రేడు నిర్ణయానికి ముందు ఇంగ్లీషులో డిపార్టుమెంటలరూల్సు, లెగులేషన్సునుసరించి పరీక్షకు హాజరై ప్యాసు కావలెను.

అభ్యర్థులు డిస్ట్రిక్ట్ మేనేజరు, టెలిఫోన్సు, హైదరాబాదు-1 వారిపద్ద ఉచితంగ లభించు నిర్ణయించిన దరఖాస్తు ఫారములందే, దరఖాస్తులు పంపవలెను. పూర్తిచేసిన దరఖాస్తు ఫారములో కోరబడిన డాకుమెంట్లను అటెస్టు చేసి సరియగాని లేక సమీపమందలి పోస్టాఫీసులో ఎక్స్చేంజి ద్వారాగాని ప్రభుత్వ ఉద్యోగులైనచో తమ ఆఫీసధికారుల వద్ద ఈ ఆఫీసునకు 30-11-63 లోగ అందునట్లు పంపవలెను. పక్రమముకాని దరఖాస్తులనుగాని, నిర్ణయించిన తేదీ తర్వాత అందు వచ్చినవానిగాని నిరాకరించబడును.

DA-XVII(509)/63.

విద్యుత్ ఉత్పత్తి ప్రసారాలపై రాష్ట్రాల అజమాయిషీ

పక్షం రోజుల విద్యున్మండలి వల్ల తగ్గదని సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 30: రాష్ట్రాల విద్యుత్ మండలి సిఫార్సులు సలహాపూర్వకముగానే వుంటాయని, రాష్ట్రాల్లో అమలు చేసే పథకాలు, వుత్పత్తి ప్రసారము రాష్ట్రాల అజమాయిషీలోనే వుంటాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి బెంగుళూరులో దక్షిణ రాష్ట్రాల సమావేశము నుంచి తిరిగివచ్చి చెప్పారు

శ్రీ సుబ్బారెడ్డి ఇంకా ఇలా చెప్పారు. "వున్న శక్తినంతా సమీకరించి వంచడము ఈ గ్రిడ్ ఉద్దేశ్యముగాదు. ఏ రాష్ట్రములోనైనా పెద్ద అవరవచ్చి ప్రసారము భగ్నమైనప్పుడు ఉపయోగించడానికే ఉద్దేశించినది. అయితే ఏ రాష్ట్రముగాని చెప్పదగినంత విద్యుచ్ఛక్తిని సరఫరాచేయ ముందుకు రాలేదు. ఒకవేళ ఎక్కడైనా పొరుగు రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసివస్తే ఏరేట్లకు దానిని అందచేయాలనేది అరెండు రాష్ట్రాల మధ్య సంప్రదింపులవల్ల తేలవలసి వుంటుంది.

'ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పుడు 234 మెగావాట్ల వుత్పత్తిశక్తి వున్నది. 100 మెగావాట్లవరకు ఇప్పటికే లోటువున్నది. రద్దీసమయంలో ఈ చిక్కు మరీ బాధగావున్నది. ఇప్పుడు మద్రాసు మనకు 2.52 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని చిత్తూరుద్వారా అందజేస్తున్నది. ఈ ఏడాది అంతా మరో 6 మెగావాట్లు అడిగాము. మద్రాస్ 10 మెగావాట్లవరకు ఇస్తామంటోంది. ఇంకా మనము దానికి అవునుకాదు అని ఏమీ సమాధానము ఇవ్వలేదు.

రామగుండంలో 200 మెగావాట్ల థర్మల్ కేంద్రమును శ్రీ ధర్మతేజా అమర్చడానికి, వాయిదాల పద్ధతిని మనము వారికి చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వము అంగీకరించింది. శ్రీ తేజ్ ప్రాజక్టు విషయిక ఇవ్వడానికి నవంబర్ మధ్యలో ఇక్కడికి వస్తున్నారు.

కడపనుంచి వరికి చెందమైళ్ళు కె. వి. ప్రసారమార్గ [illegible] మూడుమనుషులకు కలిగాని, నాల్గు [illegible]కలిగాని మనకు ద్రవ్యములేదు. కేంద్ర ప్రభుత్వము ఈ వ్యయానికి తగు సహాయం చేయాలని కోరుతున్నాము.

10 మెగావాట్ల గ్యాస్ టర్బయినులు మద్రాసులేవులో దిగినవని గుంటకల్లు — వాడిల మీదుగా ఇక్కడికి రైల్లోవస్తాయి.

వైజేలో వుత్పత్తిఅయ్యే విద్యుత్ కేంద్ర ప్రభుత్వ ద్రవ్యంలో జరిగేది గనుక నాలుగు రాష్ట్రాలకు సమముగా చెందాలని ఒకరు బెంగుళూరు సభలో సూచించారు. ఆసంగతి విచారిస్తామని కేంద్రమంత్రి అన్నారు.

కుమారి విశ్వభారతి నాట్యకళా సేవ

డా॥ పి. వి. చరియన్ ప్రభృతుల ప్రశంస

మద్రాసు, అక్టోబరు 29: కుమారి విశ్వభారతి వర్ధమాన నాట్యకళాకారిణి అని, ఆమె తమ నాట్యకళా నైపుణిని ప్రజాహిత కార్యక్రమాలకు వినియోగించటం సంతోషదాయకమని మద్రాసు శాసన పరిషత్తు అధ్యక్షులు డా॥ పి. వి. చరియన్ ఈ 26 వ తేదీ సాయంత్రం రాజా అన్నామలై మందిరంలో విశ్వభారతి నాట్యమందిరి భవన నిర్మాణ మహోత్సవార్థం కుమారి విశ్వభారతి, ఆమె బృందం నిర్వహించిన భరతనాట్య ప్రదర్శనకు అధ్యక్షత వహిస్తూ ప్రశంసించారు.

ప్రదర్శనకు ముందు ప్రసిద్ధ నాట్యతార శ్రీమతి పద్మిని, ఆమె భర్త డా. కె. టి. రామచంద్రన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మద్రాసు శాసన పరిషత్తు మాజీ అధ్యక్షులు శ్రీ గోపాలమీనన్, పలువురు ఇతర ప్రముఖులుకూడా ప్రదర్శనను తిలకించారు.

మద్రాసు సౌరసంఘం కార్యదర్శికి శ్రీ జి. వరదప్ప డా. చరియన్‌కు, తదితర ప్రముఖులకు స్వాగతంచెప్పి, కుమారి విశ్వభారతి నాట్యకళకు, తద్వారా దేశానికి చేస్తున్న సేవను వివరించారు. రక్షణనిధికిగాను ఆమె (కుమారి విశ్వభారతి) నాట్యకళా ప్రదర్శనద్వారా రు. 2500 సేకరించారని, అందుకు ఆమెను అభినందిస్తున్నామని తెలియజేశారు.

కుమారి విశ్వభారతి, వంటరిగానను, తమ బృంద సభ్యులైన కుమారి సావిత్రి, కుమారి కోమలలతోనూ కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పదకొండు అంశాలు ఉన్నాయి. వీటిలో జతి స్వరం, వర్ణంవంటి సంక్లిష్టమైన అంశాలనుకూడా వీరు ప్రశంసనీయంగా ప్రదర్శించారు. శ్రీ వెల్లయ్ రాజా, శ్రీమతి ఎస్. ఎస్. సరస్వతి నాట్యానుగుణమైన గీతాలు గానం చేశారు.

విశ్రాంతి సమయంలో శ్రీ బి. ఎస్. మురళీశేఖర్ ముక్కుతో నాదస్వరం, మోహనాయ్ వాద్య ధ్వనులను అనుకరించి సభికులను రంజింపజేశారు.

శ్రీయుతులు గోపాలమీనన్, డా. రామచంద్రన్ కుమారి విశ్వభారతి నాట్యకళా ప్రతిభను కొనియాడుతూ ప్రసంగించారు.

శ్రీ పి. సూర్యకుమార్ వందన సమర్పణం చేశారు.

వేర్పాటు వాదం విరమణ

డి. యం. కె విమర్శకులకు రాజాజీ సమాధానం

మద్రాస్, అక్టోబర్ 31: శ్రీ పి. రాజగోపాలాచారి నిన్నసాయంత్రం ఒక బహిరంగ సభలో ద్రవిడనాడు ఏర్పాటు కోర్కెను విరమించుకుంటున్నట్లు శ్రీ అన్నాదురై చేసిన ప్రకటనను హర్షించారు. అందుకు భిన్నమైన భావము ఏదైనానారే రాజ్యాంగ 16వ సవరణకు బాధ్యులైనవారి ఉద్దేశ్యాన్ని శంకించినట్లు అవుతుందని వారు అన్నారు.

సర్దార్ వల్లభ్‌భాయిపటేల్ 88 వ జన్మదినోత్సవమునుపురస్కరించుకొని స్వతంత్ర పార్టీ సెయింట్‌మెరీస్‌హాల్లో ఏర్పాటుచేసిన సభకు శ్రీ యన్. జి. రంగా అధ్యక్షత వహించారు.

"రాజ్యాంగ 16 వ సవరణ ఫలితముగా వేర్పాటు ప్రచారం నిరోధించబడింది. అందువలన ఏపార్టీ అయినా ఆ సంకల్పమును విరమించుకుంటే సంతోషించవలసిందే. లేకపోతే ఒక పార్టీని నాశనముచేయడానికి సవరణ తీసుకొని వచ్చినట్లు భావించబడుతుంది." అని రాజాజీ అన్నారు.

స్వర్గీయ సర్దార్ వల్లభ్‌భాయిపటేల్ పరిపాలనా సామర్థ్యమును ప్రశంసించి నేటి కాంగ్రెసువాదులకు ఆ సామర్థ్యము లేక పోయిన పార్టీలోని కిషులాటలను కప్పిపుచ్చుకునే చాకచక్యము వుందని రాజాజీ చెప్పారు.

కాంగ్రెసు పరిపాలనను ఏ మర్మి మూ ప్రజలకు స్వాతంత్ర్య ఫలితము లేకుండా పోయిందని క్రమంగా కేంద్రము విశేష అధికారాలు తీసుకుంటోందని రాజాజి అన్నారు. అందువలన ప్రతిపక్షములను బలపర్చవలసిందిగా ప్రజలను కోరారు.

శ్రీ యన్. ఎస్. వరదాచారి, డాక్టర్ యం. సంతోషం, శ్రీ వరజన్ను చెట్టియార్, శ్రీమతి ఎజిలన్ పటేల్ గొప్పతనము గూర్చి మాట్లాడారు.

శ్రీ ముత్తురామలింగ తేవార్ మృతికి సంతాప సూచకముగా ని మి షం పే పు మౌనముగా వున్నారు.

హైదరాబాద్ హ్రీల హాకీ జట్టు ఓటమి

జబల్‌పూర్, అక్టోబర్ 30: నేడిక్కడ 17 వ జాతీయ స్త్రీల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలో రాజస్థాన్ హైదరాబాద్‌ను ఒకేఒక గోలుతో ఓడించింది.

నేడే జరిగిన ఇంకొక మ్యాచీలో మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్‌పై 1-0 గోలుతో గెలుపొందింది.

చిక్కడపల్లి క్రీడా కేంద్రం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29: కార్మిక నాయకుడు, పాననభ్యుదయ శ్రీ టి. ఆంజయ్య ఎక్కడ్‌పల్లి సోషల్ బ్యూరో ఆరుబయలు క్రీడావిభాగానికి గత ఆదివారం ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ ఎస్. యాదగిరి, శ్రీ కె. గోపాలకృష్ణ, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ సరాజ్ ఖాన్ క్రీడా ప్రాశస్త్యంపై ప్రసంగించారు.

మదరాసు రేసులు 1963-64

(S.I.T.C. రేసింగు రూల్సు ప్రకారం)

ఆదివారం... 3 నవంబర్ 63

* ది రేస్ క్లబ్ కప్ *

ఆదివారం... 10 నవంబర్ 63

* ది చిక్కవరం గోల్డ్ కప్ *

* ది మెంబర్స్ కప్ *

నేటి నుండి

సెలెక్ట్ (మద్రాసు) లో

రోజూ 2; 6; & రాత్రి 9-45 గం.కు

* ఎ.నాగేశ్వరరావు * అంజలీదేవి * రేలంగి * గుమ్మడి * కృష్ణకుమారి * జమున * చలం నటించిన

లక్ష్మి (పొడక్షన్స్ వారి

'ఇలవేల్పు'

(తెలుగు)

పరిక్రాంత్ ప్రింటు

డైరెక్షన్: యోగానంద్

సూపర్ విజన్: ప్రసాద్



బాపట్లలో వరద బీభత్సం: నీటిమునిగిన మూర్తి రక్షణనగర్ దృశ్యం.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబర్ 31:

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ సూపర్ ఫైన్	
1. సన్నబియ్యం	64/76
2. దొడ్డుబియ్యం	54/57.50
3. అక్కులుబియ్యం	56/62
4. నంబరు 19 బియ్యం	55/61
5. గొట్టిబియ్యం	
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. ఇ. కే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	
10. డిల్లీబోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	42/48
12. దాసీ జొన్నలు	30/37
13. పచ్చ జొన్నలు	31/32
14. పసుపు	150/175
15. కందులు	60/70
16. ఎర్రకందులు	50/60
17. పెసలు	42/50
18. మినుములు	61/63
20. శనగలు	48/51.50
21. ఉలవలు	29/30
22. బెల్లము	102/105
23. మిర్చి	175/275
24. చింతపండు	40/82
25. ఉల్లిగడ్డ	24/34
26. గోధుమలు	54/60
27. ఎర్రగోధుమలు	48/[illegible]
28. కుక్క గోధుమలు	54/55
29. కుసుమలు	46/48
30. నువ్వులు	95/100
31. ఇలాతి పలుకు చిన్నవి	65/72
32. ఇలాతి పప్పు పెద్దది	95/115
33. ఆముదాలు	59/91
34. పత్తి గింజలు	32/35
35. నూనె	17.00
36. పెద్ద కందిపప్పు	90/95
37. చిన్న కందిపప్పు	80/86
38. పెసరపప్పు	80/82.50
39. శనగ పప్పు	65/66
40. సీమ శనగ పప్పు	55/53
41. మినపప్పు	73/75
42. లంక పప్పు	53/54
43. ధనియాలు	74/80
44.	55/60

వెండిమార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 31: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము	రు. 233-00
2. వెండి 10 గ్రాములు	రు. 2-40

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 31:

వెండి కిలోగ్రాం	రు. 238.00
వెండి (చిల్లరధర) (10 గ్రాములకు)	2.40

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు 173.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా) రు. 28.25

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరువత్తూరు రు. 142

వేరుశనగకాయలు

మేలురకం వంట 80 కిలోగ్రాం)

బోల్డు	
సుపీరియర్	
శీతాకాలపు వంట	69-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యస్.	రు. 51-50
ఆలోన్	రు. 50.75
రాజా	రు. 50.75

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, అక్టోబరు 30: డిశంబర్ నాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.25
ముగింపు ధర	33.30

శ్రీరాంతరంగం

మద్రాసులో మెకెన్సీ ఆర్. కృష్ణన్ పోటీ

5-న మరి రెండు మ్యాచీలు ఏర్పాటు

మద్రాసు, అక్టోబరు 30: విం బుల్డన్ ఛాంపియన్ సి. ఆర్. మెకెన్సీకు (అమెరికాకు) భారత ఛాంపియన్ శ్రీ ఆర్. కృష్ణన్‌కు మద్రాసులో నవంబర్ ఐదవ తేదీన ఎగ్జిబిషన్ టెన్నిస్ మ్యాచి జరిపించేందుకు మద్రాసు టెన్నిస్‌సంఘం నేటిఉదయం నిర్ణయించింది.

ఎగ్మూర్‌స్టేడియమ్‌లో ఈ పోటీ జరుగగలదు.

ప్రస్తుతం భారత్‌లోవున్న అమెరికా టేనిస్ కప్ జట్టులోని ఇతరసభ్యులు ఎఫ్. ప్రాస్లింగ్, డిరాల్‌స్టన్‌కూడా ఇక్కడి ఎగ్జిబిషన్ మ్యాచీలో పాల్గొనవచ్చు.

బొంబాయిలో భారత్, అమెరికాలకు అంతర మండల డేవిస్‌కప్ పోటీ జరుగనున్న విషయం పాఠకులకు విదితమే. బొంబాయి పోటీ పూర్తి అయినమీదట అమెరికా ఆటగాళ్ళు మద్రాసు రాగలరు.

హైదరాబాద్ ఫుట్‌బాల్ జట్టు ఓటమి

రోవర్స్‌కప్ పోటీలలో

బొంబాయి, అక్టోబర్ 30: నేడిక్కడ రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు రెండవ రౌండ్‌లో హైదరాబాద్‌జట్టు సెంట్రల్ పోలీస్ లైన్స్‌ను బెంగుళూరుటీము మద్రాసు ఇంజినీరింగ్ గ్రూపు 2-0 గోలులతో ఓడించింది.

విరామానికి ముందు ఒక గోలు తర్వాత ఒక గోలు సాధించారు.

తేవార్ మృతికి రంగా సంతాపము

మద్రాస్, అక్టోబర్ 30: శ్రీ ముత్తురామలింగ తేవార్‌మృతి నవన దేశము అదర్శప్రాయమైన ప్రజాసేవకుని, తమిళనాడు మహావక్తను కోల్పోయిందని శ్రీ తేవార్‌మృతికి సంతాపము తెలుపుతూ శ్రీ యన్. జి. రంగా ఒక ప్రకటనచేశారు.

'తేవార్‌తో అనుబంధమువలన వారి స్వగ్రామమైన మదురుకులత్తూరుకు, మధురకు రామ్నాడు జిల్లాకు రాజకీయకీర్తి దక్కింది. సాంఘికంగా, మత సంబంధముగా విశిష్టత కల్గిన కుటుంబములో పుట్టి మరవకులానికి నాయకులైనారు. జాతీయపోరాటం జరిగే రోజుల్లోను సుభాష్‌బోస్ అనుచరుడుగను వారిని ఎరుగుదును. జైల్లోను, బయట 1945నరకు కలిసి పనిచేశాము. అయన యోగిలాంటివారు. దేశభక్తుడు. దురదృష్టవశాత్తు కాంగ్రెసు ప్రభుత్వములోకూడా వారు నిర్బంధము వుండవలసివచ్చింది. స్వతంత్రపార్టీ నిర్మాణమును హర్షించి మా సభలలో పాల్గొన్నారు. పార్లమెంటులో స్వతంత్రపార్టీ సభ్యులైనారు. స్వాతంత్ర్యము వచ్చినతరువాత ఆయన కాంగ్రెసుపార్టీకి బద్ధశత్రువుగా మారారు. వారి స్వర్గారోహణము వ్యక్తిగత నష్టముగా భావిస్తున్నాను. వారి అనుచరులందరికి సానుభూతి తెలుపుతున్నాను" అని ఆ ప్రకటనలో శ్రీ రంగా తెలియజేశారు.

వివాహము

మద్రాసు అక్టోబర్ 31: ఆంధ్రపత్రిక కంపోజిటర్ శ్రీ వమ్మి భవకోటి శెట్టి కుమారుడు చి॥ గోవిందస్వామికి, శ్రీ కొండం శేషాచలపతిశెట్టి కుమార్తె చి॥ సౌ॥ కోటి అమ్మకు ఈనెల 30 వ తేదీన తిరువత్తియూరులో వివాహం జరిగింది.

ఆరబ్ రిపబ్లిక్‌పై భారత్ గెలుపు

కైరో, అక్టోబర్ 30: నేడిక్కడ పోటీ పోటీలో భారత్ సంయుక్త ఆరబ్ రిపబ్లిక్‌ను 4-0 గోలులతో ఓడించింది.

విరామసమయానికి భారతీయులు 1-0 గోలుతో ఆధిక్యతనహించి వున్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, నవంబరు 2

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ. 6-30 మంగళప్రభాతం, కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి-రిలే) 7-30 బృందగానం. భక్తిగీతాలు 7-45 దేశభక్తి గీత్ 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 రేడియో కళాశాల 1-30 లలిత సంగీతము: 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసారసమాప్తి. 3-30 బాలానందం పిల్లల కార్యక్రమము:

సా. 6-30 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 ఉర్దూలో కార్యక్రమము 7-15 ఖ్యామీగీత్ 7-25 శ్రోతల ఉత్తరాలకు 7-30 బి వలె 7-40 చిత్రసీమ 8-00(హిందీ) ప్రసంగం 8-10 బి వలె 3-30 (ఢిల్లీనుండి రిలే) 8-50 పరిచయ పత్రం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11-05 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(252.1 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

[హైదరాబాద్ మాత్రమే]

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 12-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసారసమాప్తి.

3-30 ఎ వలె 4-00 ప్రసార సమాప్తి

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగం (విజయవాడ నుండిరిలే) 7-40 ఎ వలె 8-00 ఆకాశవాణి వాద్యగోష్ఠి: స్వాతిరుణాల్ కృతులు 8-30 ఎ వలె 9-15 భారతదేశం చైనాభాతం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వలె 11-05 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-35 ప్రసార సుప్రభాతం 6-45 భక్తిరంజని శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం 6-55 మాత్రి ముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందం 8-15 దేశభక్తి గీతాలు 8-30 ఝుమ్మనీ పొందరరాజన్ 9-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 రేడియో కళాశాల (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 భారతదేశం చైనాభాతం 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన, పిల్లలకార్యక్రమం 3-00 ప్రసార సమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల స్త్రీల కార్యక్రమం 7-15 ఆస్పృశ్యతా నివారణ ప్రసంగం, గోపరాజు రామచంద్రరావు 7-40 గానమధ 8-00 కల్పలత శ్రోతలుకోరిన పాటలు 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-50 విరామ సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం చైనాభాతం 9-25 వల్లెపాట 9-30 (ఢిల్లీనుండి రిలే) 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీటరు)

ఉ. 6-45 మంగళగానం 6-50 తుది ప్రొడల్‌గలో 7-00 అరుణాచ్చాక్కు మత్రగంథ పఠనం 7-05 ఏమోలిన్: నీయ విద్యాంసులు 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 బి. శీలావతి 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ. 1-00 కదంబం 1-30 గాన మంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త. వా. 2-10 వాద్యగోష్ఠి 2-25 ఎస్. భవాని 3-00 ప్రసార సమాప్తి.

సా. 5-30 చిత్తూర్ జి. వెంకటేశన్: వీణువు 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 మహారాజపురం సంతానం 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-50 వీణ గోటువాద్యం నిలయ: ద్వాంసులు 9-00 చిత్రగానం 9-30 (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

మద్రాస్ (బి)

(211.3 మీ. 60.98 మీ.)

ఉ. 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 ఎ వలె 7-15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమము 7-30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

(211.3 మీ. 41.90 మీ.)

మ. 1-00 ఎ వలె 1-40 గీతమంజరి 2-00 ప్రసారసమాప్తి. 3-30 ముత్తు కుమారియల్ 4-20 ఆంగ్ల కార్యక్రమం 5-00 ప్రసార సమాప్తి.

(121.3 మీ. 60.98 మీ.)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 చిత్తూర్ జి. వెంకటేశన్: వీణువు 7-15 సంగీత మాల 7-30 ఎస్ నిత్య తమిళ (స్వర) 8-30 శీలావతి 8-55 నేటి ముఖ్యాంశం 9-15 భారతదేశము చైనాభాతము 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 పాశ్చాత్య సంగీతం 11-05 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాల జీర్ణోద్ధరణ అవ్యవస్థ

జిజ్ఞాసువు

ఆంధ్రదేశములో మన దేవాలయాలు మన పూర్వీకుల కళలకు ఆటపట్టుగా నిలుస్తున్నాయి. ఒక దేవాలయంగానో వాటి శైలి మనము తెలుసుకుంటాము. పురాణము నాన పదులతో ప్రముఖులు ప్రతిష్ఠించారు అని గానాలు పైకి వస్తున్నాయి. ఈ దేవాలయం ఒక ఉద్దరణకు ఒక విద్యమం ప్రజలు పెట్టినది. అడిగినదే తడవుగా ప్రజలు దేవాలయాలకోర్కెలు తీరినిగా [illegible] ఇస్తుడము మొదలుపెట్టారు. స్వప్న [illegible] రావడములో ఈ ఉద్యమమునకు ఊపిరి అనరా వచ్చింది. అలాగే ఈ మూలాలు అనుకు మొత్తాలు మన లాగు శాస్త్రాలు కట్టుగంగా పరిశీలించకే ఒక శాస్త్రాల్లో సిద్ధాంతుల్ల కండిపుల, ప్రవీణుల సలహా సమసరించి ఒక పద్ధతి ప్రకారము జరుగు అవుతున్నాయా అనే సంగతి రాష్ట్రపతిగారు ఉత్సవము జరుపుకుంటున్నప్పుడు ఆలోచించి అత్యంత పరిశీలన చేసుకోవాలి. ఇది కొందరు వ్యక్తుల లక్ష్యాలు వల్ల జరుగుతున్నది కొద్దిమంది వ్యక్తుల ఇష్టాయిష్టాలబట్టి జరుగుతోంది. గాని ప్రజల సలహా సమసరించి జరగడము ల

ఎరువుల ఉత్పత్తివేగం హెచ్చింపు; ధరలతగ్గింపు

సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి: విదేశీసహాయం లేకుండా కొత్త ఫ్యాక్టరీల స్థాపనకు నిశ్చయం

న్యూఢిల్లీ, అక్టోబరు 30: ఎరువుల ఉత్పత్తి వేగాన్ని ఇప్పటికన్నా బాగా పెంచాలని, ఎరువులు, రసాయనిక వస్తువుల ధరలను ప్రపంచ మార్కెట్టు ధరలకు తీసుకురావాలని ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంనేడు విజ్ఞప్తిచేశారు.

ఇనార్గానిక్ కెమికల్ పరిశ్రమల అభివృద్ధి సంఘ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ వారు ఇకముందు భారతీయుల సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని దేశంలో ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని వారు తెల్పారు.

ఈ ఉద్దేశ్యంతో భారతప్రభుత్వం కొత్త ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పటానికి సమాయత్తం కావలసిందిగా భారత ఎరువుల సంస్థ ఛేర్మన్ తిరువాన్కూరు ఎరువులు, రసాయనిక వస్తువుల సంస్థకు గూడా ఆదేశమిచ్చింది.

ఆహారోత్పత్తిని పెంచవలసిన అవసరం ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వం యిటీవల ఎరువులను అధికంగా దిగుమతి చేసుకోవటానికి అనుమతి నిచ్చిందని శ్రీ సుబ్రహ్మణ్యం తెల్పారు. నత్రజని ఎరువుల ఉత్పత్తి విషయంలో ప్రభుత్వం 10 లక్షల టన్నులకు పైగా ఉత్పత్తి చేయటానికి పైసెన్సులిచ్చిందని కాని ప్రస్తుతం 3.8 లక్షల టన్నులను మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని తృతీయ ప్రణాళికాంతానికి అది 6.4 లక్షల టన్నులు కాగలదని వారు చెప్పారు.

ప్రయివేటు రంగంలో మొత్తం 7 ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పుతున్నారు. వాటిలో కొత్తగూడెం, విశాఖపట్నం, గుజరాత్ ప్రాజెక్టులు మాత్రం కొంత అభివృద్ధిని జరిపాయని వారు తెల్పారు.

చతుర్థ ప్రణాళికలో ఎరువుల ఉత్పత్తి లక్ష్యాలను 25 లక్షల టన్నులుగా నిర్ణయించటానికి తాత్కాలికంగా ఉద్దేశించబడిందని మంత్రి చెప్పారు. ఎరువులసంస్థ ప్రస్తుతం ఉన్న కొన్నిఫ్యాక్టరీలను విస్తరించే సమస్యను ఆలోచిస్తున్నదని వారు వెల్లడించారు. సల్ఫ్యూరిక్ యాసిడ్ విషయంలో తృతీయ ప్రణాళికాంతానికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించగలమని వారు చెప్పారు. సోడయాష్ విషయంలో మరొకటి లేక రెండు ఫ్యాక్టరీలను నెలకొల్పటానికి చర్యలు తీసుకొనవలసి యున్నదన్నారు.

నేపాల్ మంత్రిమండలి అధ్యక్షులు డాక్టర్ తులసిగిరి నతీనమేతంగా అక్టోబరు 28 న ఢిల్లీకి రాగానే విమానాశ్రయంలో భారత దౌత్య సంబంధాల అధికారి శ్రీ ఎస్. కె. బెనర్జీ (నవ్వుతున్నవారు) స్వాగతం చెప్పారు. ఢిల్లీలో నేపాల్ రాయబారి శ్రీ యదునాథ ఖన్నాల్ కూడా వారిప్రక్కన వున్నారు.

మద్రాసు రాష్ట్రములో కృత్రిమ నూలు పరిశ్రమ

స్థాపనకు ప్రభుత్వ యోచన: మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ వెల్లడి

మద్రాసు నూలు వ్యాపారుల సంఘం రజతోత్సవాలు

మద్రాసు, అక్టోబరు 31: మద్రాసు రాష్ట్రములో టెరిలిన్, డ్రాన్ లాంటి కృత్రిమనూలును ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వము 'పోలియెస్టర్ ఫైబర్' (నార) పరిశ్రమను ఏర్పాటుచేయదలచింది. ప్రతి స్థానే పోలియెస్టర్ ఉపయోగించడంపైనే నూలుపరిశ్రమ భవిష్యదభివృద్ధి జరుగుతుంది అని మద్రాసు పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ చెప్పారు.

నిన్న ఇక్కడ మెమోరియల్ హాలులో జరిగిన మద్రాసు నూలువ్యాపారుల సంఘం రజతోత్సవాలకు అధ్యక్షత వహించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి శ్రీ వెంకట్రామన్ ఇంకా యిలా అన్నారు: "ప్రతిక్షణ బదులుగా కృత్రిమంగా తయారుచేసేనారే 'పోలియెస్టర్ ఫైబర్'. ఈజిప్టు ప్రత్తినుండి తీసే ఎక్కువ నంబరు నూలుకు గిరాకీ పెరుగుతున్నది. ఈ ఎక్కువ నంబరునూలు అవసరాన్ని తీర్చడములో ఈ కృత్రిమనూలు తోడ్పడుతుంది.

నూలు పంపిణీ సంఘాలు చాలా వున్నవి. కాని నూలు వుత్పత్తిచేసే ఫ్యాక్టరీలు (యూనిట్లు) చాలా తక్కువ. నూలు వుత్పత్తి, పంపిణీలను సమంగా వుండేట్లు చూడవలసిన సమయము వచ్చింది.

నూలు పంపిణీ వ్యాపారము క్లిష్టపరిస్థితి వెదుర్కొంటున్న దనడాన్ని నేను అంగీకరించను. లెక్కలుచూస్తే ఈ ఫిర్యాదు సమర్థనీయంగాలేదు.

మిల్లులవారు స్వచ్ఛందంగా నూలునమంపిణీ చేసేపద్ధతి అంత సంతోషకరమైనది కాదు. అయినప్పటికీ కంట్రోలు పద్ధతి కంటే మంచిదే. నూలుకొరత దృష్ట్యా కూడా స్వచ్ఛందంగా నూలు పంపిణీచేసే పద్ధతిని అమలుపరించడము అవసరము.

నూలు వ్యాపారుల శ్రేయస్సుకు పని కలుగకుండా ప్రభుత్వము దృష్టిపెడుతుంది."

అంతకుముందు ప్రారంభోపన్యాసము నూలు వ్యాపారుల సంఘాధ్యక్షుడు శ్రీ అంబలాల్ డి. పటేల్ స్వాగతం చెబుతూ, నూలు పంపిణీ విషయంలో నూలు వ్యాపారుల ప్రమేయాన్ని లేకుండాచేస్తూ, మిల్లులకు నేత వారికి మధ్య సరాసరి సంబంధాన్ని ఏర్పాటు చేసే విధానాన్ని కేంద్రప్రభుత్వము స్వీకరించినదనీ, తత్ఫలితంగా దేశమంతటా నూలు వ్యాపారులలో ఆందోళన బయలుదేరిందనీ అన్నారు:

ఆయన ఇంకా యిలాఅన్నారు: ఈ ప్రతిపాదనలు అన్యాయమైనవి. నూలుపంపిణీ విషయంలో సంప్రదాయంగా వస్తున్న వ్యాపార మార్గాన్ని వుండనివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. చేసేపరిశ్రమకు సహాయాన్నిసమకూర్చే విషయములో ప్రభుత్వవిధానము ఏమైనప్పటికీ, దేశవ్యాప్తంగా నూలువ్యాపార సంస్థలు మూసివేయబడటమువల్ల ప్రభుత్వ ధనాగారానికి కలిగేనష్టము, నిర్వహణే నిరుద్యోగ సమస్యలను గూర్చి ప్రభుత్వము బాగా ఆలోచించాలి.

కేంద్రప్రభుత్వ సలహామేరకు మిల్లులవారు స్వచ్ఛందంగా నూలుధరలను నిర్ణయించే పద్ధతిని అవలంబిస్తున్నారు. ఫలితంగా సహకార సంఘాలకు, నిర్ణయించబడిన చౌకధరలకు నూలు లభ్యమవుతున్నది. గానీ ఆ ధరకు నూలువ్యాపారస్థులకు నూలు లభించడము లేదు. ఫలితంగా నూలువ్యాపారులు చేనేత వారితో చేసే చిల్లర వ్యాపారానికి దెబ్బ తగులుతున్నది. అంతేగాకుండా ఉత్పత్తి ఖర్చుకు సంబంధములేకుండా నూలుధరలను మిల్లులవారు నిర్ణయిస్తున్నారనే భావము కూడా వ్యాపారులలో నిర్వదినది. టారిఫ్ కమీషన్ సిఫార్సు ప్రకారము, శాస్త్రీయ ప్రాతిపదికపై నూలుధరలను ప్రభుత్వమే నిర్ణయిస్తే ఫిర్యాదులకు అంత అస్కారముండదు."

నూలువ్యాపారుల సంఘం రజతోత్సవాలకు డా. రాజా సర్ ఎం. ఎ. ముత్తయ్య చెట్టియార్ ప్రారంభోత్సవంచేస్తూ, నూలు వ్యాపారులు తమ ఇబ్బందులను ప్రభుత్వానికి విన్నవించుకొనవలసిన వ్యాపారములో సవరింపులు కావాలరన్నారు. అంతర్జాతీయ ప్రత్యామ్నాయాన్ని చేనేత వాణిజ్యానికి, అన్ని విధాల మద్దతునివ్వాలని శ్రీ చెట్టియార్ అన్నారు.

దక్షిణభారత్ మిల్లు యజమానుల సంఘాధ్యక్షులు శ్రీ డి. సి. కొఠారీ, నూలు వ్యాపారులసంఘం మాజీ అధ్యక్షుల చిత్రపటాలను ఆవిష్కరించారు. నూలు ఉత్పత్తి ఖర్చులో పొంతనలేకుండా మిల్లుయజమానులు నూలు ధరలను నిర్ణయిస్తున్నారనటంతో తాను ఏకీభవించబాలనంటూ, ఎక్కువ నంబరు నూలును తగినంత చేనేతవారికి లభించచేసే విషయాన్ని మిల్లు యజమానులసంఘం పరిశీలిస్తున్నదని శ్రీ కొఠారీ అన్నారు.

సంఘం సంయుక్తకార్యదర్శి శ్రీ ఎస్. మోతీలాల్ సందేశాలను చదివారు. ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. పాన్నంబలంపోళ్లే నూలువ్యాపారుల సంఘ చరిత్రను చదివి వినిపించారు.

సంఘం రజతోత్సవాల సందర్భంగా ఆచ్చు వేయించిన 'ప్రత్యేక సంచిక' (సావనీర్) ను శ్రీ పి. సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నూలు వ్యాపారానికి దక్షిణాదిన మద్రాసు కేంద్రమనీ; ఇంకా ఎక్కువమంది పారిశ్రామికులు ఈ సంఘంలో చేరుతారని ఆశిస్తున్నానని శ్రీ సూర్యనారాయణ అన్నారు.

50 శాతంమంది చేనేతవారు సహకార సంఘాలలో లేరని, నూలు పంపిణీ విషయంలో ఈ విషయాన్ని పరిగణించాలని శ్రీ సూర్యనారాయణ అన్నారు.

నూలు స్టాకర్లకు శ్రీ యస్. కె. సుందరరామయ్యర్ మెరిట్ సర్టిఫికేట్లను ప్రదానము చేశారు కార్యదర్శి శ్రీ డి. కాంతిలాల్ డి. ధన్యవాదాలు సమర్పించారు. అనంతరము విందు జరిగింది.

1963-64 సంవత్సరానికి మద్రాసు నూలు వ్యాపారుల సంఘానికి క్రింది వారితో మాతన కార్యవర్గము ఎన్నుకోబడినది.

శ్రీయుతులు అంబలాల్ డి. పటేల్ (అధ్యక్షుడు), జయంతిలాల్ జె. షాహ్, ఎల్.ఎం. పార్థసారథిపిళ్లై (ఉపాధ్యక్షులు), కాంతిలాల్ డి. షా (సౌరవ కార్యదర్శికి), ఎస్. మోతీలాల్ (గౌ. న. కా) టి. ఎల్. నాగస్వామి (కోశాధికారి), వై. జగన్నాథన్, వి. సుబ్బరాజ్ టి. పార్థసారథి, ఆర్. ఎల్. దేవదాస్, వి. నాథమునీ, లాల్జీ జె. అషర్, ఎల్. ఎ అబ్దుల్ సుబ్బన్, ఎం. టి. సుబ్రహ్మణ్యం, కె. వి. జ్యోతి, ఆర్. వై. శింగర మొదలియార్, ప్రేమ్ చంద్ ఎం. షా (సభ్యులు).

ఆదోనిలో కొట్లాట

హైదరాబాద్, అక్టోబరు 30: కర్నూలు జిల్లా ఆదోనిలో సోమవారంనాడు ఇరు పక్షాల మధ్య కొట్లాటలో ఒకరు హత్యచేయబడినట్లు, మరొకరు గాయపడినట్లు ఇక్కడ పోలీసు కార్యాలయానికి వర్తమానము చేరింది.

రద్దోర్ గ్రామానికి చెందిన నారాయణ అనేవాడు, సుమారు 11 మంది కౌలాశము నకు మూడుమైళ్ల దూరములో ఒకచోట నిదోని గోవిందుని చంపి మరొకని గాయపరచినట్లు తెలుస్తున్నది.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంధే రఘురామ గుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు:

కడప, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, భీమవరం, రాజమండ్రి, విశాఖ, బరంపురం, హనుమకొండ, హైదరాబాదు, రాయచూరు, ఆదవాని, బళ్లారి, అనంతపురం, బెంగుళూరు, మైసూరు.

5-11-63 మంగళవారం ఉ॥ 8గం. నుండి సా॥ 4 గం. వరకు
ఆడిటర్ బంగళా ప్రక్కన, ఉడ్లాండు హోటలులో, 1/23, స్టేషన్‌రోడ్, కడప

6-11-63 బుధవారం ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం, వరకు
డాక్టర్ ఆర్. గోపీనాథ్‌గారి యింటిలో, 28, గంగూండ్ల మండపం వీధి, మార్కెట్ ఎదురుగ—తిరుపతి

7-11-63 గురువారం పగలు 1గం. నుండి, 8-11-63 శుక్రవారం పగలు 11 గం. వరకు
హోటల్ అన్నపూర్ణ, బృందావనం, నెల్లూరు

9-11-63 శనివారం ఉ॥ 8 గం. నుండి 10-11-63 ఆదివారం పగలు 12 గం. వరకు
రూం. నెం. 8, మాడర్న్ హిందూ హోటల్, పార్కురోడ్డు, కాన్వెంటు వీధి, విజయవాడ-1

11-11-63 సోమవారం పగ॥ 1 గం. నుండి సా॥ 5 గం. వరకు
కమలా విలాస్, భీమవరం

13-11-63 బుధవారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
విజయలాడ్జి, జండపంజా వీధి, రాజమండ్రి

14-11-63 గురువారం పగ॥ 2 గం. నుండి సా॥ 6 గం. వరకు
కనకదుర్గా విలాస్, లాడ్జింగ్ & బోర్డింగ్, డాబా గార్డెన్సు, విశాఖ-4

15-11-63 శుక్రవారం పగ॥ 1 గం. నుండి సా॥ 5 గం. వరకు
జి. వి. వి. శెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ వద్ద, బరంపురం

17-11-63 ఆదివారం ఉ॥ 10 గం. నుండి సా॥ 5 గం. వరకు
యూనిక్ లాడ్జింగ్, బస్ స్టాండులో, హనుమకొండ

18-11-63 సోమవారం పగ॥ 2 గం. నుండి 19-11-63 మంగళవారం పగలు 12 గం. వరకు
రూం నెం. 17, శంకర్ షేర్ హోటల్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ చమన్ దగ్గర హైదరాబాదు

21-11-63 గురువారం ఉ॥ 9 గం. నుండి పగలు 3 గం. వరకు
ప్రజా లాడ్జి, రతి ఏనుగు ఎదురుగ, నయాబజారు, రాయచూరు

22-11-63 శుక్రవారం ఉ॥ 9 గం. నుండి సా॥ 6 గం. వరకు
కీర్తా కేఫ్ లాడ్జింగ్, ఆదవాని

23-11-63 శనివారం పగ॥ 1 గం. నుండి సా॥ 6 గం. వరకు
రూం నెం. 14, గార్డెన్ హోటల్, ఆదవాని బస్ స్టాండ్‌వద్ద, బళ్లారి-2

24-11-63 ఆదివారం పగ॥ 1 గం. నుండి సా॥ 6 గం. వరకు
శాంతినివాస్ రిక్రియేటింగ్ రూమ్సు, అనంతపురం

26-11-63 మంగళవారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
రూంనెం.27, తాజ్ మహల్ హోటల్, గాంధీనగర్. ఫోన్ నెం.2422. బెంగ్లూరు-9.

28-11-63 గురువారం ఉ॥ 9 గం. నుండి సా॥ 5 గం. వరకు
రూం నెం. 2, ఇంద్రభవన్, ధన్వంతరి రోడ్. ఫోన్ నెం. 590. మైసూరు

బొల్లి, మేహమచ్చలు, మేహపాడలు, మేహగ్రంధులు, పక్షవాయువు, బోదలు, నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెర వ్యాధి), సుఖ వ్యాధులు, పరిణామశూలలు (కడుపు నొప్పులు), పన్నుపాటి వారు లాగుటకు. సమస్త మొండి వ్యాధులకు సలహాలు. ఔషధములు ఇవ్వబడును. కేటలాగు కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే నష్టయి చేయబడదు. ఔషధముకై పూర్తి పైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిష్టరు చేసికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రూ 5/-

పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక:— ఔషధములు తీసికొనగోరువారు, డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు అర్థరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసికోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ యివ్వబడవు.

ఫోన్ నెం: 22.
టెలిగ్రామ్స్: 'లెప్సిన్' (LEPSIN)
మార్కాపురం పోస్టు
కర్నూలు జిల్లా. (ఏ. పి.)

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రొడక్ట్స్,
పి. బి. నెం.: 26.

SUVARNA

పండుగకు పసందైన విందు
పండుగకు పసందైన విందు

సరికొత్తగా వచ్చినవి

* కాటన్ టెరిలిన్ సూటింగులు * అంటీక్రీస్ ప్రింటెడ్ పూర్తి వాయిల్ చీరలు
* అసమ చీరలు * ప్రింటెడ్ పారాచూట్ లాన్ * వాష్ & వేర్ ప్రింటెడ్ డ్రెస్ ఉదుపులు
సరికొత్త నమూనాల్లో
* ముడి ప్రత్తి చీరలు

దీపావళికై, నవంబరు 3, 10 ఆదివారాలలో కూడా షాపు తెరచివుండును

cali—cloth కాలికోట్ ఫూన్ బిల్డింగ్స్, 175/1 మౌంట్ రోడ్ మద్రాస్-2

కుటుంబ నియంత్రణ ముపై

చారుచిత్రములు, వర్ణచిత్రములు, వ్యంగ్యచిత్రాలకు

అఖిల భారత పోటీ

ఈ పోటీ వృత్తిరీత్యా చిత్రకారులైనవారికి, ఎడ్వర్ టైజింగ్ సంస్థలకు, చిత్రకళను అభ్యసించే విద్యార్థులకు వర్తిస్తుంది

కుటుంబ నియంత్రణముపై విద్యావిషయిక ప్రచారప్రాముఖ్యత (ఏ) ఛాయాచిత్రాలు, (బి) వర్ణచిత్రాలను (నీటిరంగులు మరియు తైలవర్ణములు) మరియు (సి) వ్యంగ్యచిత్రాలను పంపవలసినదిగా భారతప్రభుత్వపు ఆరోగ్యమంత్రిత్వశాఖ తరఫున డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ వారు కోరుచున్నది.

కుటుంబ నియంత్రణ పథకాలు, భారతీయ జీవనపరిస్థితులకు తగినవి అయి, సన్నిహిత్వ, ముఖచిత్రపు సమూనాలు, కరపత్రములు మరియు స్లైడ్స్‌గా తయారు చేయడానికి అనువైనవిగా వుండవలెను. ఈ క్రింది సాంఘికలక్ష్య సాధనకై కుటుంబ నియంత్రణావశ్యకతను ప్రజలలో వ్యాప్తిచేయుటకై అవి ఎంతవరకు తోడ్పడగలవనే దృక్పథములో వాటి అర్హత నిర్ణయించబడగలదు:

కుటుంబ నియంత్రణను సామాజికముగా రూపొందించబడిన కార్యక్రమము
కుటుంబ నియంత్రణ కార్యక్రమము ప్రజల కార్యక్రమము
కుటుంబ నియంత్రణము ప్రజలకొరకు ప్రజలచేత రూపొందించబడిన ప్రజా కార్యక్రమము
చిన్న కుటుంబాలనే ప్రజలు కోరుకొంటారు
ఇతోధికమైన వంటలకు నిర్లక్షవధకాన్ని అనుసరించినట్లే
ఆరోగ్యవంతమైన కుటుంబాలకు కూడా ఒక నిర్లక్షవధకాన్ని అనుసరించితీరాలి
నిర్లక్ష ప్రణాళికద్వారా మంచివంటలను, మంచికుటుంబాలను సృష్టించుకోవచ్చు
పంచాయితీలు గ్రామవాసుల పిల్లల భవిష్యత్తుకై ప్రణాళికలను రూపొందిస్తాయి
చిన్న కుటుంబాలకై నిర్లక్షవధకాన్ని అనుసరించడానికి పంచాయితీలు గ్రామస్థులకు తోడ్పడతాయి.
ముఖ సంతోషాలకు మూలమైన చిన్న కుటుంబాల సృష్టికి పంచాయితీలు పథకాలను తయారు చేస్తాయి.
మనం, మన పిల్లలకు కోరుకొనేది విద్య, ఆరోగ్యం.
కుటుంబ నియంత్రణాన్ని అనుసరించడానికి కుటుంబ సంక్షేమ చికిత్సాలయాలు మీకు తోడ్పడతాయి.
కుటుంబం చిన్నదైనకొలదీ ప్రతిఒక్కరికీ అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి.
కుటుంబం పెద్దదైనకొలదీ ప్రతిఒక్కరికీ లభించే భూమి తక్కువౌతుంది.
కుటుంబం పెద్దదైనకొలదీ ప్రతిఒక్కరికీ లభించే ఆహారం తక్కువౌతుంది.
ఎంతమంది పిల్లలకు మీరు ఉన్నత విద్యాసౌకర్యాలను కలిగించగలరు?

ప్రతివర్గానికీ లభించే బహుమతులు

1-వ బహుమతి	రూ. 1,500
2-వ బహుమతి	రూ. 1,000
3-వ బహుమతి	రూ. 500

పైన పేర్కొనబడిన (ఏ), (బి) మరియు (సి) అనే మూడువర్గాలలోను ప్రతివర్గములోను అత్యుత్తమమైనవిగా నిర్ణయించబడిన మూడు ఎంట్రీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతు లీయబడును.

బహుమతి నిర్ణాయక సంఘపు నిర్ణయము మాత్రమే తుదినిర్ణయ మౌతుంది, బహుమతి పొందిన ఎంట్రీలు భారతప్రభుత్వపు ఆస్తి అవుతాయి.

ప్రతిచిత్రాన్ని తగు విధముగా మౌంట్‌చేసి, ప్యాక్‌చేయవలెను. వీటిలో ఏఒక్కటి పోయినా, పాడైనా ఆ బాధ్యత భారతప్రభుత్వానిది కానేరదు.

ఎంట్రీల పైజు ఈ క్రిందివిధముగా వుండాలి:—

(ఏ) ఛాయాచిత్రాలు: 10" × 12" తిరిగి అచ్చువేయడానికి అనువైన గ్లాసీ ప్రింట్స్.
(బి) వర్ణచిత్రాలు: 20" × 30".
(సి) వ్యంగ్యచిత్రాలు: విడిగా అయినట్లయితే 20" × 30"; ఒక విషయముపై వరుసగా వేయబడినవైతే అడ్డముగా 5" × 20" పరిమాణముగల ముక్కలపై వుండవలెను.

ప్రతి ఎంట్రీతోను పోటీదారుని పేరు, చిరునామాతోసహా ఆ చిత్రముయొక్క పేరు లేక నినాదము, దానివెల పెన్సిలుచేసిన 4" × 6" లెట్టరు కార్డును పంపించాలి. వాటిని పంపించే కవరుపైన "కుటుంబ నియంత్రణముపై అఖిలభారత పోటీ" అని వ్రాసి, అది ఏ విభాగానికి/వర్గానికి — ఉదా: కుటుంబ నియంత్రణముపై అఖిల భారత పోటీ: ఛాయాచిత్రములు — చెందినదో కూడా వ్రాయాలి.

చిత్రకళను అభ్యసించే విద్యార్థులకు, ఎడ్వర్ టైజింగ్ సంస్థలకు విడి విడిగా పోటీ జరుపబడుతుంది.

వృత్తిరీత్యా చిత్రకారులైనవారు తమ ఎంట్రీలను పేరుగా డైరెక్టర్, ఫామిలీ ప్లానింగ్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అనే చిరునామాకి పంపించాలి. చిత్రకళలు అభ్యసించే విద్యార్థులకు ఈ పోటీ వారి వారి పాఠశాలలే జరుపబడి, ఆ పాఠశాల అధికారులే అత్యుత్తమమైనవిగా ఎన్నుకొనబడిన చిత్రాలు ఔత్సాహిక చిత్రకారులకు ఏర్పాటుచేయబడిన అఖిల భారత బహుమతికై డైరెక్టరేట్‌కి పంపబడతాయి.

ఎంట్రీలు చేరవలసిన ఆఖరు తేదీ: 1963 డిసెంబరు 15.

ఎంట్రీలను ఈ క్రింది చిరునామాకు పంపాలి:

ది డైరెక్టర్, ఫామిలీ ప్లానింగ్,
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, న్యూఢిల్లీ.

DA 63/322

విద్యుచ్ఛక్తిపై సర్‌ఛార్జి

ఇళ్లవాడకం మినహాయింపు

మద్రాస్, అక్టోబర్ 30: వుత్పత్తి, నిర్వహణఖర్చులు పెరిగినందున రాష్ట్రంలో ప్రస్తుతము అమల్లోవున్న విద్యుచ్ఛక్తి రేట్లపై సర్‌ఛార్జి విధించాలని మద్రాసు ప్రభుత్వమువారు నిశ్చయించారు. 5 నుంచి 20% వరకువున్న ఈ సర్‌ఛార్జి ఇళ్లవాడకమునకు వర్తించదు. అయితే, రాష్ట్ర ఎలెక్ట్రిసిటీబోర్డుకింద ప్రత్యక్షముగాగాని లేక లైసెన్సీలద్వారాగాని విద్యుత్‌ను పొందే ఇతర వాడకముదార్లకు ఈసర్‌ఛార్జీ వర్తిస్తుంది. ఈ సర్‌ఛార్జి అక్టోబర్ 31 లేదా తరువాత మీటరు రీడింగ్ తీసినప్పటినుండి అమల్లోకి వస్తుంది.

సర్‌ఛార్జి విధింపుతోపాటు నవంబర్ 1 నుండి వ్యవసాయమునకు సప్లయి చేసే విద్యుచ్ఛక్తిపై విధించే స్పెషల్ మినిమం గ్యారంటీ మొత్తమును రద్దుచేయాలనికూడా ప్రభుత్వమువారు నిశ్చయించారు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రేట్లను మార్చి నాలుగు సంవత్సరాలు అయింది.

సర్‌ఛార్జి రేట్లు ఇలా వున్నాయి: బోర్డుద్వారా సప్లయి అయ్యే (1) హెచ్. టి. సప్లయికి (మద్రాస్ ధర్మల్ పీరియాలో ఇంధన సర్‌ఛార్జికి లోనైనదిమాండు ప్రతిపదికను చేసే సప్లయిమినహా) 20% (2) ఇంధన సర్‌ఛార్జి వున్నచోట మద్రాస్ ధర్మలు ప్రాంతములో 5% (ఇంధన సర్‌ఛార్జి చేసుకుండా) (3) డిమాండు ప్రతిపదికపై హెచ్. టి. సప్లయికి 10% (ఇంధన సర్‌ఛార్జి చేసుకుండా) (4) యల్. టి. సప్లయికి 15%.

లైసెన్సీద్వారా సప్లయికి: (1) హెచ్. టి. సప్లయికి 20% (2) యల్. టి. సప్లయికి 15%.

పూంచ్‌కు నీరు తీసుకొని వెళ్లే కాల్వకు గండ్లు

పాకిస్తానీలే కారకులని పాక్ సేనాని ఒప్పుదల: కాల్వలుకూడా జరిగినట్లు. వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 30: పూంచ్ పవర్ హౌస్ నీటి కాల్వకు గండ్లు పడడానికి బాధ్యులు పాకిస్తానీలేనని పూంచ్ విభాగం పాకిస్తానీ సేనాని ఐక్యరాజ్యసమితి పరిశీలకులవద్ద ఒప్పుకొన్నట్లు నేడిక్కడికు విశ్వసనీయమైన వార్తలు అందినవి.

పూంచ్ కాల్వనుంచి నీరు మళ్ళించేందుకు ఆనకట్టు నిర్మించడంలోకూడా బాధ్యత పాకిస్తానులపై కలదని అయన ఒప్పుకొన్నట్లు తెలియవచ్చింది.

పాకిస్తానీ విద్రోహకర చర్యలు జమ్మూ కాశ్మీర్ అధికారులనుంచి ఫిర్యాదులు రాగా పాకిస్తానీలు మళ్ళింపు ఆనకట్టు నిర్మించిన ప్రదేశానికి సమితి పరిశీలకులు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

కాల్వ గండ్లకు, ఆనకట్టు నిర్మాణానికి బాధ్యులు పాకిస్తానీ అధ్యక్షుడి పాకిస్తానీ సేనాని ఒప్పుకొంటూ పాలకుకు ఈ దోషం అంటకట్టినట్లు పాకిస్తానీ సేనాని సమితి పరిశీలకులతో ముచ్చటించినప్పుడు తదుపరి ఉత్తరువులను రావల్పిండినుంచి కోరగలనని చెప్పినారట.

ఈలోగా భారత ప్రభుత్వానికి కాల్వ "ఎండిపోడం"పై ప్రాథమిక నివేదిక అందింది. ఇంకా పరిశీలిస్తున్నారని, ఇంకా దర్యాప్తులు సాగుతున్నవని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

అక్టోబర్ 22 వ తేదీన పాకిస్తానీలు యుద్ధ విరమణ శ్రేణిదాటి భారత్ వైపునకు వచ్చి దాదాపు అరమైలు పొడవున కాల్వకు గండ్లు పెట్టినవని విశ్వసనీయమైన వార్తలు అందినవి. మర్నాడు వేరొకచోటకూడా అటువంటి దుశ్చర్య సాగించారు.

అక్టోబర్ 24 వ తేదీన జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వపు కాల్వమరమ్మత్తు నిపుణులు మొదటి గండ్లను పూడ్చడానికి వెళ్ళప్రయత్నించారు కాని పాకిస్తాన్‌వైపునుంచి అదేవనిగా కాల్పులు జరిగినందున వారాప్రదేశం చేరుకోలేకపోయారు.

మర్నాడు పాకిస్తానీలు బెహోర్‌నదినుంచి కాల్వనీరు తీసుకొనే ప్రదేశంలో ఆనకట్టు కట్టారు. కాల్వలోకి వచ్చేనీటిని మళ్ళించడమే వారి ఉద్దేశమై వున్నది.

అక్టోబర్ 26 వ తేదీన సమితి పరిశీలకులకు ఈ విషయమై ఫిర్యాదు చెయ్యబడింది. పాకిస్తానీలు ఆనకట్టు నిర్మించిన ప్రదేశాన్ని సమితి పరిశీలకులు చేరగలిగారు. అప్పటి పాకిస్తానీ సేనానితో వారు ముచ్చటించారు కూడా.

పాకిస్తానీ విద్రోహకర చర్యేమూంగా పూంచ్ పవర్‌హౌస్ పని నిలిచిపోయింది. విద్యుచ్ఛక్తి సప్లయిలేక పూంచ్‌పట్టణం చీకటి పట్టణం చీకటిమయమై పోయింది.

ఇండొనీసియా కార్మిక సంఘాల ఆహ్వానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: ఇండొనీసియా కార్మికసంఘాల సమాఖ్యల సమిష్టి కార్యాలయం ఈనెల 27 వ తేదీనుంచి వచ్చే నెల 2 వ తేదీవరకూ జకార్తాలో ఏర్పాటు చేసిన ఆఫ్రికా—ఆసియా కార్మికసంఘాల మహాసభలో పాల్గొనడానికి అఖిలభారత కార్మిక సంఘాల కాంగ్రెసు నిరాకరించింది.

"ఇండొనీసియానుంచి ఇప్పుడు వచ్చిన ఈ ప్రతిపాదన ఆఫ్రికా—ఆసియా రాజ్యాంగసమైక్యతకు ఏస్థాయిలోనూ ప్రత్యేకించి కార్మికసంఘాల స్థాయిలో దోహదకరంకాదు" అని కార్మిక సంఘాల కాంగ్రెసు పేర్కొన్నదీ.

ఆఫ్రికా—ఆసియా కార్మికసంఘాల మహాసభను "సమైక్యతా మహాసభగా రూపొందించాలంటే" దానిని ఈ ప్రాంతంలోని అన్నికార్మిక సంఘాలు కలిసి ఏర్పాటు చేయవలసి వుంటుందని ఎ. ఐ. టి. యు. సి. కార్యాలయం నేడు జారీచేసిన ప్రకటన తెల్పుతోంది.

చాక్ నాట్ పైపాక్ కన్ను: పంసుద్దీన్ హెచ్చరిక

పాక్ వైఖరిపై రిపీడ్, బక్షీల ఖండన

శ్రీనగర్, అక్టోబర్ 31; ఛక్నాట్ గ్రామం తమకు చెందాలని పాకిస్తాన్ వాదిస్తున్నదని, ఆశయ

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్నామ సం॥ అధిక కార్తిక శుద్ధ పూర్ణిమ

1963 నం॥ నవంబరు 1 శుక్రవారం

తిథి: పూర్తిగు సా. 7-23; పిమ్మట పా. 4-42; పిమ్మట బ. 1-12 ల 2-36 తు; వర్జ్యం లా. 1-4 ల 2-28 తు.

దు॥ పాడ్యమి నవంబరు 2 శనివారం తె॥ పాడ్యమి బ. 3-32; భరణి బ. 1-35; వర్జ్యం లా. 12-5 ల 1-29 తు.



ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ అధిక - కార్తిక శుద్ధ పూర్ణిమ శుక్రవారం

నవంబరు-1

ఆంధ్రప్రదేశ్ అవతరించి ఏడేళ్లు పూర్తి అయి నేటితో ఎనిమిదవ ఏడు ప్రారంభమైంది. కడచిన ఏడేళ్ళలోనూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన రాష్ట్రం రాజకీయంగా స్థిరత్వాన్ని సాధించుకున్నది; ప్రభుత్వ ఆదాయాధారాలు దాదాపు రెట్టింపు అవడంతో ఆర్థికంగా కూడా కొంత బలాన్ని పుంజుకున్నది, ఇది సంతోషించదగిన దే అయినా రాష్ట్రం దృష్టిలో పెట్టుకుని గత ఏడేళ్ళలోనూ సాధించిన [illegible] వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధి మనం ఆశించినంతగా లేదన్న విషయం స్పష్టమౌతుంది.

ఇప్పటికప్పుడే రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయి, మూడవది అమలుజరుగుతోంది. మూడవ ప్రణాళికకన్నా భారీ ప్రమాణంలో నాలుగవ ప్రణాళికను గురించి ఆలోచనలు మొదలుపెట్టాం. కాని ఈ ప్రణాళికలవల్ల ప్రజల జీవితం సుఖమయం కాకపోగా నానాటికీ దుర్భరమవుతున్నందున, ఇంతవరకూ ఖర్చుపెట్టిన కొన్నివందల కోట్లకు ఫలిత మిదేనా అని సామాన్యులు ఆశ్చర్యపడటంలో వింత ఏమీ లేదు.

ఈ పంచవర్ష ప్రణాళికల కాలంలో చిన్న పెద్ద ప్రాజెక్టులు అనేకం కట్టుకున్నామని, ఇతర రంగాలలోకూడా అనేక అభివృద్ధి పథకాలు అమలుజరుపుకుంటున్నామని సంతృప్తి పడవచ్చు; కాని ఎంతవరకు వాటి ఫలితాలు అనుభవానికి వచ్చాయన్నదే ప్రశ్న. పెద్దప్రాజెక్టులలో ఒకటైన తుంగభద్ర ప్రాజెక్టు పూర్తిఅయి దాదాపు ఒక దశాబ్దమైనా ఆయకట్టు అభివృద్ధిలోకి రానందున ఇప్పటికింకా తుంగభద్ర జలాలు సాగుకు ఉపయోగపడటంలేదు ఈ అనుభవం దృష్ట్యా ఇంతకన్నా ఎన్నో రెట్లు పెద్దదైన నాగార్జునసాగర్ ఎప్పటికి ఫలితానికి వస్తుందో, అదేవిధంగా శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల ప్రయోజనాన్ని ఎన్నటికి పొందగలమో చెప్పలేం. ఇక సద్యోఫలితాలిచ్చే, మైనర్, మీడియం ప్రాజెక్టులనుకంపూర్తి అయినప్పటికీ ఇక్కడ కూడా ఫలితం తృప్తికరంగా లేదు. మొత్తంమీద, ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి ఇటీవల తెలంగాణా పర్యటనలో [illegible] వ్యవసాయ [illegible] అయినా, కొత్తగా కొన్నిలక్షల ఎకరాలు సాగులోకి వచ్చినా, వ్యవసాయ పరిస్థితి చాలా అసంతృప్తికరంగా ఉంటూ, పంజాబ్ వంటి రాష్ట్రంతో గాదు, కనీసం మన పొరుగున ఉన్న మద్రాసుతో నైనా పోలికకూడా లేని స్థితిలో ఉన్నాం. భూసంస్కరణల పేరుతో అస్థిమితత్వాన్ని తెచ్చిపెడుతూ, అధిక పన్నులతో రైతులను కృంగతీస్తూ ప్రభుత్వం చేస్తున్న పనులు కూడా ఇందుకు కొంత కారణం.

ఇక పారిశ్రామిక రంగంలో పరిస్థితి వేరే చెప్పనక్కరలేదు. వ్యవసాయ భూమిపై వత్తిడి తగ్గించి, ఇతరత్రా ఉపాధి కిల్పించాలంటే పరిశ్రమలు అవసరం. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలతలసరి ఆదాయం 5, 6అణాలకు మించి లేదని అంటే ఒక పూటకైనాచాలక, నికృష్టమైన బ్రతుకు బ్రతుకుతున్నారని ముఖ్యమంత్రే అన్నారు. అయినప్పటికీ ఈ దుస్థితి నివారణకు జరిగిన పని ఆశ్చర్యపడేలేదు. గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికృషి అంతంత మాత్రంకాగా, భారీ పరిశ్రమల విషయంలో ఇంతవరకూ శ్రీకారమైనా చుట్టలేదంటే అతిశయోక్తికాదు. పరిశ్రమలు నెలకొల్పడానికి ఇతరరాష్ట్రాలవారు మనరాష్ట్రాని ఎక్కడానికి, స్థానికులు చొరవతోముందుకు రావడానికి, పన్నులలో రాయితీయేగాక చౌకగా విద్యుచ్ఛక్తి, రవాణా సదుపాయాలు ముఖ్యం. విద్యుచ్ఛక్తివిషయంలో ఇప్పుడున్న పరిశ్రమలే కొఱతను ఎదుర్కొంటున్నాయి. ఈ కొఱత 3 వ ప్రణాళిక ఆఖరుకు కూడా తీరదు. మద్రాసు రాష్ట్రంతో పోల్చిచూస్తే మనం విద్యుచ్ఛక్తిఉత్పత్తిని మనంఅంత ప్రధానంగా గుర్తించలేదేమో నని అనిపిస్తుంది. ప్రణాళికల మొత్తంలో దాదాపు నగం వినియోగించి తృతీయ ప్రణాళిక ఆఖరుకు మద్రాసు 1500 మెగావాట్లు సాధిస్తుంటే, మనం చాలా స్వల్పమొత్తాన్ని అందుకు కేటాయించి తృతీయ ప్రణాళిక ఆఖరుకు 490 మెగావాట్లు మాత్రమే సాధించాలనుకున్నాం. అదైనా ఎంతవరకు చేయగలమో తెలియదు.

ఇతర రాష్ట్రాలతో పోలిక నిస్పృహ చెందడానికిగాక, అవి అంతటి అభివృద్ధిని ఏవిధంగా సాధించాయో ఆలోచించడానికి, అందుకుతగిన ఏర్పాట్లు చేసుకోడానికి ఉపకరించాలి. ఇప్పుడు ఆలోచనలో ఉన్న నాలుగవ ప్రణాళికలో నైనా వ్యవసాయంతో పాటు, పరిశ్రమల అభివృద్ధికి అందుకు అవసరమైన విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఇతోధిక ప్రాధాన్యమిచ్చినట్లయితే పరిస్థితి కొంత మెరుగయ్యే వీలుంటుంది.

ఢిల్లీకి సింహళ ప్రధాని రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 31: సింహళ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే, హవాయినుంచి యీ ఉదయం పాలం విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంవద్ద కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత ఆమె కొలంబోకు ప్రయాణమైపోయారు.

హైదరాబాద్, అక్టోబర్ 30: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నవంబరు 10 వ తేది ఉదయం 9-30 లకు జూబ్లీహిల్స్ పురవాసుల సంఘాధ్యక్షులు, కమిషనర్లు, ఆరోగ్యాధికారులు, ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ల సమావేశాన్ని ప్రారంభిస్తారు.

మునిసిపలు పరిపాలనాశాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహిస్తారు. ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా ఉన్నపక్షమిస్తారు.

రాకపోకల సౌకర్యాలు:

తెలంగాణా రహదార్లు

—వాటి అభివృద్ధి పథకం

దేశం మొత్తంమీద రాకపోకల సౌకర్యాలను అభివృద్ధిపరచడానికై నాగపూరు ప్రణాళిక అని వ్యవహరించబడే సమగ్ర పథకం మొదటి మొదట 1943 లో ఆలోచించబడింది. 500 అంతకు మించిన జనాభాగల ప్రతి గ్రామాన్ని గ్రామ రోడ్డు ద్వారా అంతకు పై తరగతి రోడ్డులో కలపాలనీ, యీ పై తరగతి రోడ్డు ఇటువంటి గ్రామా లన్నిటికీ సగటున మూడు మైళ్ల లోపు దూరంలో ఉండాలనీ సంకల్పించి యీ పథకంలో యిందు కమగుణంగా జాతీయ, రాష్ట్ర రహదార్లు, జిల్లా రోడ్డుల నిర్మాణం తలపెట్టబడింది.

కేంద్రంలో జాతీయ ప్రభుత్వం ఏర్పడటముతో, దేశ సర్వతోముఖాభివృద్ధికై పరుపరగా పంచవర్ష ప్రణాళికలు చేపట్టబడినవి. ఈ ప్రణాళికల క్రింద, నాగపూరు ప్రణాళిక పద్ధతిపై రాకపోకల సౌకర్యాల అభివృద్ధి పని కూడా చేపట్టబడింది. ద్వితీయ ప్రణాళిక సమాప్తి నాటికి అనగా 1961 నాటికి ఆంధ్రప్రదేశ్ అంతటా "నాగపూరు ప్రణాళిక" ఆశయాలు పూర్తిగా సిద్ధించినవి.

ప్రస్తుతం ప్రభుత్వ యాజమాన్యం క్రింద గల రోడ్ల నిడివి వివరాలు యిచ్చారు: జాతీయ రహదార్లు: 1,426 మైళ్లు. రాష్ట్ర రోడ్లు: 12,025 మైళ్లు. రహదార్ల శాఖ యాజమాన్యం క్రింద గల 13,451 మైళ్లలోనూ, 1,426 జాతీయ రహదార్లు కాబట్టి వాటి అభివృద్ధి, నిర్వహణకై కేంద్ర ప్రభుత్వం గ్రాంటులను యిస్తుంది.

ఈ గ్రాంటు క్రింద గల కొన్ని పెద్ద పథకాలు యివి: తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మద్రాసు—కలకత్తా రోడ్డు మళ్లింపు: ఈ పథకం రూ. 5.00 కోట్ల ఖర్చుపై చేపట్టబడింది. దీనిక్రింద గోదావరి రెండు పాయలపై రెండు వంతెనలను, 70 మైళ్ల నిడివి గల మళ్లింపు ఏర్పడేట్టు నిర్మించాలని యోచన. దీనిలో దక్షిణాది ధాన్యాగారమని ప్రసిద్ధికెక్కిన పారవంతమైన కేంద్ర డెల్టాకు మార్గ మేర్పడుతుంది.

ప్రధానమైన వంతెనలు

గొతమిపై వంతెనకు 160 అ. నిడివిగల విభాగాలు 48 ఉన్నవి. ఖర్చు రు. 180.00 లక్షలు. దీనిపై పని జరుగుతున్నది. వసిష్ఠపై వంతెనకు 150 అ. నిడివి గల విభాగాలు 18, 149 అ. 3¾ అం. నిడివి గలవి 2, 42 అ. 4¼ అం. నిడివి గలవి 2 ఉన్నవి. దీని ఖర్చు రు. 94 లక్షలు. దీని విషయంలోనూ పని జరుగుతున్నది. ఈ రెండు వంతెనలకు సంబంధించిన యావత్తు పని వచ్చే సంవత్సరానికి సమాప్తం కాగలదని భావించబడుతున్నది.

ఇదికాక, భద్రాచలం వంతెన, రంగాపురం వంతెన, కృష్ణా బారేజ్ వంతెన, కర్నూలు వంతెన పేర్కొనదగినవి: భద్రాచలం వంతెన పాడవు 3031 అ. దీనికి ఒక్కొక్కటి 106 అ. 6 అం. నిడివి గల విభాగాలు 37 ఉన్నవి. దీని అంచనా ఖర్చు రు. 66.00 లక్షలు. ఈ పని కూడా వచ్చే సంవత్సరాంతానికి పూర్తి కాగలదని భావించబడుతున్నది. రంగాపురం వంతెన పొడవు 3086 అ. మొత్తం ఖర్చు రూ. 38.56 అ. మొత్తం ఖర్చు రు 38.56 లక్షలు. అన్నివిధాలా పూర్తి అయిన యీ వంతెన 1963 ఆగస్టులో రాకపోకల వినియోగార్థం తెరువబడినది. హంద్రి వంతెన పొడవు 576 అ. దీనిలో ఒక్కొక్కటి 64అ. 0 అం. గల విభాగాలు 9 ఉన్నవి. పై భాగం ప్రీస్ట్రెస్డ్ కాంక్రీటుతో నిర్మించబడినది. ఈ వంతెన మొత్తం ఖర్చు రూ. 7.00 లక్షలు. ఈ వంతెన పని పూర్తయినది. 1963 ఆగస్టు నుంచి రాకపోకలకు వినియోగించబడుతున్నది.

కేంద్రప్రభుత్వం జాతీయ రహదార్ల నిర్వహణ బాధ్యతను వహించబడమే కాక, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలు, అంతర రాష్ట్ర రోడ్ల అభివృద్ధికై రాష్ట్రాలకి గ్రాంట్లను కూడా యిస్తున్నది. రూ. 183.82 లక్షల ఖర్చుకాగల పథకాలు మంజూరు చేయబడినవి. అవన్నీ పూర్తి చేయబడినవి. ఈ పథకాల క్రింద నిర్మించబడిన లేక అభివృద్ధి చేయబడిన రోడ్ల మొత్తం నిడివి దాదాపు 500 మైళ్లు.

ఇదికాక, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందని ప్రాంతం దాదాపు 7,000 చ. మైళ్లు ఉన్నది. దీనికి సన్నని బాటలు తప్ప మరొక రాకపోకల సౌకర్య మేమీ లేదు. వీటికి షెడ్యూల్డు ప్రాంతా లనిపేరు. వీటి నిమిత్తం కేంద్రప్రభుత్వం రాజ్యాంగం 275 (1) సెక్షన్ క్రింద గ్రాంటులు నిస్తున్నది. ఈ సొమ్ము నహాయంతో, దాదాపు రు. 232.152 లక్షం అంచనా ఖర్చుపై దాదాపు 257 మైళ్ల నిడివిగల రోడ్ల నిర్మాణానికై తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో పని ప్రారంభించబడినది. అందులో ఇంతవరకూ, దాదాపు 47 మైళ్ల 6 ఫర్లాంగుల నిడివి గల రోడ్డు పూర్తి అయినది. 1962—63 లో యీ పథకం క్రింద రూ. 2.50 లక్షల అంచనా ఖర్చుపై ఆదిలాబాదు—సేలా రోడ్డునని చేపట్టబడింది.

కేంద్రప్రభుత్వం యిచ్చే గ్రాంటులకు తోడు, రాష్ట్రప్రభుత్వానికి ప్రతి ఏటా కేంద్ర రోడ్డు నిధి నుంచి కూడా కొంత సొమ్ము వస్తుంది. విమానయానానికి కాక తదితరంగా వినియోగించేమోటారు స్పిరిట్‌పై ప్రతి గేలనుకి రూ. 0.16 న.పై చొప్పున వసూలుచేసే కస్టమ్సు, ఎక్సైజు ఆదనపు సుంకంతో యీ నిధి ఏర్పాటు చేయబడిన సంగతి పాఠకులకు గుర్తు ఉండి ఉంటుంది. ఈ నిధిని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. సంవత్సరాని కొకసారి ఈ నిధిలో సొమ్మును, ఆయా రాష్ట్రాలకు, అంతకు క్రితం సంవత్సరం దీనిలో ఆదాయాన్నిబట్టి, కేంద్రప్రభుత్వం కేటాయిస్తుంది. అయితే యీ పథకం క్రింద, 1962 ఏప్రిల్ నుంచి కొత్త పనులేవీ ఆరంభించబడలేదు. కేంద్ర రోడ్డు నిధి క్రింద జరుగుతున్న లేక పూర్తయిన ప్రముఖమైన పెద్ద పనుల వివరాలు దిగువ యివ్వబడినవి:

ఈ వంతెన మధ్య విభాగం నిడివి 135 అ. ఈ చివర ఆ చివర ఒక్కొక్కటి 90 అ. 0 అం. నిడివిగల రెండు విభాగాలున్నవి. వీటికి 20 అ. 0 అం. నిడివిగల పీట లున్నవి. ఇవి, 95 అ. 0 అం. నిడివి గలిగి వేలాడే నడిమి విభాగానికి పూతయిస్తాయి. పై భాగం ప్రీస్ట్రెస్డ్ కాంక్రీటు రకం. ఈ వంతెన మొత్తం ఖర్చు రూ. 20.00 లక్షలు. ఇది పూర్తి అయి, రాకపోకలకు వినియోగిస్తున్నది.

కడప—బద్వేల్ రోడ్డు 27 2—3 మై. వద్ద చెయ్యేరు నదిపై తూములు గల వంతెన నిర్మాణం. రు. 10. 33లక్షలు.

నంద్యాల—నందికొట్కూరు రోడ్డుపై వంతెనల నిర్మాణం. రు. 9.592 లక్షలు.

అసఫాబాదు—ఉట్నూరు రోడ్డు నిర్మాణం మొదటి విభాగం. రు. 24.00 లక్షలు.

రెండవ విభాగం. రు. 11.00 లక్షలు.

మహబూబాబాదునుంచి భూపతిపేటకు రోడ్డు నిర్మాణం. రు. 8.78 లక్షలు.

జడ్‌చెర్ల—ఫరహాబాదు రోడ్డుపై భారీ కట్టడం పనులు. రు. 5.06 లక్షలు.

చినగంజాం నుంచి ఒంగోలుకి రోడ్డు నిర్మాణం (పూర్తి అయినది) రు. 12.00 లక్షలు.

1. ఒంగోలు—చినగంజాం రోడ్డు 67/7, 8 మై. వద్ద గుండ్లకమ్మపై వంతెన అభివృద్ధి.

2. రొంపేరు ఏరుగు కాల్వపై వంతెన.

ఈ తరగతి పనులకు తోడు, రాష్ట్ర ప్రణాళిక క్రింద కూడా రాష్ట్రంలో రాకపోకల సౌకర్యాలు అభివృద్ధిపరచ బడుతున్నవి. తృతీయ పంచవర్ష ప్రణాళికలో రాకపోకల సౌకర్యాలకై రు. 747.74 లక్షలు కేటాయించబడినవి. ఇందులో 1962—63 కేటాయింపు రు. 158.61 లక్షలు. 1962—63 కి కేటాయించబడిన సొమ్ము దాదాపు ఖర్చు చేయబడినది. జరుగుతున్న లేక పూర్తిచేయబడిన ముఖ్యమైన పెద్ద పనుల వివరాలు దిగువ యివ్వబడినవి.

కోడేరు—నల్లజర్ల రోడ్డుపై గల బ్రాహ్మణచెరువు, మారుటేరు, పిప్పర, చికంపాడుల వద్ద గల బలహీనమైన వంతెనల పునర్నిర్మాణము. రు. 12.99 లక్షలు.

మచిలీపట్నం—చల్లపల్లి రోడ్డు కి 120—16/0 వరకు సిమెంటు కాంక్రీటు చేయడం. రూ. 5.00 లక్షలు.

అభివృద్ధి. రూ. 5.00 లక్షలు.

ఉయ్యూరు—ఇరదువల్ల—తేళ్లపాలు రోడ్డు

తెనాలి—నారాకోడూరురోడ్డు 8/8మై. లో గల వోవర్ బ్రిడ్జికి లోవ నిర్మాణం. రూ 8.80 లక్షలు.

నాగార్జునాల—కొల్లాపురం రోడ్డు నిర్మాణం. రూ. 18.00 లక్షలు.

గద్వాల్—రంగాపురం రోడ్డు నిర్మాణం. రూ. 6.65 లక్షలు.

బిజ్జనల్లి—బుత్తూరు రోడ్డు నిర్మాణం. రూ. 11.22 లక్షలు.

ఈదిగువ పని కొత్తగా ప్రారంభింపబడినది:

జువ్వలపాలెం—ఉప్పులేరు రోడ్డుపై వంతెనల నిర్మాణం. రు. 1.80 లక్షలు.

ఆంధ్రప్రదేశ్‌లో సగటు రోడ్డు నిడివి అఖిలభారత సగటు కంటె కాస్త తక్కువై నప్పటికి, రాకపోకల సౌకర్యాల అభివృద్ధి విషయంలో తెలంగాణా ప్రాంతం వెనుకబడి ఉన్నది. 1—11—56 న యీ సగటు ఒక చదరపుమైలుకి 0.08 మైలుగా ఉన్నది. ఈ ప్రాంతం అభివృద్ధికై రోడ్డు అభివృద్ధి విస్తృత కార్యక్రమ మొకటి, తెలంగాణా ప్రాంతీయ సంఘం యిచ్చే ప్రత్యేక గ్రాంటుల క్రింద చేపట్టబడింది. ఈ పథకం క్రింద రూ. 107,21,000 ఖర్చుపై 327 మైళ్ల నిడివిగల రోడ్లను, రూ. 124,66,200 ఖర్చుపై వంతెనలను నిర్మించాలని సంకల్పించబడింది. ఇందువల్ల సగటు నిడివి, తృతీయ ప్రణాళిక సమాప్తి నాటికి చదరపుమైలుకు 0.11 మై. కి మాత్రమే హెచ్చుతుంది. ఈ పథకం క్రింద జరుగుతున్న లేక త్వరలో చేపట్టబడగల భారీపనుల వివరాలు దిగువ ఇవ్వబడినవి.

చేవెళ్ల—షాబాద్ రోడ్డులో మిగిలిపోయిన భాగాలను పూర్తిచేసి రోడ్డు కంతకూ కంకరచేయడం. రూ.5.53లక్షలు.

పానుమకొండ—ఖమ్మంరోడ్డు 4/2 మై. వద్ద మునిసిపలు నదిపాడ్డులో అండర్ బ్రిడ్జిల నిర్మాణం. రు. 6.00 లక్షలు.

మంచిర్యాల—అసిఫాబాదు రోడ్డుకి సి. సి. భాగాన్ని మినహాయించి, తగినచోట్ల తారు పూయడం. రు. 5.60 లక్షలు.

వలిగొండ—తొర్రూరు రోడ్డు 3 వ విభాగం నిర్మాణం. రు. 5.50 లక్షలు.

1. చేములవాడకు పోయే రోడ్డు ½ మై. వద్ద వంతెన నిర్మాణం.

2. చేములవాడ దేవాలయాన్ని జగత్యాల—షరాజపల్లి రోడ్డుతో కలిపే లింకురోడ్డు నిర్మాణం. రూ. 7.17 లక్షలు.

ఖమ్మం—ఎల్లందు రోడ్డును కలుపుతూ దోర్నకల్ నుంచి లింగాలకు రోడ్డు నిర్మాణం (బుగ్గవాగు నదిపై పెద్ద వంతెనను మినహాయించి) రూ. 5.85 లక్షలు.

మంచిర్యాల—అసిఫాబాదు రోడ్డుపై జనగాం వద్దనుంచో మైరనిపై వంతెన నిర్మాణం. రు. 9.90 లక్షలు.

నిమ్మికల్ నుంచి దంతలపల్లి (నిమ్మికల్ నించి దాదాపు 6 మైళ్ళు గల భాగం) కి రోడ్డు నిర్మాణం. రూ. 5.00 లక్షలు.

చౌటుప్పల్—నగరం రోడ్డుకి కంకర చేసి, అభివృద్ధిపరచడం. రు. 7.50 లక్షలు.

వలిగొండ—తొర్రూరురోడ్డు మొదటివిభాగంలో 0/0—9/0 మై. పాలేరు నదిపై 3 చిన్న వంతెనలు, 6 చిన్న మధ్యరకం వంతెనలు, ఒక పెద్ద వంతెన నిర్మాణం. రూ. 8.60 లక్షలు.

ఖమ్మం—ఎల్లందు రోడ్డుపై 12 చిన్న మధ్యరకం వంతెనలు 2 పెద్ద వంతెనల నిర్మాణం. రు. 7.00 లక్షలు.

అసిఫాబాదు—సిర్పూరు రోడ్డుపై 29 చిన్న, మధ్య రకం కట్టడం పనులు. రూ. 8.00 లక్షలు.

గద్వాలనుంచి—రాయచూరుకి (రెండు పెద్ద వంతెనలు మినహా) కట్టడం పనులు. రు. 6.50 లక్షలు.

నాగరకర్నూలు—కొల్లాపురం రోడ్డుపై కట్టడం పనులు. రు. 5.00 లక్షలు.

ఉప్పల్‌ల్వాయ్—బన్సవాడ రోడ్డుపై చిన్న, మధ్యరకం మురుగు పారుదల పనులు, 3 పెద్ద వంతెనల నిర్మాణం. రు. 12.00 లక్షలు.

బూర్గంపాడు నుండి ఏటూర్నాగరం (భద్రాచలం వంతెన నుంచి నగరం వక్క వరకు గల భాగం) దాదాపు 10 మై. రోడ్డు నిర్మాణం. రు. 5.00 లక్షలు.

రాష్ట్రంలో పంచాయతీ పరిపాలనా పథకం ప్రవేశపెట్టటంతో, 1960 లో జిల్లాపరిషత్తులు ఏర్పాటైనవి. గ్రామ రస్తాల నిర్వహణ బాధ్యత జిల్లా పరిషత్తులకు అప్పగించబడినది. ముఖ్యమైన రోడ్ల బాధ్యతను రహదారులశాఖ తీసుకొన్నది. కాని, అభివృద్ధిమాటటుంచి, మన రాష్ట్రంలో ధనాభావం కారణంగా, రోడ్ల నిర్వహణ సైతం ఒక సమస్యగానే ఉంటున్నది. నీటి పారుదల, విద్యుచ్ఛక్తుల క్రింద చేపట్టిన పథకాలు పారిశ్రామిక వ్యవసాయ వస్తూత్పత్తుల విషయంలో రాష్ట్ర పురోగమనానికి తోడ్పడుతుంటడగా, అందుకు తగినట్లు, హెచ్చుతున్న రాకపోకల సౌకర్యాల అవసరాలను తీర్చడానికై రోడ్ల అభివృద్ధికి కాని కడకు వాటి నిర్వహణకు కాని అవకాశం ఉండటంలేదు.

రహదారుల శాఖ తృతీయ పంచవర్ష ప్రణాళికలో రూ. 24 కోట్ల అభివృద్ధి ప్రణాళికను తలపెట్టగా, కేవలం రూ. 6 కోట్లను మాత్రమే పొందడం సాధ్యమైంది. ఇందువల్ల ఉన్న రాకపోకల సౌకర్యాలను బలపరచడానికి వీలుపడలేదు. అలాగే రోడ్ల నరిమైన నిర్వహణకు రూ. 470 లక్షలు అవసరంకాగా రూ. 245 లక్షలను మాత్రమే పొందడం సాధ్యపడింది.

ఒక విలేఖరి

కామెంగ్‌లో యథాస్థితి

షిల్లాంగ్, అక్టోబర్ 30: క్రింటటు తైరాదేవల్ల, త్రేంగా ఏర్పడిన సీఫా ప్రాంతాన్ని కామెంగ్ పరిపాలనా ప్రాంతంలో ప్రణాళికం యుధిష్ఠిలను చేరుకున్నదని ఇటకు చేరిన అధికార పత్రమానం తెలియజేస్తున్నది.

బోండిలా, దిరాంగ్‌లోని ఆస్పత్రులలో తిరిగి కొనసాగిన పరికరాలన్నిటిని ఏర్పాటు చేశారు. బోండిలా, దిరాంగ్, రూపాల్లోని పాఠశాలలు యథాప్రకారం పనిచేయటం ప్రారంభమైంది.

బోండిలా ఉన్నతపాఠశాలలో 50 శాతంతో కూడిన ఎస్. సి. సి. సేనను లేపదీశారు.

సీఫా ప్రభుత్వం యిటీవల స్థానిక ప్రజల విదేశాలతో నిర్మించిన తవాంగ్‌లోని గొంపా (బవుద్ధ దేవాలయం)ను ప్రజలు విశేషంగా దర్శించు కుంటున్నారు.

బోండిలాలో వస్త్ర ప్రదర్శనశాలను గ్రంథాలయాన్ని ఉంచటానికి శాశ్వతమైన ఒక భవనాన్ని నిర్మించారు.

బోండిలా, దిరాంగ్‌లను సందర్శించే వారి సౌకర్యార్థం ఆ రెండుచోట్ల రెండు విశ్రాంతి భవనాలను నిర్మించటానికి సీఫా ప్రభుత్వం రు 5000 లను మంజూరు చేసింది.

ముద్రాసురాష్ట్రంలో యునానీ ఆస్పత్రులు

ముద్రాసు, అక్టోబరు 30: ముద్రాసు రాష్ట్రంలోని 438 దేశీయ వైద్య చికిత్సాలయాలలో యునానివైద్యం చేసేవి 232, ఆయుర్వేదవైద్యచికిత్సాలయాలు 195, సిద్ధ వైద్యచికిత్సాలయాలు 11 ఉన్నవని ముద్రాసుప్రభుత్వం వారు జరిపిన సర్వేవల్ల తేలింది.

తంజావూరుజిల్లాలో ఎక్కువ దేశీయ వైద్య చికిత్సాలయాలు ఉన్నవి. జిల్లాలోని 85 ఆస్పత్రులలో 47 ఆయుర్వేద వైద్యచికిత్సాలయాలు. తక్కినవి యూనాని వైద్య చికిత్సాలయాలు. అన్నిటికంటే తక్కువ ఆస్పత్రులున్నవి కన్యాకుమారి జిల్లాలోనే. ఈ జిల్లాలో ఉన్నవన్నీ ఆయుర్వేద వైద్యశాలలే.

—ఐ. పి. ఏ.]

కొల్లేరు ముంపు నివారణకు పంపింగ్ పథకం అమలు

4 వ ప్రణాళికా కాలంలో అమలుకు కలదని మంత్రి డా॥ కె. ఎల్. రావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 31.

"కొల్లేరు, ఉప్పుటేరు సరస్సులలోకి వచ్చే వరదనీటిని పంపుల ద్వారా సముద్రంలోకి తోడివేసి ఆ సరస్సులలో నీటి మట్టము 5 అడుగులువుండేట్లు చూడాలి. ఇలా చేయుటమువల్ల, ఏటా సంభవిస్తున్న పైర్ల ముంపు కొంత చాలవరకు తీరుతుంది. కొల్లేటి నీటిని పంపులద్వారా తోడివేసేందు కుద్దేశించినపథకం విషయమై దర్యాప్తు జరుగుతున్నది. 4 వ ప్రణాళికా కాలంలో అమలుజరుపబడే ఈ పథకానికి రు 4-5 కోట్లు ఖర్చవుతుంది." అని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి డా. కె ఎల్. రావు నిన్న ఇక్కడి చెప్పారు.

డా. కె. ఎల్. రావు నిన్న విజయవాడ, మైలవరం, విస్సన్నపేటలను సందర్శించారు. బుడమేరు వరదల ఫలితంగా 1500 కుటుంబాలవారు ఖాళీచేసిన, స్థానిక అబ్జర్వర్ కాలనీని కేంద్రమంత్రి సందర్శించారు. ఆ తరువాత బుడమేరు రెగ్యులేటర్‌ను చూచేందుకు కవులూరు వెళ్లారు. కేంద్రమంత్రి వెంట ప్రధాన ఇంజనీరు శ్రీ ఎం. ఎ. రహ్మాన్, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎస్. నుబ్బారావు. తదితర పబ్లిక్‌వర్క్స్ శాఖాధికారులు వున్నారు.

మైలవరం, విస్సన్నపేట గ్రామాల చెరువులకు, లక్కిడి కాల్వగట్లకు బడిన గండ్లు పూడ్చడము జరుగుతున్నది.

మంత్రి డా. కె. ఎల్. రావు ఇలా చెప్పారు: బుడమేరు వరదలు చాలా గ్రామాలను నాశనముచేశాయి. పైర్లున్న సువిశాల ప్రాంతాలు వరదలకు గురయ్యాయి. బుడమేరు మళ్లింపువల్ల 7 చేరువ్యసెక్కుల నీటి కంటే ఎక్కువనీటిని బుడమేరునుంచి తీసుకపోలేదు. ఇప్పుటేరు, కొల్లేరు సరస్సులవల్ల ఏటా సంభవిస్తున్న పైర్లముంపు సమస్యలనుగూర్చి దర్యాప్తు జరిపేందుకు కేంద్రము నుండి ఒక ప్రధాన ఇంజనీరును పంపదమైనది.

కొల్లేరు, ఉప్పుటేరు సరస్సులనుండి వరదనీటిని పంపులద్వారా తోడివేయటంవల్ల, ఆ సరస్సులు ఎక్కువనీటిని తీసుకోగలవు! నీటికి ఎగువన నీరు నిల్వకుండా మాడటము నీలవుతుంది. ఉప్పుటేరు సరస్సును వెడల్పు చేయడమువల్ల వరదలబెడద సమస్య సరిష్కారము కాక పోవచ్చు.

నాగార్జునసాగర్ రెండవదశ పూర్తయి వరదలురావు, వ్యవసాయానికి బుడమేరునీటిని కొంతవరకు వినియోగించుకోవలసిన అవసరము రావచ్చు.

వరద సమస్యలను పూర్తిగా నివారించేందుకుద్దేశించిన పథకానికుగాను అవసరమైన డబ్బును ప్రణాళికా కేటాయింపు మొత్తాల నుండిమాత్రమే తీసుకొని ఖర్చుచేయవచ్చు. ప్రత్యేకంగా అదనపుగ్రాంట్లు ఇవ్వబడవు.

డా. కె. ఎల్. రావు నందిగామ గ్రామాన్ని కూడా సందర్శించారు. నిన్న సాయంత్రము హైదరాబాద్‌కు వెళ్లారు.

విశాఖపట్టణంలో రోడ్ల మరమ్మతు

ప్రభుత్వంచే అయిదులక్షలు మంజూరు

విశాఖపట్టము అక్టోబర్-29: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు విశాఖపట్టణం పురపాలక సంఘానికి అయిదులక్షల రూపాయలను పురపాలక సంఘ అధీనములోని రోడ్ల నిర్మాణానికి మరమ్మత్తులకు మంజూరు చేశారు. (స్వ. వి.)

లేఖలు

పబ్లిక్ లైబ్రరీలు

ఆర్యా!

ప్రభుత్వం వారు దేశములో నలు మూలల రాష్ట్రాల నుండి గ్రామ స్థాయిలవరకు విజ్ఞాన వికాసాలకొరకు గ్రంథాలయాలు, పఠనాలయములు విరివిగా స్థాపించడం ముదావహం. ఇంకను అనేకం స్థాపించవలసిన అవసరం ఉంది. ఈ గ్రంథ పఠనాలయాలకు తాలూకా, జిల్లా స్థాయిలోను, మేజరు పంచాయితీలలోను తగిన వసతి గృహములున్నను, అందులో అవసరమైన నేటి పరిస్థితులు, అత్యవసర వార్తా విశేషాలను తెలుసుకోడానికి పత్రికలున్నను, ప్రభుత్వం తరపున ప్రచురిస్తున్న అతి ముఖ్యమైన విషయాలు తెలిపే గ్రంథాలు లభించటంలేదు. పౌరాణిక గ్రంథా లనేకములున్నా ప్రస్తుత కాలపరిస్థితిలో సాంఘిక చరిత్రలు సమాజ సమైక్యతకు తోడ్పడే గ్రంథాలు మరీ అవసరం.

పంచాయితీ రాజ్యస్థాపనలో ప్రతి గ్రామానికి ఒక పఠనాలయం విధిగా పంచాయితీ ఏర్పాటు చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ సప్తమ వార్షికోత్సవ అనుబంధం

రాష్ట్రంలో సాంకేతిక విద్య

—గణనాత్మకమైన మార్పులు

సాంకేతిక విద్యా చరిత్రలో కడదిన ఒక సంవత్సరకాలం చాలా ముఖ్యమైనది. సర్టిఫికెటు, డిప్లొమా, డిగ్రీ—ఈ అన్ని స్థాయిలలోనూ కోర్సుల కాలపరిమితిలో నైతేనేమి, బోధనా సమయంలో నైతేనేమి సాంకేతిక విద్యా విధానము చాలా మార్పు జెందింది. దేశంలో జాతీయ అత్యవసర స్థితివల్ల ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ మార్పు అవసరమైంది.

సాంకేతికవిద్యా కార్యక్రమానికి ఇతోధిక ప్రాముఖ్యత నివ్వడంతోపాటుగా, రక్షణ పరిశ్రమల తక్షణావసరాలను, దీర్ఘకాలికావసరాలను అందుకోవడానికి వీలుగా అంగబలగానికి ఎంత శీఘ్రంగా, ఎటిష్టంగా శిక్షణ ఇవ్వడానికి పిలవుతుందో అన్నదుకు పరిశీలించబడుతున్నది. ఈ దృక్పథంతోనే సాంకేతిక విద్యా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

డిగ్రీకోర్సుల శిక్షణ

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల ప్రీ ఫైనల్, ఫైనల్ ఇయర్ తరగతుల కాల పరిమితిని తగ్గించే నిమిత్తం, పబ్లిక్ సెలవులు మినహా వేసవి తదితర సెలవులను చాలావరకు తగ్గించడానికి నిర్ణయించడం జరిగింది. 1963 మే నుంచి రాష్ట్రంలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లోనూ ఈ కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నారు.

సమర్థుడైన ఇంజనీరుకు సైన్సు విషయాల అధ్యయనం అవసరంగా పరిగణించబడింది. కాబట్టి ఇంజనీరింగ్ కోర్సుల సైన్సు విషయాలను అభివృద్ధి పరచవలసిన అవశ్యకతను గూర్చి అఖిలభారత సాంకేతిక విద్యామండలి విపులంగా చర్చించింది. ఈ ఉద్దేశంతో మండలి ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పరించింది. సైన్సు పట్టభద్రులకు ఎయిర్ నాటికల్, మారిన్, మెటలార్జీ, టెక్స్‌టైల్ ఇంజనీరింగ్ మొదలైన నిర్దిష్ట ఇంజనీరింగ్ శాఖలలో శిక్షణ ఇవ్వవచ్చునని ఈ సంఘం తన నివేదికలో సూచించింది. ఈ సంఘం సిఫార్సులను శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నది. ఈలోగా జాతీయ అత్యవసర పరిస్థితివల్ల కమిటీ సిఫార్సులను చాలా శీఘ్రంగా అమలుపరచడమే గాకుండా సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ వంటి సంప్రదాయకమైన ఇంజనీరింగ్ శాఖలకు కూడా వీటిని విస్తరింపజేయడం అవసరమైంది.

కనుక భారత ప్రభుత్వం ఎం. పి. సి. లో సివిల్, ఎలక్ట్రికల్ మెకానికల్, టెలీ కమ్యూనికేషన్ వంటి సంప్రదాయకమైన ఇంజనీరింగ్ శాఖలలో, మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులను ప్రారంభించడం అవసరమని భావించింది. ఈ విధానంవల్ల మూడు సంవత్సరాల వ్యవధిలోనే ఇంజనీరింగ్ పట్టభద్రులను సిద్ధం చేయవచ్చు. రక్షణ సేవల తక్షణావసరాలను అందుకోవడానికి ఇది అత్యావశ్యకమైంది.

అందుచేత రాష్ట్రప్రభుత్వం బి. ఎస్‌సి. ఫైనల్ విద్యార్థుల కొరకు సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, టెలీ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ శాఖలలో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులను ప్రారంభించే పథకాలను అమలు జరిపి 1963 వ విద్యా సంవత్సరం నుంచి కాకినాడలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో 90 సీట్లు (ఎలక్ట్రికల్ 30, మెకానికల్ 30, టెలీ కమ్యూనికేషన్ 30) హైదరాబాదులోని ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో 100 సీట్లు (సివిల్ 30, ఎలక్ట్రికల్ 30, మెకానికల్ 30, టెలీ కమ్యూనికేషన్ 10), వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో 30 సీట్లు (సివిల్) తో ఈ కోర్సులను ప్రారంభించింది. సైన్సు పట్టభద్రుల తొలి జట్టును ఈ కోర్సులలో 1963 ఆగస్టులో చేర్చుకోవడం జరిగింది.

ఇంజనీరింగ్ కళాశాలలు

ప్రవేశాల సంఖ్యను హెచ్చించడం ద్వారా ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలను విస్తృతపరిచే కార్యక్రమం క్రింద ప్రభుత్వం అనంతపురంలోని ఇంజనీరింగ్ కళాశాలలో వార్షిక ప్రవేశాల సంఖ్యను 150 నుంచి 180 కి పెంచడానికి ఇదివరకే ఆదేశించింది. అదనంగా చేర్చబడిన 30 స్థానాలలో 15 స్థానాలను ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖకూ 15 స్థానాలను మెకానికల్ ఇంజనీరింగ్ శాఖకూ కేటాయించడం జరిగింది.

పార్ట్‌టైమ్ డిగ్రీకోర్సులు

డిగ్రీ స్థాయిలో సాంకేతిక నిపుణులను ఇతోధికంగా సిద్ధం చేయడానికై భారత ప్రభుత్వం చేసిన సూచనలలో డిప్లొమా పొందినవారి కొరకు పార్ట్‌టైమ్ డిగ్రీ కోర్సులను ప్రారంభించడం ఒకటి. ఈ పథకాన్ననుసరించి డిప్లొమా పొందినవారి కొరకు బి. ఇ. డిగ్రీ పొందడానికి వీలుగా ఇతోధికంగా పనిస్థానత గలగడానికి వీలుగా శిక్షణ గరువులారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ ప్రతిపాదనను ఆమోదించి, పాఠ్య ప్రణాళిక రూపొందించి, ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో 1963 జులై నుంచి ఈ పథకాన్ని అమలు పరచడానికి తగు ఏర్పాట్లు చేసింది. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, టెలీ కమ్యూనికేషన్ శాఖలను ప్రారంభించి ఒక్కొక్క బ్యాచ్‌లో 20 స్థానాలు కేటాయించింది. ఈ కోర్సు కాలపరిమితి 4½ సంవత్సరాలు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలాన్ని ఒక్కొక్కటి 1½ సంవత్సరాల చొప్పున మూడు సెష్షన్లు క్రింద విభజించారు ఈ కోర్సులో విద్యార్థులలో తొలి జట్టును 1963 ఆగస్టులో చేర్చుకోవడం జరిగింది.

రెండేళ్ల టెక్నీషియన్ కోర్సులు

ప్రస్తుత అత్యయిక స్థితి, డిప్లొమా స్థాయిలో సాంకేతిక విద్యా విధానాన్ని గూర్చి పునరాలోచించుకొనే అవసరాన్ని కలిగించింది. పరిశ్రమలలో సరింతగా సహాయపడడానికి ప్రస్తుతం ఇంజనీరింగులో ఉన్న మూడు సంవత్సరాల పార్టు—డిప్లొమా కోర్సులను పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరాన్ని గూర్చి సలహా యివ్వడం ఉచితమని భావించబడింది. అందుచేత రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన కొన్ని పాలిటెక్నిక్కు టెక్నీషియను కోర్సులను ప్రయోగపూర్వకంగా ప్రారంభించాలని ఉద్దేశించబడింది. ప్రస్తుతం ఉన్న మూడేళ్ల డిప్లొమా కోర్సులకు బదులు రెండేళ్ల టెక్నీషియను కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ కొత్త కోర్సులలో ప్రవేశానికి పి. యు. సి. ప్యాసు అయివుండాలి. అంచెలవారీగా రాష్ట్రంలోని అరు పాలిటెక్నిక్కులలో యిట్టి టెక్నీషియను కోర్సులను ప్రారంభించాలని ఉద్దేశించబడింది. 1963 జులై నుండి రెండు ప్రభుత్వ పాలిటెక్నిక్కులలో ఒకటి హైదరాబాదులోనిది, మరొకటి కాకినాడలోనిది—ఈ కోర్సులను ప్రారంభించారు.

డిప్లమో కోర్సులు

పరిశ్రమలలో పనిచేస్తున్నవారికి పార్టు టైము డిప్లమో కోర్సులను ప్రవేశపెట్టడం యీ 1963—64 సం. పు కార్యక్రమంలోని మరొక ముఖ్యమైన విషయం. ఈ పథకంవల్ల నిజంగా పరిశ్రమలలో పనిచేస్తున్నవారికి తమ సాంకేతిక యోగ్యతలను మెరుగుపరుచుకోవడానికి, తద్వారా సర్వీసులలో తమ ఉనికిని స్థిరపరచుకొని, అభివృద్ధిపరచుకోవడానికి వీలు కలుగుతుంది. ఈ కోర్సులలో ప్రవేశానికి సాధారణంగా మెట్రిక్యులేషను పరీక్ష ప్యాసయి ఉండాలి. కాని, కొన్ని కొన్ని పరిస్థితులలో పరిశ్రమలో అతనికున్న అనుభవాన్ని పురస్కరించుకొని—అంటే 3—5 ఏళ్ల అనుభవం ఉంటే—యోగ్యతల్ని సడలించడం జరుగుతుంది. 1963 సం. సెప్టెంబరులో ప్రారంభించబడిన ఈ పథకం క్రింద ఇంజనీరింగులో 4 సం. రాల పాటు జరిగే డిప్లమో కోర్సులో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. ప్రతివారు సాయంకాలం 6 గం. నుండి 9 గం. వరకు తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ రకంగా సంవత్సరానికి 48 వారాలు యీ శిక్షణ సాగుతుంది.

ఈ పథకంలో చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే విద్యార్థుల వద్ద నుండి ఏ రకమైన ట్యూషనుఫీజా వసూలు చేయకపోవడం. 20 సీట్లు ఎలక్ట్రికల్ శాఖలోను, 20 సీట్లు మెకానికల్ శాఖలోను ఉండే టట్టుగా ఒక్కొక్కచోటా 40 సీట్లతో హైదరాబాదు, విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో యీరకపు పార్టుటైము కోర్సులను ప్రారంభించడానికి ప్రభుత్వము అంగీకరించింది. హైదరాబాదు, విజయవాడ, తణుకులలో గల మూడు ప్రయివేటు పాలిటెక్నిక్కులలోని సీట్లను 120 నుండి వరుసగా 180, 150, 150 లకు పెంచడం జరిగింది.

చేతిపనివారి శిక్షణ

చేతి పనివారల శిక్షణలో ఎమ్. టి. (రయి వర్కులకు తక్కువ కాలపు తరగతులలో, వైర్ నెట్ నిర్వహణలో, రేడియో మెకానిక్కులో శీఘ్రతర శిక్షణ కార్యక్రమాన్ని ఈ అత్యయిక సమయంలో ప్రారంభించడానికి ప్రభుత్వం అంగీకరించింది.

17 వృత్తులలో చేతి పనివారల శిక్షణ కోర్సులను 6 నెలలు, 3 నెలల చొప్పున ఈ శాఖ అధివత్యంలో ఉన్న 15 సంస్థలలో ప్రవేశపెట్టడం జరిగింది. చేతి పనివారల శిక్షణ కోర్సులు 1—2—1963 నుండి ప్రారంభించబడి 1963 జూలై మాసాంతానికి ముగించబడ్డాయి. ఈ కాలంలో అనుమతించబడిన 1772 సీట్లకు 1380 మందికి శిక్షణ యివ్వబడింది. వీరిలో 197 మంది కంపెటెంట్ శిక్షణ పొందినవారు. 1963 జూలై మాసాంతానికి మొత్తం 1172 మంది శిక్షణ పొందారు.

ట్రక్కు డ్రైవర్లు

హైదరాబాదులోని పోలీసు ట్రయింగు స్కూలు, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, హైదరాబాదులో గల పి. డబ్ల్యు. డి. వర్కుషాపులు వరుసగా 300, 150, 50 సీట్లతో ప్రస్తుతం మోటారు ట్రక్కు డ్రైవర్ల 2 నెలల శిక్షణ కోర్సులను నిర్వహిస్తున్నాయి. 1963 ఆగస్టు మాసాంతానికి 530 మంది శిక్షణ పొందారు. మరో 382 మంది శిక్షణ పొందుతున్నారు. మోటారు ట్రక్కు డ్రైవర్ల శిక్షణకు ఇతోధిక సౌకర్యాలను కల్పించడానికి, హైదరాబాగులోని పోలీసు శిక్షణ కేంద్రంలో సీట్లను పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

3 నెలల వైర్‌లెస్ ఆపరేటర్ల శిక్షణ కోర్సులు హైదరాబాదులోని ప్రభుత్వ పాలిటెక్నిక్కులోను, పోలీస్ సిగ్నల్ స్కూలులోను వరుసగా 16, 32 సీట్లతో ప్రస్తుతం నిర్వహించబడుతున్నాయి. 1963 జూలై నెలాఖరునాటికి 75 మంది సిపాయిలు శిక్షణ పూర్తిచేశారు. ఆగస్టు 1వ తేదీ నుండి పై రెండు కేంద్రాలలోనూ మూడవ దశ శిక్షణ తరగతులు ప్రారంభించబడ్డాయి. 48 మంది ప్రస్తుతం యిక్కడ శిక్షణ పొందుతున్నారు.

రేడియో మెకానిక్కు

రేడియో మెకానిక్కుల శిక్షణ హైదరాబాదులోని పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో 16 సీట్లతో 1—4—63 నుండి ప్రారంభించాలని ఉద్దేశించబడింది. కాని, మిలిటరీ అధికారులు సిపాయిలను కేటాయించిన మేరకు శిక్షణకై పంపని కారణంగా అది ప్రారంభించబడలేదు. రెండవదశ శిక్షణ తరగతులు 1963 అక్టోబరు 1వ తేదీ నుండి ప్రారంభింపబడ్డాయి.

1963—64 సం. కాలానికి సాంకేతిక విద్య క్రింద రూ. 50 లక్షలు చేతిపనుల శిక్షణ పథకాల క్రింద రూ. 22.50 లక్షలు (40 శాతం రాష్ట్రం వంతు) కేటాయించడం జరిగింది.

మంచినీటి సరఫరా మురుగు పారుదల

గ్రామీణ ప్రాంతాలలో నీటి సరఫరా, మురుగు పారుదల పథకాల అమలుకై స్థానిక పరిపాలనా సంస్థలకు 100 శాతం వరకు కేంద్ర ఋణాల నుంచి పెట్టుబడి పెట్టబడుతున్నది. ఈ సొమ్మును సరి సమానమైన 3) వార్షిక వాయిదాలలో తీర్చవచ్చును. దీనిపై వడ్డీ సంవత్సరానికి 4½ శాతం. రూ. 75.00 లక్షల ప్రణాళికా కేటాయింపులో క్రిందటి సంవత్సరం 20 పథకాలు అమలులో నున్నవి. దిగువ పథకాలు పూర్తిచేయబడినవి.—విజయవాడ నీటి సరఫరా పథకం, నెమగొండ, అనకాపల్లి, గంభీరంగెడ్డ, విజయనగరం నీటి సరఫరా పథకం.

1963 64 లో రూ. 75.00 లక్షల ప్రణాళికా కేటాయింపులో 8 పథకాలు అమలులో నున్నవి. 1963 ఆగస్టు వరకూ యీ పథకాలన్నీ రూ. 13.385 లక్షల ఖర్చు చేయబడినవి. దీని క్రింద అమలు జరుగుతున్న వివిధ పథకాల వివరాలు యివి. విజయవాడ మురుగు పారుదల పథకం, కాకినాడ నడపోత సాధనాలు, ఏలూరు మురుగు పారుదల పథకం, తాటిపూడి జలాశయం పథకం, ఒంగోలు, గుంటూరు, అనంతపురం, నెల్లూరు, పార్వతీపురం, కర్నూలు, ఆదోని, వరంగల్లు, గుడివాడ, నిజామాబాదు, ఖమ్మములలో నీటి సరఫరా పథకాలు. 1—11—1962 మంచి 31—8—1963 వరకు మొత్తం ఖర్చు రూ. 30.345 లక్షలు.

రూ. 457.00 లక్షలు వ్యయంగా గల తాటిపూడి జలాశయం పథకం మునిసిపల్ వ్యవహారాల మంత్రిచే 2 10—1962 న ప్రారంభించబడింది. ఈ పథకం విశాఖపట్నం నీటి సరఫరాను అభివృద్ధి చేయడానికి పట్టణంలో ఏర్పడుతున్న పరిశ్రమలకు నీటిని సరఫరా చేయడానికి కూడ అభివృద్ధి పథకంగా ప్రారంభించబడింది.

ఈ పథకం ప్రకారం, తాటిపూడి గ్రామం సమీపంలో గోస్తని నదికి జలాశయాన్ని ఏర్పరచి, అక్కడినుంచి పట్టణానికి నీరు సరఫరా చేయబడుతుంది. పరిశ్రమలకు రోజుకు దాదాపు 53.00 లక్షల గేలన్లను సరఫరా చేయాలని, రోజుకి 47.00 లక్షల గేలన్ల సరఫరాతో ప్రస్తుతపు నీటి సరఫరాను హెచ్చించాలనీ సంకల్పం. 1964 ఆగస్టునాటికి పరిశ్రమలకు నీరు సరఫరా చేయబడుతుంది.

ప్రణాళికేతరమైన పథకాలకు పెట్టుబడి దిగువ విధంగా పెట్టబడుతుంది. 1. లెలం గాణా పథకాలు రాష్ట్రంచే 75 శాతం గ్రాంటు, 25 శాతం ఋణము. 2. స్థానిక పరిపాలనా సంస్థచే మొత్తం ఖర్చు డిపాజిట్టు చేయబడినప్పుడు పూర్తి విరాళం పనులు. అమలుజరుగుతున్న 13 పథకాలు యివి: పెద్దాపురం, ఏలూరు, జగ్గయ్యపేట, హార్స్‌లీ కొండలు, నల్గొండ, కామారెడ్డి, తాండూరు, మహబూబు నగరాలలో నీటి సరఫరా పథకాలు, నెల్లూరు, గుంటూరు, తెనాలి, కామారెడ్డిలలో మురుగు పారుదల పథకాలు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నీటి సరఫరా పథకం.

గ్రామీణ నీటిసరఫరా పథకం

గ్రామీణ ప్రాంతాలలో నీటి సరఫరా సౌకర్యాలను కలిగించడానికి, నీటివల్ల కలిగే వ్యాధుల నిర్మూలనానికి ఆంధ్రప్రాంతంలో జాతీయ, గ్రామీణ నీటి సరఫరా పథకాలు అమలు పరచబడుతున్నాయి. ఈ కాలంలో హైదరాబాదు, మహబూబు నగరం జిల్లాల్లో నీటిసరఫరా పథకాల అమలు పూర్తి అయినది. యాత్రా కేంద్రాలకు అనగా భద్రాచలం, శ్రీశైలములకు నీటి సరఫరా పథకాల ఈ కార్యక్రమం క్రింద అమలు జరిగినవి.

గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య పథకాల క్రింద విశాఖపట్నం, నల్గొండ, పత్తికొండ, కదిరి, తత్రేధన్ గద్వాలలో 8 పథకాలు అమలులో ఉన్నవి. ఈ పథకం క్రింద, కడప, ఆదిలాబాదు, మహబూబునగరం జిల్లాల్లో 179 బావులు కూడ త్రవ్వబడినవి.

హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాల మునిసిపలు పరిధుల్లో, తమకై గృహాలు నిర్మించుకొనడానికి, పాలుసరి ఆదాయం రూ. 6000—రూ. 15,000 మధ్య గల వ్యక్తులకు, మధ్యతరగతి ఆదాయ వర్గాల గృహవసతి పథకం క్రింద రూ. 20,000 మించకుండా దీర్ఘకాలిక ఋణాలు యివ్వబడినవి. ఈ పథకం నిమిత్తం, భారత దేశ నిమిత్తం జీవిత భీమాసంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పు ఇస్తున్నది. ఈ అప్పుపై వడ్డీ 5% దీనిని అసలు, వడ్డీలతో సహా, 25 కి మించని పాలుసరి వాయిదాలతో సరి సమానమైన మొత్తాలలో తిరి చెల్లించాలి. ఈ కాలంలో 226 మందికి అప్పులు యివ్వబడినవి.



నాగార్జునసాగర్ శీతము - శత సహస్ర నూత్న జ్యోతులతో నిశీథిసమయ సుందర దృశ్యం

పశుగణాభివృద్ధి

గ్రామీణ పథకాలు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో పశుగణం ప్రముఖపాత్ర వహిస్తుంది. రాష్ట్రం పూర్తి ఆదాయంలో పశువులు, కోళ్ల ఉత్పత్తుల విలువ 18.8 శాతం వరకు ఉంటుంది. అయితే ఇందులో పశువుల నుంచి పొందే శ్రమ విలువను చేర్చలేదు. రాష్ట్రంలో మొత్తం 326.4 లక్షల, పశువు లున్నాయి. వీటిలో, ఎద్దులు, ఆవులు, గేదెలు మొదలైనవి 192.9 లక్షలు గొర్రెలు, మేకలు 126.1 లక్షలు, ఇతర జంతువులు 7.4 లక్షలు ఉన్నాయి.

పశుసంపద దృష్ట్యా దేశంలో ఆంధ్రప్రదేశ్‌ది నాల్గవ స్థానం. కాగా కోళ్ల, గొర్రెల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్‌దే అగ్రస్థానం. ఇచ్చట నమోదైన ఒక చదరపు మైలుకు 308 పశువులు, 153.3 కోళ్లు చొప్పున ఉన్నాయి.

మేలుజాతి పశువులు

ఆంధ్రప్రదేశ్‌లో భారీ రకం పశువులు, కురచరకం పశువులు కూడా ఉన్నాయి. ఒంగోలు పశువులు భారీగా ఉండగా పుంగనూరు పశువులు కురచగా ఉంటాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో మాల్వీ, హల్లికార్, డియోనీ జాతులవంటి మేలుజాతి పశువులు లభిస్తాయి. పనులకంగా పాడి దృష్ట్యా పశువులకు ప్రాధాన్యత పెంపొందుతున్నందువల్ల, మేలుజాతి పశువుల అభివృద్ధి పట్ల శ్రద్ధవహిస్తున్నారు. మన పశువులు ఇప్పటికి చాలా ఇవ్వకలగడానికి ఈ పద్ధతి అవసరం. పాడి పెంపొందడంవల్ల పశువుల నిర్వహణ భారం తగ్గుతుంది.

అయితే ఈ పద్ధతి ఒంగోలు జాతి వంటి పశువులకు వర్తించదు. ఈ జాతుల పశువులను పనులకు ఉపయోగపడే సామర్థ్యాన్ని పరిపోషిస్తూనే పాడిని పెంపొందించడానికి నిర్ణీత విధానాల నవలంభిస్తున్నారు. పాడి పశువులుగా గేదెలు క్రమేపీ అల్పస్థానాన్నాక్రమిస్తున్నాయి. పాల ఉత్పత్తిని పెంపొందించేందుకు ముర్రా జాతులతో స్థానిక గేదెల నాణ్యతను పెంపొందిస్తున్నారు.

గ్రామీణ పథకాలు

రాష్ట్రంలోని 14 ప్రభుత్వ శుద్ధ క్షేత్రాలలోనూ స్థానికంగా లభించే పశువులతో పాటుగా ముర్రా జాతి గేదెలను మేలు జాతి పశువులను అభివృద్ధిపరచి కీలక గ్రామాలకు, ఇతర ప్రాంతాలకు సరఫరా చేసే నిమిత్తం పోషిస్తున్నారు.

కీలక గ్రామీణపథకం క్రింద డియోనీ జాతి పశువుల అభివృద్ధి కొఱకు గ్రామీణ బ్యాంకులను నెలకొల్పారు. ఒంగోలులో మరో వీర్యపు బ్యాంకును ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇటువంటి బ్యాంకులు ఆరు ఉన్నాయి. ఇవి కీలక గ్రామీణ కేంద్రాలు, బ్యాంకులలోని కృత్రిమ పిండోత్పత్తి కేంద్రాలు కృత్రిమ పిండోత్పత్తికి పదుపాయాలుగల ఆసుపత్రుల అవసరాలను అదుకుంటాయి. కృత్రిమ పిండోత్పత్తికి సౌకర్యాలు లేనటువంటి కొండ ప్రాంతాలలోనూ, అభివృద్ధి జెందని ప్రాంతాలలోనూ జాతి కోడెలను సగం ధరకు గానీ, నాలుగవ వంతు ఖరీదుకు గాని, ఉచితంగా గానీ సరఫరా చేస్తున్నారు.

గొర్రెల పెంపకం

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 66.3 లక్షల గొర్రెలలో సగం మాంసానికి పనికివచ్చేవి. మిగిలినవి పాక్షికంగా ఉన్నికి పనికివచ్చేవి. వివిధ మేలుజాతుల గొర్రెల ద్వారా మాంసం ఉన్ని, నాణ్యతనూ, పరిమాణాన్నీ పెంపొందించే నిమిత్తం ప్రస్తుతం పనిచేస్తున్న 3 గొర్రెల పెంపకం క్షేత్రాలను, ఒక ఉన్ని పరిశోధనా కేంద్రాన్ని, 24 గొర్రెలు, ఉన్ని ప్రదర్శన కేంద్రాలను ఇతోధికంగా సాధన సామగ్రిని ఇతర సౌకర్యాలను సమకూర్చడం ద్వారా పెంపొందించారు.

1961 వ సం. లో సేకరించిన జనాభా లెక్కల ననుసరించి రాష్ట్రంలో మొత్తం 162.5 లక్షల కోళ్లు ఉన్నాయి. కాగా వీటిలో 6.6 లక్షల (4.2 శాతం) కోళ్లు మేలుజాతులవి. కోళ్ల పెంపకం పట్ల ప్రజలకు గల ఆసక్తిని, శాఖ శాఖ జరిపిన శీఘ్రతర పరిశీలన ఇవి సూచిస్తున్నాయి. భారతదేశంలో కోళ్ల ఉత్పత్తులను ఎగుమతిచేసే రాష్ట్రాలలో బహుశా ఆంధ్రప్రదేశ్, ప్రధానమైనది. ఇచ్చటనుంచి కోళ్లు, గ్రుడ్లు, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, బొంబాయి వంటి ఇతర ప్రాంతాలకు పంపబడుతూ ఉంటాయి. బాతు గ్రుడ్లు ఎగుమతిలో మన రాష్ట్రం ప్రసిద్ధి గాంచింది. ఇవి పశ్చిమ బెంగాలుకు అధికంగా ఎగుమతి చేయబడుతూ ఉంటాయి.

కోళ్ల పరిశోధన

రాష్ట్రంలో ప్రాంతీయ కోళ్ల క్షేత్రాలు, కోళ్ల పరిశోధనా కేంద్రంతో సహా 5 కోళ్ల క్షేత్రాలు, 18 జిల్లా కోళ్ల క్షేత్రాలు 19 విస్తరణ కేంద్రాలు ఉన్నాయి. ఇవి కోళ్ల పెంపకానికి సంబంధించిన ఆధునిక విధానాలలో ప్రదర్శన, శిక్షణ సంస్థలుగా వినియోగపడతాయి. కోళ్ల పెంపకందార్లకు సహాయపడతాయి. విస్తృతీకృత పౌష్టికాహార కార్యక్రమం క్రింద, 500 లకు పైగా ప్రైవేటు కోళ్ల పెంపకం యూనిట్లను నెలకొల్పడానికై 200 గ్రామాల నుంచి ఎన్నికచేసిన 600 మంది గ్రామస్థులకు శిక్షణ ఇవ్వడం, అవసరమైన సహాయం అందచేయడం జరిగింది.

ఈ సంవత్సరం మంజూరైన అప్లయిడ్ న్యూట్రిషన్ పథకం, కోళ్లను పెంచే ఆధునిక పద్ధతులలో రైతులకు, విస్తరణ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడాన్నీ 100 గ్రామాలలో సహాయక కోళ్ల పెంపకం విభాగాలను నెలకొల్పడాన్నీ లక్ష్యిస్తున్నది. కోళ్ల అభివృద్ధి మార్కెటింగ్ పథకం క్రింద కోడిపిల్లలు, సాధనసామగ్రి మొదలైనవాటిని అరువుకు అభింపజేస్తారు. ఈ సొమ్మును ఈ రైతుల నుంచి గ్రుడ్లు, కోళ్ల అమ్మకం ద్వారా సులభ వాయిదాలలో రాబడతారు.

పందులసంతతి త్వరత్వరగా అభివృద్ధి జెందుతుంది. వాటినుంచి మాంసం అధికంగా లభిస్తుంది. కృష్ణాజిల్లాలో పంది మాంసం నిలువచేసే ఫాక్టరీని నెలకొల్పడం వల్ల రాష్ట్రంలో పందుల పెంపకం అభివృద్ధి చెందుతుంది.

అంటువ్యాధులవల్ల నష్టం కలుగకుండా ఉండడానికి, వ్యాధులను నిరోధించడానికీ, రోగాలు వచ్చిన పశువులకు చికిత్స చేయడానికీ పశుచికిత్స శాలలను, ఆసుపత్రులను ఇతోధికంగా నెలకొల్పారు. గడచిన ఒక సంవత్సర కాలంలో 11 పశు చికిత్స శాలలను, 11 చిన్నరకం పశు చికిత్స శాలలను, 11 గ్రామీణ పశు చికిత్స శాలలను ప్రారంభించారు. 103 ప్రాథమిక చికిత్సా కేంద్రాలను గ్రామీణ పశు చికిత్స శాలలుగా పై స్థాయికి పెంచి వైద్య సిబ్బందిని, మందులను, సాధన సామగ్రిని సమకూర్చారు.

వ్యాధుల నిరోధన

రాష్ట్రమంతటా పశువులకు, కోళ్లకు వచ్చే వివిధ అంటువ్యాధుల నిరోధనకు అవసరమైనంతగా వాక్సిన్ మందులను లభింపజేయడానికి వీలుగా వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూటుకు అదనపు సిబ్బందిని, సాధన సామగ్రిని సమకూర్చడం జరిగింది. ఈ సంవత్సరం రూ. 8.21 లక్షలు విలువచేసే సుమారు 10 మిలియన్ మోతాదులవాక్సిన్లు ఉత్పత్తిచేసి సరఫరా చేయడం జరిగింది.

రాష్ట్రంలో రెండు పశువైద్య కళాశాలలున్నాయి. ఆంధ్ర పశువైద్య కళాశాలలో విస్తరణ విభాగాన్ని ప్రారంభించడం, కళాశాలకు అదనంగా పుస్తకాలను ప్రయోగశాల సాధన సామగ్రిని, సిబ్బందిని, అవసరాన్ననుసరించి సమకూర్చడం జరిగింది. పశుపోషణకు సంబంధించిన అంశాలపై భారత వ్యవసాయ పరిశోధన సంస్థవారు చేపట్టే కథకాలక్షేత్రమే ప్రస్తుతం పరిశోధనలు— పరిమితం చేయబడినవి. ఇలాంటి 20 పథకాలను చేపట్టడం జరిగింది. బాతులకు వచ్చే వ్యాధులపై పరిశోధనలు జరుపడం మన రాష్ట్రంలోనే ప్రథమం. ఇచ్చట పందుల వ్యాధులపై కూడా పరిశీలనలు జరుగుతున్నాయి.

ఈ ఏడాది రూ. 0.33 లక్షల వ్యయంతో కేంద్ర గోసంవర్ధక మండలి, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తాధ్వర్యంలో ప్రదర్శన—ప్రచార విభాగాన్ని నెలకొల్పారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి

నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆధునిక ప్రపంచములో ఇంజినీర్లు సాధిస్తున్న అద్భుతాలలో ఒక అద్భుతముగా చెప్పవచ్చు. ఈ ప్రాజెక్టు ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. పదేళ్లపాటు వేలాది కార్మికులు కాయ కష్టముతో చేస్తున్న నిర్మాణ కృషి, రాత్రి పగళ్ళు కురుమిట్టు గొల్పే జ్యోతుల కాంతులు మానవుల ప్రాదుర్భావాలను అపూర్వ అనిందాన్ని ఇస్తాయి. అలనాడు భగీరథుడు ఎన్నివేండ్ల తపము చేసి గంగను దివినుండి భువికి తెచ్చినాడోగాని, ఈనాడు ఏపిత్రి కృష్ణ జలాలను దెగట్టి బీడువారిన భూములను సస్య శ్యామలము చేయ అహోరాత్రులు పని చేస్తున్న ఇంజినీర్లు, కార్మికుల అమేయమైన పరిశ్రమ కళ్లారా కను చూడవచ్చు ప్రాజెక్టు నిర్మాణము చేయ ప్రారంభించిన వేండ్లలో 66 లో రెండున్నర లక్షల ఎకరాలకు ముందు నీళ్లు అందలోతున్నాయి.

ఈ ప్రాజెక్టు వ్యయము అంచనా 140 కోట్ల రూపాయలు. ఈ ఆగస్టు చివరకు రు. 64 కోట్ల 26 లక్షలు ఖర్చు అయినది. మూడవ ప్రణాళికలో దీనికి కేటాయించిన సొమ్ము రు. 50 కోట్లు. ఇవి గాక మరో 12 కోట్ల రూపాయలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రాన్ని కోరింది. ఇంతవరకు పదిలో కడుతున్న నిర్మాణము గరిష్ట ఎత్తు 544 అడుగులు. కనీస ఎత్తు 300 అడుగులు వున్నది. నదీ గర్భము సముద్ర మట్టానికి సగటున 240 అడుగుల ఎత్తు ఉన్నది. ఇంతవరకు డాము నిర్మాణము మాటికి 63 వంతులు పని పూర్తి అయినది. డాము నిర్మాణానికి వ్యయం రు.47 కోట్ల 34 లక్షలు అయిఉండగా, ఇంతవరకు 35 కోట్ల 81 లక్షలు వ్యయము అయినది. కుడికాల్వ వ్యయము 47 కోట్ల 74 లక్షలు ఉండగా ఇంతవరకు 16 కోట్ల 21 లక్షలు అయినది. ఎడమ కాల్వ వ్యయము రు. 44 కోట్ల 15 లక్షలుకు ఇంతవరకు రు. 12 కోట్ల 24 లక్షలు అయింది. డాము స్పిల్‌వే 510 అడుగుల ఎత్తున అమరుస్తున్నందున కాలవలు 490 అడుగుల ఎత్తు నుంచి తీసుకొని వెడతారు. ఈ ప్రాజెక్టులో యకరానికి రు. 150 లు వ్యయము చేసే ఒక యకరము స

తూర్పుగోదావరిలో 112 గ్రామాలకు వరదెబ్బ

—కలెక్టరు వివరణ

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, అక్టోబర్ 30: తూర్పుగోదావరిజిల్లాలో ఇటీవలి వరదలవల్ల మొత్తము 112 గ్రామాలు దెబ్బతిన్నవనీ, తుని లూకాలో 30 వేల ఎకరాల వంటపొలాలు మునిగి పోయాయని జిల్లాకలెక్టరు డా. రామ్ కె. వేపా నిన్న ఇక్కడ చెప్పారు.

లంకల ఇంజా క్రింది విందలను తెలియజేశారు: పెద్దాపురం, పిఠాపురం, తుని, కాకినాడతాలూకాలు, కాకినాడపట్టణం వరదల వల్ల దెబ్బతిన్నవి. 45 మేకలు చనిపోయాయి మొత్తం 1200 కుటుంబాలవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోయారు.

వరసీవట్నం, తుని, కాకినాడ, కాకినాడ, సామర్లకోటమధ్య రోడ్లు తెగిపోయినవి. నష్టము రు 2½ లక్షలు వుంటుందని అంచనా వేయబడింది. చిన్నవీటివల్లు, చెరువులు, కాల్వలు మొత్తము 74 దాకా తెగిపోయినవి. నష్టము రు 1 లక్ష వుంటుందని అంచనావేశారు.

గొల్లప్రోలులో మెరవ వంట పూర్తిగా నాశనమైంది. వరిపంట 50 శాతం దెబ్బతిన్నది. ఈ నష్టము సుమారు రు 3 లక్షలుంటుందని అంచనా.

ఒక్కొక్క ఇటికి రు 30 మొదలు రు 50 దాకా సహాయాన్ని కలెక్టరు మంజూరు చేశారు. ఇంతవరకు 13 బస్తీలబియ్యం వరద బాధితులకు పంచారు.

జిల్లాలో వరదలవల్ల మొత్తం రు 8 లక్షల విలువకు నష్టం సంభవించినదని అంచనా."

ఏలేరుకు రిజర్వాయర్ వుండాలని, ఏలేరు వరదలవల్ల రాజోలు తాలూకాకూడా కొంచెంగా దెబ్బతిన్నదనీ కలెక్టరు అన్నారు.

"ఏలేరు ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన దానిని తృతీయ ప్రణాళికలో చేర్చలేదు. 4 వ ప్రణాళికలో చేర్చబడుతుందని ఆశిస్తున్నాను." అని కలెక్టరు అన్నారు.

కాకినాడ పురపాలక సంఘము ఛైర్మన్ శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షతన సమావేశమై, ఏలేరు వరద బాధితులు సహాయనిధికిగాను రు.10 లేలు మంజూరుచేసింది. ఈమంజూరును రాష్ట్రప్రభుత్వము ఆమోదించవలసి వున్నది. ఇక్కడ గాంధీనగర్, రామారావుపేట, ఎర్రిన్ పేట, ఫ్రెజర్ పేటలలో వరద బాధితులకు శ్రీ భమిడిపాటి సత్యనారాయణమూర్తి అన్నము, సాంబారు పంచిపెట్టారు.



మద్రాసులోని రాజాజీ హాలులో సోమవారం ప్రారంభమైన అఖిల భారత మేయర్ల సభకు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రారంభోత్సవం చేశారు. కాన్పూరు మేయరు శ్రీ ఇందర్ సింగ్, తిరువేంద్రం, అలహాబాదు మేయర్లు కూడా ఈ ఫొటోలో వున్నారు.

ప్రజారోగ్య పనుల ఇంజనీర్ల విధులు

సుశీలానయ్యర్ హితవు

నాగపూర్, అక్టోబరు 29: నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించే ఇంజనీర్లు, శిక్షణ సంస్థలు, పరిశోధనా సంస్థల్లోని అధ్యాపకులు మధ్య ఎక్కువ సమన్వయ అవసరమని, ఆ విధంగా ఉన్నప్పుడే పుస్తక విజ్ఞానాన్ని ప్రయోగాత్మక ప్రతిభ, శాస్త్రీయ దృక్పథంతో మేళవించటం సాధ్యమవుతుందని కేంద్ర ఆరోగ్యమంత్రి డా. సుశీలానయ్యర్ విజ్ఞప్తి చేశారు. దేశం యిప్పుడు ఒకపెద్ద ప్రజారోగ్య ఇంజనీరింగు కార్యక్రమాన్ని చేపట్టియున్నందున అది మరింత అవశ్యమని వారన్నారు.

నేటి ఉదయం వారిచేత కేంద్ర ప్రజారోగ్య ఇంజనీరింగు పరిశోధనా సంస్థ నిర్మాణం చేసిన నమ్మేళనానికి ప్రారంభోత్సవం జరుపవలసి ఉండెను. కాని వారు రాలేకపోయినందున వారి ఉపన్యాసాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి డా. డి. ఎస్. రాజు చదివారు.

గ్రామీణ ప్రజలకు సురక్షితమైన మంచి నీటిని కనీస పరిమాణంలో నైనా సరఫరా చేయటం అత్యవసరమని డా సుశీలా నయ్యర్ అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్మాణాలు, మురుగునీటి పారుదల సౌకర్యాల నిర్మాణాలుకూడా అంత అవసరమైనవే నని వారు తెల్పారు. ఈ పౌరకార్యాలను కల్పించటానికి రు 1500 కోట్లు ఖర్చిపుతుందని, జనాభా పెరిగిన కొద్దీ ఈ కార్యక్రమం పెరుగుతూ ఉంటుందికాబట్టి ఈ సంఖ్యను తరాలుగా తీసుకోవటానికి సిద్ధపడని వారు వెల్లడించారు. నవభారత నిర్మాణంలో ప్రజారోగ్యపనుల ఇంజనీరుకు అతి ముఖ్యమైన పాత్రఉన్నదని వారు వివరించారు.

ప్రజారోగ్య పనుల ఇంజనీర్లు, పట్టణ, గ్రామీణ పరకాల రచయితలు సహకరించి పని చేయాలని వారు విజ్ఞప్తిచేశారు.

డి. ఎం. కె. మాటల్లో చేతల్లో వైరుధ్యం

అన్నాదురై ఆదితప్పాడని భక్తవత్సలం విమర్శ

వెల్లూరు, అక్టోబర్ 29: ద్రావిడ మున్నేట్రకళగం తనకు ప్రజాస్వామ్య పద్ధతులలో విశ్వాసం వున్నదని ఒకవైపు చెబుతూ మరొకవైపు హిందీ వ్యతిరేకోద్యమంతో రాజ్యాంగాన్ని దగ్ధంచేయటం కేంద్రప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగు చేయటం ప్రధానంగా పెట్టుకోవటం పరస్పర విరుద్ధంగా వున్నదని ముఖ్యమంత్రి ఎం. భక్తవత్సలం అన్నారు.

రాజ్యాంగాన్ని దగ్ధం చేయటం దేశద్రోహమనీ, అవమానకరమైన పనులు చేయబోమని అన్న శ్రీ అన్నాదురై, మాటతప్పి జాతి ప్రతిష్టకే అవమానకరమైనవని చేయబోతున్నారనీ ఆయన అన్నారు.

ద్రావిడనాడు అన్న వ్యాన్ని వదులుకొన్నట్లే ఈ రాజ్యాంగాన్ని దగ్ధంచేసే కార్యక్రమాన్ని కూడా ఆపార్టీ విరమించుతుందనే తాము ఆశిస్తున్నట్లుకూడా శ్రీ భక్తవత్సలం అన్నారు.

భారత్ సేవక్ సమాజ్‌లో కొత్తవారికి ప్రవేశం

బెంగుళూరు, అక్టోబర్ 29: భారత్ సేవక్ సమాజ్ రాజకీయ సంఘం, రాజకీయ పార్టీకాని కాదని అందులో అందరూ చేరవచ్చునని నేటి సాయంత్రం సమాజ్ సమావేశంలో ప్రసంగిస్తూ, రేడియాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా చెప్పారు. సమాజ్‌లో ఎక్కువమంది కాంగ్రెస్ సభ్యులు ఉన్నారంటే దానికి కారణం కాంగ్రెసులో స్వార్థాన్ని విడిచిపెట్టి త్యాగాలుచేసేవా లనేకులు ఉండటమేనని వారు తెల్పారు. సమాజ్‌లోని ప్రతి ఒక్కరు నిస్వార్థసేవను చేయాలని వారు కోరారు.

కొత్తవారికి చేయవలసిన పనిని చూపిస్తే సమాజ్‌లో చాలామంది చేర్తారని, సమావేశం ఈ అంశాన్ని పరిశీలించి సమాజ్‌కు ఎక్కువమందిని ఆకర్షించటానికి ప్రయత్నించాలని వారు సూచించారు.

సమాజ్ ఇతర సాంఘిక సంస్థలతో సహకరించి తన కార్యకలాపాలను జరపాలని వారు సూచించారు.

నవంబర్ 2 న ఢిల్లీకి సువన్న ఫౌమా రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 29: లావోస్ ప్రధానమంత్రి సువన్న ఫౌమా నవంబర్ 2 న మాస్కోనుంచి ఢిల్లీ వస్తారని వచ్చి ఐదు రోజులపాటు మనదేశంలో ఉండి నవంబర్ 6 న వెళ్ళిపోతారని ఇవాళ అధికారికంగా వెల్లడింపబడింది.

ఫౌమా వెంట ఆయన సతీమణికూడా ఢిల్లీ వస్తారు. ఢిల్లీలో ఉండగా ఫౌమా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకుని లావోస్ పరిస్థితి పరిస్థితులు.

సువన్న ఫౌమాదేశం వచ్చి 2 రోజులైంది. పునర్వ్యవస్థీకరణ సమితి సమావేశానికి హాజరై అక్కడినుంచి పారిస్ వెళ్ళారు. పారిస్‌నుంచి మాస్కోకు వెళ్తారు.

మాస్కోకు డాంగే ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టోబరు 29: భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎ డాంగే, సోవియట్ (రష్యా) యూనియన్ కాంగ్రెస్‌లో పాల్గొనడానికి ఇవాళ మాస్కోకు బయలుదేరివెళ్లారు. డాంగే అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శికూడా.

అయనవెంట అ. భా. ట్రేడ్‌యూనియన్ కార్యదర్శి శ్రీ కె. జి. సత్యనారాయణ కూడా మాస్కోకు వెళ్లారు.

డాంగే మాస్కోనుండి నవంబర్ రెండవ వారంలో తిరిగివస్తారు.

పంచాయతీ అధ్యక్షుల తొలగింపు

హైదరాబాద్, అక్టోబరు 29: శ్రీ చలసాని గోవిందరావును గుడివాడ తాలూకా చిరివింతల పంచాయతీ అధ్యక్షపదవినుండి, శ్రీ జల్లా లక్ష్మీనారాయణను కైకలూరుతాలూకా పోరుమామిళ్ల పంచాయతీ అధ్యక్షపదవినుండి నవంబరు 16 నుండి తొలగించారని గుడివాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వుత్తర్వు చేశారు.

మెంగుళూరు - పెనంబూర్ రైలుమార్గం నిర్మాణంప్రారంభం

మెంగుళూరు హాసన్ మార్గంలో ఒక భాగం

మెంగుళూరు, అక్టోబరు 30: మెంగుళూరునుంచి పెనంబూర్ రేవువట్నాన్ని కలుపుతూ నిర్మించదలచిన 15 మైళ్ళ రైలు మార్గానికి, రైల్వేమంత్రి శ్రీ దానప్ప ఇవాళ శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంలో శ్రీ దానప్ప మాట్లాడుతూ మంగళూరు-హాసన్‌లమధ్య 128 మైళ్ళ పొడవున నిర్మించబోయే రైలు మార్గంలో ఈ 15 మైళ్ళ రైలుమార్గం ఒక భాగమని చెప్పారు.

మంగుళూరునుంచి పెరంబూరు రేవుకు దూరం 6 మైళ్లే అయినా, సమర్థంగా నిర్మించబడిన పట్టణాప్రాంతంగుండా రైలు మార్గం పోవడానికి వీలుగా లేనందున, రైలు గ్రిడ్ స్థితికూడా అనువుగా లేనందున, చుట్టు తిరుగుడుగా 15 మైళ్ళ మార్గం వేయాల్సి వచ్చినదని ఆయన తెలియజేశారు.

"దీన్ని మీటర్‌గేజిమార్గంగా నిర్మించడానికి ప్రధానమైన కారణం చిక్కనాయకనహల్లి, చిత్తల్‌దుర్గ్ ఇంకా ఆ పరిసర ప్రాంతాలనుంచి ఏటా 20 లక్షల టన్నుల ఇనుప ఖనిజం మెంగుళూరురేవుద్వారా ఎగుమతి అవుతోందిగాబట్టి అందుకు అనువుగా రైలు మార్గం ఉండేట్లు మాడటమే. ఇప్పుడు ఈ ప్రాంతాలన్నీ మీటర్‌గేజితోనే ఉన్నాయి. హాసన్‌నుంచి మెంగుళూర్‌కు బ్రాడ్‌గేజి వేసేట్లయితే, హాసన్‌లో ఇనుపఖనిజాన్ని యావత్తు మీటర్‌గేజినుంచి బ్రాడ్‌గేజి వాగన్లలోకి మార్చాల్సివుంటుంది. వివరీతమైన ఖర్చు తగలడమేగాక అవని సాధ్యమయ్యేదికూడా కాదు."

"అయితే ఉత్తరోత్తరా, అవసరమైతే దీనిని బ్రాడ్‌గేజిగా మార్చే విషయం రైల్వే అధికారుల దృష్టిలో ఉంది."

"ఇప్పుడు నిర్మిస్తున్నదానితోపాటు, మొత్తం ఈ రైలుమార్గం నిర్మాణానికి 23½ కోట్లు ఖర్చు అంచనా వేయబడింది. ఈ రకంగా మెంగుళూరు రేవుకు, బ్రాడ్‌గేజి, మీటర్‌గేజి సదుపాయం ఏర్పడుతూంది. రేవు అభివృద్ధి పనులు పూర్తి అయేనాటికి, మీటర్‌గేజి నిర్మాణంకూడా పూర్తికావాలని రైల్వేబోర్డు సంకల్పం" అని శ్రీ దానప్ప వివరించారు.

దేశంలో కొత్త రైలుమార్గాలు నిర్మించాలన్న కోర్కెలనంగతి ప్రస్తావించి, "ఇప్పుడు 36 వేలమైళ్ల రైలుమార్గం ఉన్నా, దేశం విస్తీర్ణాన్ని, జనాభానుబట్టి మాస్తే సరిపోనిమాట నిజమే కాని ఈ విషయాన్ని ప్రాంతీయ ప్రయోజనాల దృష్ట్యాకాక దేశం మొత్తం అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలని శ్రీ దానప్ప అన్నారు.



ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కవులూరుపద్ద ఖుడమేరు వరద బాధితులను పరామర్శించారు.

92 వేల ఎకరాల వరిపైరు మీరపంట మునుగు

చీరాల ప్రాంతంలో వరదలవల్ల నష్టం

చీరాల, అక్టోబర్ 30: 80 వేల ఎకరాల వరిపైరు, 12 వేల ఎకరాల మెరవంట పూర్తిగా వరదనీట మునిగిపోయింది. తత్ఫలితంగా ఈ రెండుపంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. ఈ పైర్లలో కొంతైనా దక్కించుకోవచ్చనే ఆశాభావాన్ని వ్యవసాయశాఖ నిపుణులు వెల్లడిస్తున్నప్పటికీ, రైతులు మాత్రము ఆశ వదులుకున్నారు.

బాపట్ల, పెద్ద గంజాం మధ్యన 50 వేల ఎకరాల ప్రాంతము జలమయంగా వున్నది. ఒక్క చేటపాలెం పంచాయతీసమితి ప్రాంతంలోనే 30 వేల ఎకరాల వరిపైరు బాగా దెబ్బతిన్నది. 10 వేల ఎకరాలలో పంట ఏ మాత్రమురాదు.

ఏలూరు తాలూకాలో 26 గ్రామాలకు నష్టం

ఏలూరు, అక్టోబరు 30: ఈనెల 26 న బుడమేరు ఎడమగట్టుకు కొనికిపద్ద గండి పండినందున పెద్దపాడు సమితి ప్రాంతంలో 8 గ్రామాల్లోకి పూర్తిగా వరదనీళ్లు వచ్చాయి. కొనికి గ్రామంలోని 100 కుటుంబాలవారు పాయుడుగూడెంకు వెళ్లిపోవలసి వచ్చింది' కనికి గుడిపాడు; బంటుమిల్లి, కళింగపేట, శీషచలపురం, రామచంద్రపురం, పద్దిగూడెం గ్రామాల తాలూకు 504 కుటుంబాలవారు కష్టనష్టాలకు లోనయ్యారు' 4 వేల ఎకరాలపైరు 4–6 అడుగుల లోతు నీళ్లలో మునిగివున్నది.

ఏలూరు తహసీల్దారు శ్రీ కె. నాగేశ్వరరావు వరదప్రాంతాన్ని గత సాయంత్రం సందర్శించారు. వరదబాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడంద్వారా సహాయపర్చుతున్నారు. (స్వ. వి.)

ఏలూరులో కిలో బియ్యం 63 న.పై.లు

ఏలూరు, అక్టోబరు 30: రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి ఈ నెల 26 న ఏలూరు రైసుమిల్లర్ల సంఘం ప్రతినిధులతో జరిపిన చర్చల ఫలితంగా, కిలో 1 కి 63 న. పై. ల రేటుతో బియ్యం విక్రయించడానికి రైసుమిల్లర్లు అంగీకరించారు.

వచ్చిన బెంగాల్‌కు బియ్యం ఎగుమతి చేయడము జరుగుతున్నదన్న కారణంగాబియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ధీర్వాదులు వచ్చాయనీ, స్థానికంగా వాడుకునే బియ్యం పశ్చిమ బెంగాల్‌కు ఎగుమతి అయ్యే బియ్యంకాదు గనుక బియ్యంధర పెంచడం సమర్థనీయంకాదని శ్రీ బలరామిరెడ్డి రైసు మిల్లర్ల ప్రతినిధులకు చెప్పారు. పశ్చిమ బెంగాల్‌కు బియ్యం ఎగుమతి ఆపివేయడమైనదనికూడా మంత్రి చెప్పారు.

భారతీయ కార్మికులపై పాక్ సైనికుల కాల్పులు

పూంచ్ కాలువ మళ్లింపు కట్టవద్ద దుండగిం

జమ్ము, అక్టోబరు 29: పూంచ్‌కాలువ మళ్లింపుకట్టను మరమ్మతు చేస్తున్న భారతీయ కార్మికులపై పాకిస్తాని సైనికులు నిత్యం కాల్పులు జరుపుతున్నారని ఇక్కడలు అందుతున్నవార్తలు తెల్పుతున్నాయి. ఆ కట్టకు పాకిస్తానీలే కొన్నిరోజులక్రితం గండికొట్టారు.

పూంచ్ పట్టణానికి ఉత్తరంగా యుద్ధ విరమణరేఖమీద బేర్ ల్వాపద్ద మళ్లింపు ప్రాంతాన్ని పరిశీలించడానికి వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు అక్కడ పాకిస్తానీ సైనికులు నిర్మించుకున్న తుపాకి స్థావరాలను చూచారు.

పాకిస్తానీలు మొట్టమొదటిసారిగా ఈ మళ్లింపుకట్టను అక్టోబరు 22 వ తేదీన పడగొట్టారని ఈ అధికారి తెల్పారు. దానిని 23 వ తేదీన మరమ్మతుచేయగా, ఆరాత్రే నాలుగైదు వందలమంది పాకిస్తానీలు వచ్చి మళ్లీ ధ్వంసంచేశారు. ఆతరువాత వారు అఖిలాబాద్‌నుంచి జయలుదేరే లేదర్‌నల్లా మార్గాన్ని మళ్లించారు.

మళ్లింపుకట్టను పాకిస్తానీలు నాశనం చేసినందువల్ల పూంచ్ పట్టణానికి విద్యుత్ సరఫరా నిల్చిపోయింది. ఒక వారంరోజులలో తిరిగి విద్యుత్‌సరఫరా చేయవచ్చునని అధికారులు ఆశిస్తున్నారు.

చైనా ఆరోపణలు పచ్చి అబద్ధాలు

విమానాల అతిక్రమణపై పెకింగ్ ఆక్షేపణలకు ఢిల్లీ సమాధానం

న్యూఢిల్లీ, అక్టోబరు 29: భారతవిమానాలు చైనా అకాశపరిధిని అతిక్రమించినట్లు పెకింగ్ చేసిన ఆరోపణలన్నీ పచ్చిఅబద్ధాలని ఢిల్లీ ఖండించింది.

చైనా ఈనెల 16, 17 తేదీలలో ఈఆరోపణలు చేస్తూ రెండుపత్రాలను భారత్‌కు అందజేసింది. వాటికి జవాబుగా ఈనెల 19, 23 తేదీలలో భారత్ చైనాకు రెండుపత్రాలను అందజేసింది. ఇటువంటి అబద్ధాలను ప్రచారంచేయటం చైనాకు పరిపాటి అయిపోయిందనీ భారతదేశంలో భాగంగానే అది తనకు చెందినట్లుగా చెబుతోందనీ, పరిహద్దు పొడవునా తన స్థైనిక సమీకరణలనూ, కార్యకలాపాలనూ కప్పిపుచ్చుకోవటానికే అది ఈవని చేస్తోందనీ ఈ పత్రాలలో భారతదేశం స్పష్టం చేసింది. చైనా విమానాలే భారతదేశపు ఆకాశ పరిధిని పదేపదే అతిక్రమిస్తున్నవనీ, చైనా సేనలు భారతదేశంలోని విస్తీర్ణప్రాంతాలను ఇంకా బలాత్కారంగా ఆక్రమించివున్నవనీ కూడా ఈ పత్రాలలో తెల్పబడింది.

డాక్టర్ వీరారెడ్డి

మద్రాసు, అక్టోబర్ 30: డాక్టర్ హెచ్. టి. వీరారెడ్డి (ఎఫ్. ఆర్. సి. ఎస్) ఈ నెల 24 వ తేదీన విదేశ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. స్టాన్లీ ఆస్పత్రిలో గౌరవ సర్జన్, సర్జరీలో క్లినికల్ ప్రొఫెసరు, సర్జరీసిద్ధాంత ప్రయోగాలులో గౌరవ ప్రొఫెసరుగా వుంటున్న శ్రీ వీరారెడ్డి ఇంగ్లండు అమెరికాలలో 'థొరాసిక్ సర్జరీ'ని పరిశీలిస్తారు. విమానాశ్రయంలో వారికి వీడ్కోలు చెప్పినవారిలో ఆంధ్రక్రైస్తవ సంఘాధికులు శ్రీ శివలింక శంభు ప్రసాద్, శ్రీ బి. యస్. రెడ్డి, డాక్టర్లు సి. నరశివం, శాం. జి. పి. మోసెస్, డి. గోవిందరెడ్డి, శ్రీ హెచ్. జె. ప్రిన్స్, శ్రీ కె. సి. ముకర్జీ ఇంకా అనేక బంధు మిత్రులు వున్నారు.

ప్రొద్దుటూరులో దసరా ఉత్సవాలు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 29: ఇక్కడ శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆలయములో 'దేవీకి విశేష అలంకారములు చేసి. అర్యవైశ్య సంఘము వారు దసరా ఉత్సవాలను వైభవముగా జరిపారు. 27 వ తేదీరాత్రి జరిపిన పూలంతొట్టి ఉత్సవానికి చుట్టుపట్లనుండి వచ్చిన జనంలో పట్టణమంతా క్రిక్కిరిసిపోయింది.

రాయల పరిషత్‌వారు సీర్వహిందిన సాహిత్యోత్సవముల సందర్భంగా 24, 29, 26 తేదీలలో దేవీమాహాత్మ్యము, మహాభారత విశేషము, పాండురంగ మాహాత్మ్యము అన్న విషయాలపై శ్రీయుతులు గొల్లాపిన్ని వాసుదేవశాస్త్రి, వెల్లాల వేంకటశేషశాస్త్రి, గారిపెద్ది రామసుబ్బ శర్మగార్లు ఉపన్యసించారు. 26వ తేదీన విజయకుమార్ పిక్చర్ ప్యాలెస్ ప్రాంగణములో జరిగినసభకు శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి అధ్యక్షత వహించారు. స్వ. వి.)

భూ సంస్కరణలు

త్వరలో పరిశీలనసంఘం

న్యూఢిల్లీ, అక్టోబరు 30: నవంబర్ 8, 9 తేదీలలో యిక్కడ సమావేశం కానున్న జాతీయ అభివృద్ధి మండలి వివిధ రాష్ట్రాలలో భూస్వామ్య సంస్కరణలు ఎంతవరకు వచ్చినవో పరిశీలించేందుకై అఖిలభారతస్థాయిలో ఒక సంఘాన్ని నియమించనున్నది.

ఈ విషయాన్ని ప్రణాళికాసంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు తెల్పింది. ఉన్నతాధికార సంఘ నిర్మాణానికి ఇదమిత్థమైన ప్రతిపాదనలను చేయడానికి అనిధంగా వ్యవధి యిచ్చినట్లయింది.

కొందరు ముఖ్యమంత్రులు, భూస్వామ్య సంస్కరణలపై ఆచెమాయిషీ వహిస్తున్న మంత్రులు కొందరు కొత్త కమిటీలో వుండగలరని, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు అధ్యక్షుడుగా వ్యవహరించగలరని తెలుస్తున్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి ఆశించిన ఆహారోత్పత్తి సాధించడానికి నిలుగా భూస్వామ్య సంస్కరణలను శీఘ్రంగా అమలు పరచేందుకు ఈ కమిటీ సలహాలు యివ్వగలదు.





మద్రాసు వార్తలు

1963-64 కు మేయరు ఎన్నిక

మద్రాస్, అక్టోబర్ 30: మేయరు ఎన్నిక నిబంధనల ననుసరించి 1963–64 సంవత్సరానికి నగరపాలకసంఘం బ్రాహ్మణ కవున్సిలర్‌ను మేయరుగా ఎన్నుకోవలసివుంది. కవున్సిల్లో యిరుగురు బ్రాహ్మణసభ్యులు వున్నారు. అందులో ముగ్గురు కాంగ్రెసు పక్షానికి ఒకరు మునిసిపలు సంక్షేమ సంఘానికి, మరొక స్వతంత్రుడు వున్నారు. మూడు సంవత్సరాలనుండి వరసగా మేయరు పదవిలో వుంటున్న డి. యం. కె. లో బ్రాహ్మణసభ్యు లెవరూలేరు.

కార్పరేషన్‌కు మేయరు అభ్యర్థన

మద్రాస్, అక్టోబర్ 30: తాము రష్యా యాత్రను విరమించుకున్న కారణాలను వివరిస్తూ మేయరు శ్రీ జి. కుచేలర్ కవున్సిల్‌కు ఒక నివేదిక సమర్పించి తాము రష్యావెళ్ళి వచ్చుటకు అయ్యే ప్రయాణ ఖర్చులను మంజూరు చేయించవలసిందిగా కోరారు. కవున్సిల్ ఖర్చులు మంజూరుచేస్తే నవంబరు 6 7 తేదీలలో జరుగబోయే రష్యావెళ్ళి కొత్త మేయరు ఎన్నిక తేదీలోగా తిరిగి వస్తానని ఆయన చెప్పారు.

త్యాగరాయచెట్టి విద్యాసంస్థల అధ్యక్షుడు

యం. జి. ఆర్. ఎన్నిక

మద్రాసు అక్టోబర్ 30: ప్రఖ్యాత సినిమానటుడు శ్రీ యం. జి. రామచంద్రన్ త్యాగరాయచెట్టి విద్యాసంస్థల అధ్యక్షుడుగా ఎన్నికైనారు. వారిపేరును ఎమ్మెల్యేలు నగరపాలక సంఘం పతినిధులు శ్రీ టి. గోవిందస్వామి ప్రతిపాదించగా శ్రీ సంబంధవ్ బలపరచారు. త్యాగరాయచెట్టి విద్యా సంస్థ నగరములోని చాకలిపేటలో ఒక కళాశాలను ఒక ఉన్నత పాఠశాలను నిర్వహిస్తున్నారు.

విందు

మద్రాసు, అక్టోబర్ 30: మద్రాసు కార్పొరేషన్ 276 వ ప్రారంభోత్సవ దినోత్సవం సందర్భంగా మద్రాసుమేయరు శ్రీ కుచేలర్ గతరాత్రి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, అఖిలభారత మేయర్ మండలి సభ్యులకు గౌరవార్థం రాజాజీహాలులో విందు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం రాగా శ్రీ కుచేలర్ ఎదురేగి స్వాగతం చెప్పారు. విందు అనంతరం భరతనాట్య ప్రదర్శన జరిగింది.

ఆంధ్ర గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు మినహా ఆంధ్రప్రదేశ్ కంతటికి డిస్ట్రిబ్యూటర్లు.
మెసర్స్ ప్రగతి ఏజెన్సీస్, విజయవాడ.

స్వాతంత్ర్య రక్షణకు కలిసి కట్టుగా కృషి

కాంగ్రెసు వాదులకు శ్రీ శాస్త్రి హితవు

మంగళూరు, అక్టోబరు 29: సరిహద్దులలో నెలకొన్న "విషమ" పరిస్థితిదృష్ట్యా, మన స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని సంరక్షించుకునేందుకు, దేశసౌభాగ్యంకోసం పార్టీ తలనుగురించి కలిసికట్టుగా కృషి చెయ్యవలసిందని మాజీ దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేశారు.

పాకిస్తాన్ ఒప్పందాలద్వారా అమెరికాతో సన్నిహిత సంబంధంకల పాకిస్తాన్ కేవలం భారతదేశంమీద దాడిచేసి, దుష్ప్రచారం సాగించేందుకే చైనాతో చేతులుకలిపిందనీ, ఇదే చాలా ఆశ్చర్యకరమైన విషయమనీ శ్రీ శాస్త్రి కాంగ్రెసు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలియజేశారు.

"ప్రజాస్వామ్యంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని సాధించడానికి మనం చేస్తున్న ప్రయత్నమైన ప్రయోగంలో చైనా — పాకిస్తాన్లు రెండిటికీ ఆసక్తి లేదు. పారిశ్రామిక, ఆర్థిక, సాంఘికాభివృద్ధి కార్యక్రమాలనుంచి మన దృష్టిని మరల్చడానికి అవి ప్రయత్నిస్తున్నాయి" అని ఆయన వివరించారు.

కాంగ్రెసు పార్టీలో అధికారవర్గానికి, వ్యవస్థాపక వ్యవహారాలవర్గానికి మధ్య సామరస్యం అవసరమని శ్రీ శాస్త్రి హితవు చెప్పారు. ప్రతిరాష్ట్రంలోనూ ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మరో ఇద్దరు వ్యవస్థాపక వ్యవహారాల విభాగంవారు సమన్వయసాధన సంఘాలు ఏర్పాటు కావాలనీ, ఈ సంఘాలకు ముఖ్యమంత్రులు అధ్యక్షులుగా వ్యవహరించాలనీ ఆయన సూచించారు. ఈమధ్య జరిగిన చాలా సమస్యలు [illegible] ఏమని అభిప్రాయపడుతున్నామన్నారు.

అఖిలభారత కాంగ్రెసుసంఘం ఈమధ్య సమావేశమైనప్పుడు పార్టీ క్రమశిక్షణకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను, అలాంటివే మరికొన్ని ఇతర అంశాలను చర్చించగలదని శ్రీ శాస్త్రి చెప్పారు.

[illegible] కొకరోజునగాని, లేదా [illegible] 15 రోజులకొకరోజునగాని తమను [illegible] అవకాశం ప్రజలకు కలిగించి, వారి సమస్యలను తీర్చడానికి కాయకల్పలా పాటుపడాలనీ, దీనివల్ల దేశంలో చక్కని వాతావరణం నెలకొంటుందనీ సంఘానికి సూచించారు.

ప్రభుత్వ విధానాలను బహిరంగంగా సమర్థించే ధోరణి కొందరు కాంగ్రెసు సభ్యులలో కనిపిస్తున్నందుకు శ్రీ శాస్త్రి విచారం వ్యక్తం చేశారు.

"శాసన సభలోగాని, లేక ఇతరత్రాగాని ప్రభుత్వాన్ని విమర్శించే ప్రజాస్వామికహక్కు ప్రతిసభ్యునకు ఉంది. అయితే ఈ హక్కును పార్టీని బలహీన పరచేందుకు వినియోగించకూడదు." అని ఆయన విశదంచేశారు.

గాంధీజీ ఇచ్చిన శిక్షణ

గాంధీజీ తమకు ఇచ్చిన శిక్షణ నిస్వార్థ సేవను, త్యాగనిరతిని అలవరచిందనీ, ఆ సంప్రదాయాన్ని అనుసరించే తాము పదవులనుంచి తప్పుకున్నామనీ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇక్కడొక విందు సందర్భంలో మాట్లాడుతూ తెలియజేశారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప గౌరవార్థం సహకార సంస్థలు ఈ విందును ఏర్పాటు చేశాయి.

అధికారంలో ఉన్నవారు అట్టేకాలం దానివే (అధికారాన్నే) అంటిపెట్టుకుని ఉండటం మంచిదికాదని చెబుతూ శ్రీ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు: "ఇతరదేశాలలో ప్రభుత్వాలు బర్తరఫ్ అయినప్పుడో, సైనిక తిరుగుబాటులుగాని, విప్లవాలుగాని సంభవించినప్పుడో మంత్రివర్గాలలో ఇలాంటిమార్పులు వస్తుంటాయి. ఇప్పుడు మనదేశంలో వచ్చిన మార్పులు మన విశిష్టతను తెల్పుతున్నాయి. అందువల్లనే విదేశీయులు, వ్యాఖ్యాతలు భారతదేశంలో వచ్చిన మార్పులను ఈనాటికికూడా స్పష్టంగా వివరించలేక పోతున్నారు."

రష్యాకు 1200 టన్నుల అరటిపండ్లు

బొంబాయి, అక్టోబర్ 29: ఇవాళ ఇక్కడినుండి ఒక జర్మన్ నౌకలో రష్యాకు 1200 టన్నుల పచ్చ అరటిపండ్లు ఎగుమతి అయినాయి. ఇదే మొదటి ఎగుమతి.

ఈ సందర్భంలో జరిగిన ఉత్సవంలో మహారాష్ట్ర సహకారశాఖ మంత్రి, ప్లాస్టిక్ సంచులలో నింపిన జలగాన్, బార్డోలి అరటి పండ్లనూ తన చేతిమీదుగా లాంఛనంగా ఓడలోకి ఎక్కించారు.

మహారాష్ట్ర సహకార మార్కెటింగ్ సంఘానికి 'ప్రాడింటార్స్' అనే సోవియట్ సంస్థకుమధ్య క్రితం డిసెంబర్లో కుదిరిన ఒప్పందానుసరించి ఈ ఎగుమతి ప్రారంభమైంది.

ఈ సహకార మార్కెటింగ్ సంఘం డైరెక్టర్ కుంకర్ణి ఎగుమతి అధికారి కామత్, పండ్ల సముద్రపు రేవు అయిన ఒడెస్సాకు నిమాటంలోవెళ్ళి, లాంఛనప్రాయంగా సరకు బన్నుచేయుతారు. నౌక నవంబర్ 10 న ఒడెస్సా చేరుతుంది.

ఆ తరువాత వీరు మాస్కోవెళ్లి 10 వేల టన్నుల అరటిపండ్ల ఎగుమతి విషయమై సంప్రతింపులు జరుపుతారు.

శాంతియుత సహజీవనం

రష్యా, శ్రీలంకలమార్గంపై కృశ్చేవ్ వ్యాఖ్య

మాస్కో, అక్టోబరు 29: భిన్న సాంఘిక వ్యవస్థలుకల రాజ్యాలు శాంతియుత సహజీవన సూత్రాలను పాటిస్తున్నట్లు సోవియట్ రష్యా శ్రీ లంకకు ధ్రువపరచినదని సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ లంకప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే రష్యాలో అధికార పర్యటన ముగించుకొని నేడే స్వదేశానికి తిరిగి వెళ్ళారు. శ్రీ క్రుశ్చేవ్ ఆమెకు స్వయంగా వీడ్కోలు యిచ్చారు. ఆ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ ఉభయదేశాలమధ్య సహకార వృద్ధి అవకాశాలుగురించి, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి గురించి తాము చర్చించినామన్నారు. శ్రీలంకను పటుతరం చేసేందుకు రష్యా సిద్ధంగా వున్నదన్నారు.

శ్రీమతి బండారనాయకే సింహళీస్లో మాట్లాడుతూ తాను రష్యా సందర్శించినందు ఎల్ల ఉభయదేశాల మధ్య మైత్రిసంబంధాలు వృద్ధిచెందగలవన్నారు.

విమానాశ్రయంలోని అద్దాలగదిలో వీడ్కోలు లాంఛనాలు జరిగినవి.

శ్రీమతి బండారనాయకే టాష్కెంట్లో ఒకరోజు ఆగి, అక్టోబర్ 31 నతేదీన శ్రీలంకకు తిరిగి బయల్దేరుతారు. ఆమె విమానం ఢిల్లీలో ఒక గంటసేపు ఆగి, పెట్రోలు పోయించుకొని అతర్వాత కొలంబోకు బయల్దేరుతుంది.

కేరళ భూసంస్కరణల బిల్లుపై చర్చ

త్రివేండ్రం, అక్టోబరు 29: నిర్ణయ సంఘం నివేదించినరీతిలో కేరళ భూసంస్కరణల బిల్లును పరిశీలించాలంటూ నిన్న రెవిన్యూమంత్రి శ్రీ పి. టి. చాకో ప్రతిపాదించిన తీర్మానంపై నేడు కేరళ శాసన సభలో చర్చ కొనసాగింది.

శ్రీమతి కె. ఆర్. గౌరి (క) నిన్నటి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ బిల్లు భూసంస్కరణ సూత్రాలకు విరుద్ధంగా ఉన్నందున దానిని ఉపసంహరించాలని కోరారు.

భూమిని అజ్జెల్లించుకోలేక పోతే వారి నుంచి వెనక్కి తీసుకోవటానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే బిల్లు అంశం సోషలిస్టు సూత్రాలకు విరుద్ధమని శ్రీ టి. కె. రామకృష్ణన్ (క) అన్నారు.

నిన్న ఒక కమ్యూనిస్టు సభ్యుడు బిల్లుపై జనవాక్యాన్ని సేకరించాలన్నారు. ఆ ప్రతిపాదనను శ్రీ నారాయణన్ నంబియార్ (పి. ఎస్. పి.) సమర్థించారు. రైతులలో ఎక్కువమంది ఈ బిల్లు కావాలనరని వారన్నారు.

శ్రీ విశ్వంభరన్ (పి. ఎస్. పి.) బిల్లు భూ సంస్కరణల శాసనాల విషయంలో ప్రణాళికా సంఘం ఏర్పాటుచేసిన సూత్రాలకు విరుద్ధంగా ఉన్నదన్నారు.

శ్రీ ఆర్. రాఘవమేనన్ (కాం) బిల్లు మొత్తంమీద బాగానే ఉన్నదన్నారు. కొన్ని సవరణలు అవసరం కావచ్చునని నారన్నారు. శ్రీ పి. సి. బాలకృష్ణన్ నంబియార్ (కాం) కూడా బిల్లును సమర్థించారు.

పాక్ సాయుధ దుండగులపై కాల్పులు

ఒకని మరణం

కలకత్తా, అక్టోబరు 29: సరిహద్దుకు ఈవల భారత భూ భాగంలోని లాల్ బజార్ వద్ద నిన్న సరిహద్దు గస్తీ బృందం ఒకటి పాకిస్తానీ పౌరుణ్ణి జరణ్ణి కాల్చి చంపినట్లు నేటిరాత్రి ఇక్కడకు అందిన సమాచారం తెల్పుతున్నది.

లాల్ బజార్ నడియా జిల్లాలోని చెహెట్టా పోలీసు స్టేషన్ అధికారంక్రింద ఉన్నది.

సరిహద్దుకు ఈవల భారత ప్రాంతంలోని చేలలో పంట దోచుకుపోయేందుకు 30 మంది సాయుధ పాకిస్తానీలు అక్రమంగా భారత భూ భాగంలో ప్రవేశించారు. నిన్న కాల్చివేయబడిన పాకిస్తానీ పౌరుడు వీరిలో వాడే.

లాల్ బజార్ చౌకీచెందిన సరిహద్దు గస్తీ బృందం ఆ ప్రాంతంలో తిరుగుతుండగా అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీలు వారిని సవాలు చేశారు. గస్తీ బృందం ఆత్మరక్షణకోసం నలుగుతడవలు కాల్పులు జరిపింది. పాకిస్తానీ దుండగుడొకరు అక్కడే కక్కడే మరణించాడు. మిగతావారు పలాయనం చిత్తగించారు.

రొంపల్లిగ్రామం ఉత్తమ పంచాయతీ బహుమానం

హైదరాబాద్, అక్టోబరు 29: మోమిన్పేట బ్లాకులో రొంపల్లి గ్రామ పంచాయతీని బ్లాకుస్థాయిలో ఉత్తమ పంచాయతీగా ప్రకటించారు సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. లాలీరెడ్డి బుధవారము జరిగిన సర్వసభ్య సమావేశములో వెయ్యి రూపాయలకు చెక్కును రొంపల్లి పంచాయతీ సర్పంచ్ శ్రీరామచంద్రారెడ్డికి అందజేశారు.

మద్రాస్, అక్టోబరు 30: మానవ హక్కుల సంఘం ఇటీవల గోతిబోల్లో సమావేశమై బలవంతముగా హిందీని అధికారభాషగా అమలు జరుపుతున్నందుకు అసమ్మతి తెలుపుతూ తీర్మానము చేశారు. సింహళ భారతీయులకు పౌరహక్కులు ప్రసాదించాలని కూడా కోరారు.

అమెరికా సైన్యాలు

ఉత్తర అట్లాంటిక్ సైనికశిక్షణ విన్యాసాలలో పాల్గొనడానికిగాను మూడురోజులలో 16000 మంది సైనికులను అమెరికానుంచి భారీ విమానాలలో తరలించారు: ఇంత భారీఎత్తున ఇంతత్వరగా ఒకఖండంనుంచి మరొక ఖండానికి సైనికులను తరలించడం ఇదే ప్రథమం దీనికి "మూహూయాసం" అని పేరుపెట్టారు.



సి. 135 వ రకం జెట్ విమానాలు ఎక్కడానికి వెడుతున్న సైనిక బృందాలు.

సైనికులను చేర్చడానికి సిద్ధంగా వున్నవి విమానాలు.

విన్యాసాలలో పాల్గొనే విమానాలు, ఆంతకులు.

ఒక ప్రాణి హృదయకోశం మరొక ప్రాణికి హాస్పు

—అమెరికాలో ప్రయోగాలు

లాస్ ఏంజలిస్, అక్టోబరు 29: అమెరికన్ శాస్త్ర వైద్యులొకరు ఒక వ్యక్తి గుండెకు కృత్రిమ ఉచ్ఛ్వాస నిశ్వాస సాధనాన్ని ఏర్పాటుచేసి అతనిని నాల్గురోజులు బ్రతికించగలిగినట్టు వెల్లడించారు.

మరికొందరు వైద్యులు తాము లేబరేటరీలో జంతువులకు కృత్రిమ హృదయకోశాన్ని అతికించి వాటిని 27 గంటలవరకు బ్రతికించగలిగినట్లు తెలిపారు.

లాస్ ఏంజలిస్లో ప్రస్తుతం జరుగుతున్న గుండెవైద్యుల సమావేశంలో వీరు తమ తమ అనుభవాలను వివరించారు.

మనిషి విషయంలో, అతని గుండెలోని ఎడమ రక్తకోశానికి బదులు ప్లాస్టిక్ నాళాలు పెట్టారు. వీటిని ఒకదానిలో మరొకటి పెట్టి కొసలకు గోళాకారపు వాల్వులు అమర్చి పెట్టారు. ఈ నాళికలు శరీరానికి వెలుపల ఒక చిన్న కంప్రెసర్ సాధనానికి కలిపారు. ఇక ఈ నాళికలను ఒక క్రమపద్ధతిలో "కొట్టుకొనే"లాగా చేస్తుంది. కాగా మిగతా గుండె ఊపిరితిత్తులకు రక్తాన్ని పంపుకుంటుంది. నిజమైన కృత్రిమ హృదయకోశం సహజ హృదయకోశం చేసే పనులన్నీ చేస్తుంది. దానికి నాల్గు గదులూ ఉంటవి. దానికి పని చేయడానికి కావలసిన విద్యుత్తు దానిలోనే జనించేసే ఏర్పాటు ఉంటుంది.

బేలర్ విశ్వవిద్యాలయం (హూస్టన్)లో శస్త్రశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ మైకేల్ జడ్. డిబేకి 42 ఏళ్లవ్యక్తి ఒకరికి పరిస్థితి బాగా విషమించిన సందర్భంలో ఈ కృత్రిమ గుండెను ఏర్పాటు చేశారు.

నాల్గురోజులు అతనిని ఆదరంగా బ్రతికించగలిగినట్లు చెప్పారు. దీనినిబట్టి కృత్రిమ హృదయకోశాలు ఉపయోగపడగలవని రుజువు అవుతున్నది అన్నారు డాక్టర్ డిబేకీ.

కృత్రిమ గుండెల అభివృద్ధిగురించిఆయన నివేదిక వంటిది మరి అనేకం వచ్చినవి.

డాక్టర్ డిబేకీ మొదట కుక్కలమీద చాల ప్రయోగాలు చేసిన అనంతరం మనిషికి ఈ ప్రయత్నంచేశారు. ఆ కుక్కలు 24 గంటలకుపైగా కృత్రిమ గుండెలో జీవించగల్గినవి.

క్లీవ్లాండ్ (ఓహైయో) అస్పత్రి వైద్య శాస్త్రజ్ఞుల బృందం ఒకటి 22 కుక్కలకు ఈ కృత్రిమగుండెలతో ప్రయోగాలు చేసింది. కుక్కల గుండెను పూర్తిగా తీసివేసి ఈ కృత్రిమగుండెలకు పెట్టారు. కొన్ని కుక్కలలో ఈ గుండె 27 గంటలదాకా రక్త ప్రసారాన్ని మామూలుగా సాగించింది. చిన్న చిన్న రక్తపుగడ్డలు ఏర్పడి ఆ కుక్కలు మరణించినవి. అంతేగాని ఈపరికరం పనిచేయక కాదు. ఒకరకమైన ఎలెక్ట్రానిక్ కంట్రోల్ పద్ధతిన రక్తాన్ని ప్రసరింపచేసే ఏర్పాటు ఇందులో ఉంది.

పాలో ఆల్టోలోని స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ వైద్యుల బృందం ఒకటి కొన్ని కుక్కలకు గుండెను తీసి వెంటనే మళ్లీ అతుకగా అవి రెండేళ్లవరకు జీవించగల్గినవి.

'శిక్షా' విన్యాసాలకు రంగంసిద్ధం

36 గురు బ్రిటిష్ సిబ్బంది ఆగమనం

కలకత్తా, అక్టోబరు 30: ఎయిర్ వైస్ మార్షల్ శివదేవ్ సింగ్ నాయకత్వాన కేంద్ర వైమానికబలం అధ్యర్యంలో సమష్టి వైమానిక శిక్షా విన్యాసాలు ప్రారంభించటానికి రంగం యిప్పుడు సిద్ధమైనట్లు రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

మూడురోజులపాటు నవంబర్ 9,13,14 తేదీలలో జరుగనున్నయీ విన్యాసాలలో భారత వైమానికబలానికి చెందిన కాన్బెర్రా, హంటర్, నాట్ విమానాలు పాల్గొంటాయనీ, రాయల్ విమానబలం తరఫున 12 జావెలిన్లతోగూడా వీటితో కలిసి విన్యాసాలు జరుపుతాయని ఆయన చెప్పారు.

ఈ జావెలిన్లు, కలకత్తా సమీపంలోని ఒక విమానాశ్రయానికి యిదివరకే చేరుకున్నాయంటూ ఈ శిక్షా విన్యాసాలలో పాల్గొనున్న రాయల్ వైమానిక బలసిబ్బంది యిప్పుడిప్పుడే రావటం ప్రారంభించారని ఆయన తెలిపారు.

ఈ విన్యాసాలలో మొత్తం 250 మంది రాయల్ వైమానికసిబ్బంది. సుమారు నాలుగు వేల భారతీయసిబ్బంది పాల్గొంటారు.

రాయల్ వైమానికబృందం జట్టుకు వింగ్కమాండర్ బెల్ నాయకత్వం వహిస్తారు. బ్రిటిష్ జావెలిన్ విమానాలు, యీ విన్యాసాలు జరిగేకాలంలో రాత్రింబగళ్లు విహరిస్తుంటాయి.

అవసరమైన తావుల్లో విమానచోదక వ్యవస్థలను అభివృద్ధిపరచే నిమిత్తం ఎలా శిక్షా విన్యాసాలు ఉద్దేశించబడ్డాయని భారత ప్రతినిధి తెలియజేశారు.

భారతవిమానబలానికి రాబోయే చాలకాలంగా వున్నాయి అయితే యిప్పుడు సమ్మిళితం చేయబడిన నూతనయంత్ర సామగ్రి, వైమానిక రక్షణకు సంబంధించిన సాంకేతిక విషయాలలో వానికి తర్ఫీదు యివ్వటానికి తోడ్పడుతుంది.

ఈ శిక్షా విన్యాసాలు జరిగే సమయంలో అన్నిరకాల పౌర, సైనికవిమానాలు, ఎలాంటి ఒడుగుడుదుకులులేకుండా సంచరించటానికి వీలుగా విమానబలాదికారులు, పౌరవిమాన శాఖ ఉద్యోగులుపూర్తి సహకార సమన్వయ భావంతో వ్యవహరిస్తారని. రక్షణశాఖ ప్రతినిధి చెప్పారు.

36 గురు బ్రిటిష్ వైమానిక సిబ్బంది ఆగమనం

కలకత్తా, అక్టోబరు 30: రాయల్ విమానబలానికి చందిన 36 గురు భూసిబ్బంది యిక్కడికి సమీపంలోని ఒక విమానాశ్రయానికి నేడు చేరుకున్నారు.

ఏలూరుకు తమ్మిలేరు వరద ప్రమాద నివారణ

ప్రభుత్వానికి పురపాలకసంఘం అభ్యర్థన: బాధితులకు సహాయపు ఏర్పాట్లు మంజూరు

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, అక్టోబర్ 28: ఈ పాయంకాలం జరిగిన అత్యవసరసమావేశంలో, ఏలూరు పురపాలక సంఘంవారు, ఇటీవల తమ్మిలేటి వరదవలన బలమయ్యిన ప్రాంతంలోని వరద బాధితులకు, బియ్యం పంచిపెట్టే నిమిత్తం రు 20,000 పురపాలక సంఘ నిధులనుండి మంజూరుచేశారు.

ఈ మొత్తం, ప్రభుత్వానుమతి వస్తుందనే ఉద్దేశంతో వెంటనే, సంఘంవారు నియమించిన ఈ క్రిందివరద బాధితుల సహాయ సంఘానికి యివ్వవలసిందిగా కమీషనరుకు ఆదేశమూ తీర్మానించారు. సహాయ సంఘంలో పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సరవారిసెట్టి సూర్యనారాయణ, శ్రీ మతి వీరమాచనేని [illegible], శ్రీ పూడి అప్పలస్వామి గార్లు [illegible] నియమింపబడ్డారు. సమావేశానికి శ్రీ [illegible] యణగారి రధ్యక్షత వహించారు. తరువాత సంఘంవారీ క్రింది తీర్మానాలుకూడా అంగీకరించారు.

పట్టణంలో వరదలవలన కల్గిన నష్టాన్ని స్వయంగావచ్చి పరిశీలించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారినీ, స్థానిక పరిపాలనాశాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారినీ అర్థించారు. వరదవలన పూర్తిగా పాడైపోయిన రోడ్ల మరమ్మతు నిమిత్తం వెంటనే 7 లక్షలరూపాయలు గ్రాంటుగా మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. వరదలవలన యిండ్లు కోల్పోయిన వారందరికీ, పాకయైనచో రు 50 చొప్పునా, పెంకుటిల్లుయైన ఎడల రు 300 చొప్పునా విరాళమివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. అదేకాక యిండ్లు కోల్పోయినవారికి, వాని పునర్నిర్మాణం నిమిత్తం సహకారశాఖద్వారాను, ప్రభుత్వంచేతనూ రుణాలు మంజూరుచేసి, వానిని సులభ వాయిదాలచద్దతిని తీర్చుకునే సదుపాయం కల్గించవలెనని కోరారు.

ఇండ్లు కోల్పోయిన పురపాలకసంఘ ఉద్యోగులకు 4 నెలల జీతం అడ్వాన్సుగా యిచ్చేందుకూ, ఆ మొత్తం వారు 36 వాయిదాలలో చెల్లించుకొనుట కనుమతించుటకూ తీర్మానించారు. వరదలలో యిండ్లు పోయినవారు తిరిగి దానిని నిర్మించుకొనునపుడు, 3 నెలలలోగా దరఖాస్తు చేసేవారికి, లైసెన్సు రుసుము లేకుండా చేయుటకు, పడిపోయిన యిండ్లకు 1 సంవత్సరం పన్ను రాయితీయుటకూ తీర్మానించారు.

పట్టణంలో పారిశుధ్య కార్యక్రమము నిర్వర్తించుటకు ప్రత్యేకంగా రు 8000 ఖర్చుతో, 7 గురు యిన్స్పెక్టర్లు, 7 గురు సైకిలు అర్దర్లులు, 50 మంది కూలీలనూ మంజూరుచేశారు.

పట్టణానికి తమ్మిలేటి వరదబెడద శాశ్వతంగా నివారణ కొరకు, వెంటనే ఈ క్రింది చర్యలు తీసికొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. (1) బహుళార్థసాధకమైన తమ్మిలేటి ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమైనంత త్వరగా చేపట్టాలి. (2) పట్టణంలోనుండి మురుగునీరు పోవడానికి ఒకేఒక మార్గమైన కృష్ణకాలువక్రింద అండర్టనల్కు, బాగా సవల్పుచేసి, నీరు అధికంగా పోనేట్లుచేయాలి. ఆ నీరు పోయే జాలవూడి మురుగుశాలువకు యిరుప్రక్కలా వున్న ఆక్రమణలను తొలగించి, వెడల్పుచేసి, రెండుప్రక్కలా రివెటుమెంట్లు కట్టాలి. తమ్మిలేటికి కుడివైపున అశోకనగరం వద్దనుండి తంగెళ్ళమూడి వంతెనవరకూ; ఎడమవైపున సూరివారి తోట నుండి తంగెళ్ళమూడి వంతెనవరకూ గట్టు బాగా ఎత్తుచేసి, వానికి సిమెంటు రాయి రివెటుమెంటు ఏర్పర్చాలి. తంగెళ్ళమూడివంతెన మొదలు జి. ఎల్. టి. రోడ్డువరకూ గల గట్టురోడ్డుకు కూడా రివెటుమెంటు ఏర్పర్చాలి. తంగెళ్ళమూడి వంతెన వద్దనుండి చింతలపూడి, జంగారెడ్డిగూడెం పోయే రోడ్డును రెండింటినీ, రెండు ఫర్లాంగులవరకూ బాగా ఎత్తుచేయాలి.

తరువాత సభ్యులడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, అధ్యక్షులు. ఏలూరు రైల్వేస్టేషను రోడ్డుకు కొట్టివగండిని పూడ్చకుండా, ముందుకూడా యిట్టి అవసరం తటస్థించినపుడు ఉపయోగించే నిమిత్తం తూములక్రింద నిర్మించే విషయమూ, ఆంజనేయస్వామి ఆలయంవద్దనున్న తూములు బాగా వెడల్పుచేసే విషయమూ, ఆలోచనలోయున్నయన్నారు. మునిసిపలు సిబ్బందీ వరదవలన పాడైపోయిన రోడ్లను తాత్కాలికంగా సరిచేసే విషయమై చర్యలు తీసికొంటున్నాయన్నారు: ఏయే రోడ్లకు ఏయే మరమ్మతులవసరమో తెలియచేయేందుకు 8 గురు సభ్యులకం ఉప సంఘాన్ని నియమించారు.

వరదలవలన కల్గిననష్టాన్ని ప్రభుత్వానికి తెలిపేందుకు పురపాలక సంఘాధ్యక్షులు యిజనీరు, శ్రీమతి విమలాదేవినార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

డాక్టర్ వృత్తి చేయండి!



విరామకాలంలో ఇంటిలో పోస్టలీ ట్యూషన్ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLL. (APM), JULLUNDUR CITY

ముచ్చటైన 3-వ వారం — రోజూ 3 ఆటలు

* క్రౌన్, * ప్లాజా, * ఉమ - (మదరాసు)

శ్రీకృష్ణార్జున యుద్ధం (అరవం)

డైరెక్టరు: శ్రీ K. V. రెడ్డి BSC.(HONS)

ఎటీనటవర్గం:

* బి. సరోజాదేవి *ఎ.నాగేశ్వరరావు *ఎన్.టి. రామారావు *గుమ్మడి

మద్రాసు రిలీజు: శ్రీ లక్ష్మి ఫిలింస్, 7, ప్రాన్సిస్ జోసఫ్ స్ట్రీట్, మద్రాసు-1

ఫోను: (P. P.) 24675.

సోల్ ఏజన్సీ

కావలెను: మా ఫ్లోరసెంట్ బ్లీచింగ్ ఏజంట్లకై భారతదేశమంతటా సోల్ సెల్లింగ్ ఏజంట్లు కావలెను. వినియోగదారులవద్ద మంచి పలుకుబడి గలిగి, అమ్మకము పూచీ ఇవ్వగలవారు సంప్రదించండి.

అమర్ డై-కెమ్ లిమిటెడ్,

(కోల్తార్ డైస్ తయారుచేయువారు)

రంగ్ ఉద్యాన్,

సిట్లాదేవి టెంపుల్ రోడ్,

మహిమ్, బొంబాయి-16.

హైదరాబాద్ ప్రజలకు అమూల్య అవకాశము

ప్రపంచ ప్రఖ్యాత జ్యోతిష్కుడు మరియు సాముద్రిక శాస్త్రవేత్త ఇప్పుడు యిచ్చట వున్నారు

రాజ్ - జ్యోతిషి

పండిట్ డాక్టర్ హరిశ్చంద్రశాస్త్రి, జ్యోతిష తీర్థ, తాంత్రికాచార్య, కలకత్తా వారికి హైదరాబాద్ ప్రముఖులకే ప్రత్యేకముగా ఆహ్వానింపబడినందున ప్రస్తుతం యిచ్చట

శ్రీ ఏ. కే. దాస్, 126, మారేడ్పల్లి, సికిందరాబాద్

యందు మకాంచేయుయున్నారు.

వీరికి జ్యోతిషశాస్త్రము, సాముద్రికమునందుగల అపార అనుభవముగలదు దానికి తోడుగానున్న యోగశక్తితో, మీకుగల కష్టములన్నియు తొలగించుకొనుటకు, సుఖ సంతోషములతో జీవించుటకు తప్పక మార్గము చూపగలరు.

మీకు ఉద్యోగము, వ్యాపారము, వ్యాజ్యము, ప్రేమ, వివాహమునందలి సమస్యల విడదీయుటకు, దుష్ట నక్షత్రదోష నివారణకు, పై చిరునామావద్దకు వెంటనే వచ్చి వారితో సంప్రదించ గోరదగినవారు.

మురికివాడల అభివృద్ధి

—అమెరికన్ అధ్యాపకుని పరిశీలనానుభవాలు

మద్రాసు, అక్టోబరు 29: మురికివాడలలో నివసించేవారు వాటిని వదిలిపెట్టి శుభ్రమైన ప్రాంతాలకు వెళ్లటానికి ఎందుకు ఇష్టపడరు?

ఇటీవల మద్రాసు సంఘ సేవా పాఠశాలవారు జరిపిన ఒక ప్రయోగాత్మక పరిశీలన ద్వారా మురికివాడలను శుభ్రపర్చటాన్ని వారెందుకు ప్రతిఘటిస్తున్నారో కొన్ని ఆసక్తికరమైన సంగతులు వెల్లడైనవి.

మిజూరీ (అమెరికా) నుంచి వచ్చి ఈ పరిశీలనలో పాల్గొన్న ఫుల్ బ్రయిట్ స్కాలర్ డాక్టర్ పెల్టన్ రోజ్ ఇందుకుగల కారణాలను ఇట్లా వివరించారు: మొదటితే: ఎన్నాళ్లుగానో ఉటూవున్న ప్రాంతాన్ని, ఇరుగుపొరుగులనువదలలేకపోవటం, రెండవది: తాము పనులు చేసుకొనే చోట్లకు దగ్గర కావటం, మూడవది: కొత్తగా వారికై కట్టిన ఇళ్లు దగ్గర తమ పశువులు కోళ్లు వగైరాలను ఉంచుకోటానికి వీలులేకపోవటం.

డాక్టర్ రోజ్ మయసు 35 సంవత్సరాలు. ఈయన సెయింట్లూయా (మిజూరీ)లోని వాషింగ్టన్ యూనివర్సిటీలో సాంఘిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందారు. యూస్స్టర్డిక్కు యూనివర్సిటీ (హాలెండ్)లో సాంఘికశాస్త్రం బోధించారు. ప్రస్తుతం ఈయన మద్రాసు సంఘ సేవా విద్యాయంలో సాంఘిక పరిశోధనా పద్ధతులను బోధిస్తూ, విద్యార్థుల పరిశోధనా పథకాలలో తోడ్పడుతున్నారు.

డాక్టర్ రోజ్ ఈ సంవత్సరం జూలైలో మద్రాసు వచ్చారు. 1964 ఏప్రిల్ వరకు ఇక్కడ ఉంటారు.

మురికివాడల సంస్కరణలను వాటిలో నివసించే వారు ఎందుకు వ్యతిరేకిస్తున్నదీ వివరిస్తూ, డాక్టర్ రోజ్ ఇందుకు వారు చెప్పే ఇబ్బందులు యదార్థమైనవే నన్నారు. ఎన్నాళ్లనుంచో అంటిపెట్టుకొనిఉన్న ప్రాంతాన్ని అక్కడి బంధు మిత్రులను, పరిచయస్తులను వదలి పోలేకనే కొత్త ప్రాంతాలపట వారు విముఖత చూపుతున్నారని చెప్పారీయన.

మురికివాడలలో నివసించే వారు, తాము పనులు చేసుకొనే చోట్లకు దగ్గరలో ఉన్నారనీ, తమకై ఏర్పాటయిన కొత్త ప్రాంతాలకు వెళ్ళినట్లయితే రాక పోకల సమస్యను వారు ఎదుర్కొనవలసి వస్తుందనీ చెప్పారు. కొత్త ప్రాంతాలలో వారి పశువులను ఉంచుకోటానికి కూడా సౌకర్యాలు కలిగించటం అవసర మన్నారీయన. ఉపన్యాసాలు, ఫిల్ము షోలు ద్వారా వారికి బాగా నచ్చ చెప్పాలి అన్నాడు డాక్టర్ రోజ్.

డాక్టర్ రోజ్ మద్రాసు వచ్చినప్పటి నుంచీ మురికివాడల సమస్యా పరిష్కారానికి ఈ పాఠశాల నిర్వహిస్తున్న ప్రయోగాత్మక పరిశీలనలో పాల్గొని పని చేస్తున్నారు. నగరంలోని మూడు ప్రాంతాల (సంగాలావురం, జగన్నాథపురం మీనాంబాత్నగర్)ను వీరు ఎంచుకొన్నారు. ప్రస్తుతం ఈ కార్యక



ధాన్యం వ్యాపారస్థుల లాభాలకు పరిమితి

మహారాష్ట్ర ప్రభుత్వ చర్య: రక్షణ నిబంధనల వినియోగం

బొంబాయి, అక్టోబరు 30

ధాన్యం, బియ్యం, కందులు వ్యాపారంచేసే టోకు, చిల్లర వర్తకులు ఎంతెంత లాభం తీసుకోవచ్చునో నిర్ణయించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం రక్షణ నిబంధనలను వినియోగించుకొన్నది.

ఇందుకు సంబంధించిన ఉత్తరువు వేరొక ప్రత్యేక గెజెట్‌లో ప్రచురించబడింది. దీని ప్రకారం బోకర్లు, కమీషన్ ఏజెంట్లుగా వ్యవహరించే టోకు వ్యాపారస్తులు నూటికి ఒకటి, ఇతర టోకువ్యాపారస్తులు రొఖం బేరంమీద నూటికి ఒకటిన్నరా, అరువు బేరం మీద నూటికి రెండు లాభం తీసుకోవచ్చు.

చిల్లర వర్తకులు నూటికి అయిదుకి మించి లాభం తీసుకోరాదు.

సన్నగిల్లు పరిస్థితినిబట్టి ఈ రేట్లను మార్చే అధికారం ప్రభుత్వానికి వుంటుంది.

వర్తకులంతా ధరల జాబితాలను అంగళ్ళలో అందరికీ కనిపించేట్లు పెట్టాలి. క్రయ విక్రయాల లెక్కలు వ్రాయాలి.

ధాన్యం వ్యాపారుల ఇళ్ళలోకి వెళ్ళి తనిఖీ సేదా, జప్తు, చేయటానికీ కొత్త ఉత్తరువును ఉల్లంఘించిన వారివద్దనుంచి సరుకును స్వాధీనం చేసుకొనటానికీ సివిల్ సప్లయిస్ డైరెక్టరుకు అధికారం వుంటుంది.

అమ్మకం పన్ను

తొలగించాలని తమిళనాడు వ్యాపారుల విజ్ఞప్తి

తిరుచునాపల్లి, అక్టోబర్ 30: ఆహార ధాన్యాలపై 1% అమ్మకం పన్నును తీసివేయాలనీ, నష్టందంగా బియ్యం సేరించే పథకాన్ని రద్దుచేయాలనీ, క్రయ సంఘంలోను, శాసనసభ్యులనూ వ్యాపారస్థులకు ప్రాతినిధ్య మివ్వాలనీ నిన్న ఇక్కడ తమిళనాడు వ్యాపారుల సంఘం ఆధ్వర్యాన జరిగిన సదస్సులో వక్తలు కోరారు.

ఈ సదస్సుకు తమిళనాడులోని వివిధ ప్రాంతాలనుండి 200 మందికిపైగా వ్యాపారస్థులు హాజరయ్యారు.

మార్కెటింగ్ కమిటీని రద్దుచేయాలనీ, బంగారు కంట్రోలు ఉత్తర్వును పూర్తిగా ఎత్తివేయాలనీ, చక్కెర కంట్రోలు ఉత్తరువును పూర్తిగా ఎత్తివెయ్యాలని కూడా వక్తలు కోరారు.

విశాఖలో భూముల ధరల పెరుగుదల

అరికట్టేందుకు చట్టం అమలు: ప్రభుత్వయోచన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, అక్టోబర్ 30: అతిలాభాపేక్షతో జరిపే భూముల క్రయ విక్రయాలను అరికట్టేందుకు విశాఖపట్నంలో "పట్టణ స్థిరాస్తి స్పెక్యులేషన్ చట్టము"ను అమలు జరిపే విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

ఈ చట్టాన్ని అమలు జరుపవలసిందిగా ప్రభుత్వానికి టౌను ప్లానింగ్ ట్రస్ట్ సిఫార్సు చేసింది. ఇక్కడ ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చే విషయాన్ని కలెక్టరు పరిశీలిస్తున్నారు.

విశాఖపట్నంలో ఇప్పుడు పలు పరిశ్రమలు వెలుకొల్ప బడుతున్నందున, జంటరైలు మార్గము వేయబడుతున్నందున, భారీ ఉక్కు ఫ్యాక్టరీ, ఎరువుల ఫ్యాక్టరీలు కూడా మున్ముందు వెలుకొల్పబడ నున్నందున భూముల విలువ పెరిగిపోతున్నది. ఈధరల పెరుగుదలకు కారణము అతిలాభాపేక్షతో భూముల క్రయ విక్రయాలు జరుగుటమే.

విధానసభలో తాంబూల చర్వణ పనికిరాదు

లక్నో, అక్టోబరు 29: విధానసభలో మాట్లాడుతూ ఉండగా, ఏ సభ్యుడూ బాంబూలం నములరాదనీ ఉత్తరప్రదేశ్ విధాన సభ సభాపతి శ్రీ మదన్‌మోహనవర్మ ఇవాళ ఆదేశించారు.

రాష్ట్ర వ్యవహారాలశాఖ ఉపమంత్రి ప్రసాద్‌గుప్తా, తాంబూలం నములుతూ మాట్లాడు తున్నందున అయనమాటలు సరిగా వినిపించడంలేదని పొషల్సు సభ్యుడు కాశీనాథ్ మిశ్రా అభ్యంతరం తెలిపారు. దానిపై సభాపతి పైవిధంగా రూలింగ్ ఇచ్చారు.

ఎదో జబ్బుతో డి ఆరోగ్యంకోసం తమలపాకులు నమిలేవానికూడా, ఈ రూలింగ్ వర్తిస్తుందా అని జనసంఘ సభ్యుడు శ్రీ పాల్‌సింగ్ అడ్గా, తమలపాకులు నమలరాదని కాదు, మాట్లాడుతుండగా నమలరాదనీఅర్థం అని సభాపతి వివరించారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703.